ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

బుధవారం, సెప్టెంబర్ 3, 2025

| సంపుటి - 21 | పేజీలు -12 + 8 |
|---|---|
| సంచిక 350 | వెల - 7 |

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## వైఎస్‌కు జగన్, షర్మిల నివాళి

**వేర్వేరుగా వచ్చి నివాళి అర్పించిన నేతలు**



**వైఎస్ఆర్ కడప, (నినాదం):** వైఎస్ఆర్ కడప జిల్లా వేంపల్లె మండలం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల వేర్వేరుగా నివాళులర్పించారు. రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా జగన్ తన సతీమణి భారతి, తల్లి విజయమ్మతో కలిసి వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తమ తండ్రి వైఎస్ఆర్‌కు నివాళులర్పించేందుకు మూడు రోజుల ▸▸వివరాలు 2లో

## గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్




### రాష్ట్రంలో డిమాండ్‌ను మించి ఎరువులు

- నదుల అనుసంధానంతో రవాణా సులభతరం
- రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల అభివృద్ధి
- బల్క్ నుంచి కంటైనర్ కార్గోగా మారాలి
- పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ప్రధానంగా దృష్టి
- ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు


**రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు**
**ఉల్లి నిల్వలను పూర్తిగా కొనుగోలు చేయాలి**
**ఇ-క్రాప్ ద్వారా పంటల సాగు వివరాలు నమోదు**
**అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు**

**విశాఖపట్నం, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్ర బాబు స్పష్టం చేశారు. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నానని, గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు– చేసిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశంలోని వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఏపీ మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లింగ్ మౌలిక సదుపాయాల కల్పన, రోడ్ రైలు కనెక్టివిటీలపై సమావేశంలో చర్చించారు. పోర్టుల పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాలు, హింటర్ ల్యాండ్ కనెక్టివిటి, కార్గో రవాణా అంశాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల ఆధునీకరణ, కోల్డ్ చైన్ సదుపాయాలు, షిప్ బిల్డింగ్ మరమ్మతులు, ఎయిర్ కార్గో కనెక్టివిటీ అంశాలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. మారిటైమ్ లాజిస్టిక్స్‌లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలు, ఏపీలో ఉన్న అవకాశాలు, పెట్టుబడుల గురించి సమావేశంలో ఆయన వివరించారు. ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్శిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ త్వరలో ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తామన్నారు. జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం వాటా 3 శాతానికి పెంచుకునే అవకాశం ఉందన్నారు. పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ఇప్పుడు ▸▸వివరాలు 2లో



## పరస్పర ప్రయోజనకర ఒప్పందాలకు సిద్ధమే

**ఏ విషయంలోనూ డెడ్‌లైన్ పనిచేయవు**
**కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్**



**న్యూఢిల్లీ, (నినాదం):** పరస్పరం ప్రయోజనకరమైన ఒప్పందాలకు తాము సిద్ధమని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్య చర్చల విషయంలో ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో మంత్రి స్పందించారు. డెడ్‌లైన్స్ పనిచేయవని తేల్చిచెప్పారు. డెడ్‌లైన్స్ పెట్టుకొని మేం వాణిజ్య ఒప్పందాలపై ఎన్నడూ చర్చలు జరపబోం. ఇరువర్గాలకు ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందం కోసం మేం ఎల్లప్పుడూ చర్చలకు సిద్ధమే అని పరిశ్రమ ▸▸వివరాలు 2లో

## వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

**ఏపీ వ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ**
**పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం**



**విశాఖపట్నం, (నినాదం):** వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు విశాఖ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తులో బలమైన రుతుపవనాల ద్రోణి కొనసాగుతోంది. దీంతో ఏపీ వ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఉత్తర కోస్తాలో ఒకటెండు చోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ప్రభావం సుమారు రెండు రోజుల పాటు కొనసాగుతుందని పేర్కొంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు ▸▸వివరాలు 2లో

## సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

**పరోక్షంగా అమెరికాసుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**
**సెమికాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, (నినాదం):** ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమికాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్..
▸▸వివరాలు 2లో

## రోడ్డెక్కిన గ్రీన్‌ఫీల్డ్ భూ నిర్వాసితులు

**పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్లు నిర్మించాలి**
**రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**




**చింతలపూడి, (నినాదం):** గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేచర్ల వద్ద రైతులు రోడ్డెక్కారు. భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ ▸▸వివరాలు 2లో

## ఉచిత విద్యుత్ అంటే వైఎస్



- ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి
- వైఎస్ బాటలోనే తాను ముందుకు వెళుతున్నా
- వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేవెళ్ల పూర్తి చేస్తాం
- వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్
- సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత

2

**హైదరాబాద్, (నినాదం):** రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలుచేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు.
▸▸వివరాలు 2లో

## రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ కిచెన్‌లు

**సీకేదిన్నెలో ప్రారంభించిన మంత్రి లోకేశ్**



**కడప, (నినాదం):** కడప జిల్లా సీకేదిన్నె ఎంపీపీ హైస్కూలులో అధునాతన స్మార్ట్ కిచెన్‌తో పాటు, మరో నాలుగు కిచెన్‌లను మంత్రి నారా లోకేశ్ వర్చువల్‌గా ప్రారంభించారు. వీటి ద్వారా 136 పాఠశాలల్లోని 10,323 మందికి భోజనం అందించనున్నారు. పాఠశాలలకు తరలించడానికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. అనంతరం లోకేశ్ అధికారులతో కలిసి స్మార్ట్ కిచెన్‌ను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. స్మార్ట్ కిచెన్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని విద్య, ఐటి శాఖ మంత్రి లోకేష్ తెలిపారు. దేశంలోనే తొలిసారిగా కడప జిల్లా ▸▸వివరాలు 2లో

## తమ్మిలేరు వరద ప్రాంతాల్లో కలెక్టర్ పరిశీలన

**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు హెచ్చరిక**
**గట్టు పటిష్టతపై అధికారులతో ఆరా**

2

## అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

**వరుసగా రెండోసారి కంపనలతో భారీ నష్టం - సుమారు 1400మందికి పైగా మృత్యువాత**



**కాబూల్:** ఆఫ్ఘనిస్థాన్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. దీంతో 1400 మందికి పైగా మరణించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడిరచింది. మంగళవారం సంభవించిన ఈ భూకంప తీవ్రత 5.2గా నమోదు అయిందని పేర్కొంది. భూకంప కేంద్రాన్ని సైతం గుర్తించినట్లు తెలిపింది. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్య ప్రాంతంలో 34 కిలోమీటర్ల దూరంలో ఈ భూకం పం సంభవించిందని వివరించింది. పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలోని మారుమూల పర్వత ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 6.0 తీవ్రతతో భూకంప సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 800 మందికి పైగా మరణించారు. ఈ భూకంపం ఘటన చోటు చేసుకున్న కేవలం రెండు రోజులకే మళ్లీ తాజాగా భూకంపం సంభవించింది. ▸▸వివరాలు 2లో

## పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్



**హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్**
**అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన**

**హైదరాబాద్, (నినాదం):** బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు– ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. ▸▸వివరాలు 2లో

# గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

ప్రధానంగా దృష్టి పెట్టామన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ త్వరలోనే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు– చేస్తున్నట్లు– తెలిపారు. విశాఖ పోర్టు ద్వారా ఇనుప ఖనిజాన్ని తెచ్చుకుంటారు. దానికి అనుబంధంగా టౌన్‌షిప్, ఇతర ఆర్థిక కార్యకలాపాలు చేపట్టనున్నట్లు– చెప్పారు. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం కాకినాడ సెజ్ వంటి ప్రాంతాల్లో మొత్తంగా 10 వేల ఎకరాల భూమి ఈ అవసరాల కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 90 శాతం కార్గో అంతా బల్క్‌లోనే ఉందని, త్వరలో కంటైనర్ కార్గోగా మారాలని చెప్పారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, రిపైర్లు, కం–టైనర్లు, షిప్ రీసైక్లింగ్ పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. డిజిటల్ లాజిస్టిక్స్, కార్గో ట్రాకింగ్ వంటి సాంకేతికతలు రావాలి, పోర్టులు గ్రీన్ హబ్స్‌గా మారాలని చెప్పారు. ఏపీలో రైల్ లింక్డ్ టెర్మినళ్లు ఏర్పాటు– చేసేందుకు అవకాశం ఉందన్నారు. లాజిస్టిక్స్ కార్పోరేషన్‌ను కూడా ప్రత్యేకంగా ఏపీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. లాజిస్టిక్స్ పార్కులు, పోర్టులు, అంతర్గత జలరవాణా మార్గాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈస్ట్ కోస్ట్‌లో ఏపీనే అగ్రస్థానంలో ఉందని, దీన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు పాలసీ రూపొందిస్తామని అన్నారు. దీనికి 15–20 మందితో కూడిన సలహా బోర్డును ఏర్పాటు– చేస్తామన్నారు. విశాఖ త్వరలోనే టెక్నాలజీ హబ్ ఆఫ్ ఇండియాగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున డేటా సెంటర్లు ఇక్కడికి వస్తాయని, సీ కేబుల్ ద్వారా ఇతర ప్రపంచం కూడా విశాఖతో అనుసంధానం అవుతుందన్నారు. ప్రపంచ ప్రమాణాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ మారుతుందని అన్నారు. దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి. రోడ్ల అనుసంధానం జరిగినట్లు– నదులను కూడా కలపాలి. ఇవాళ ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా అనేక చర్యలు చేపట్టాం. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ పరిధి రోజు రోజుకూ పెరుగుతోంది. డ్రోన్లు, రోబోటిక్స్, ఐవోటీ–, సెన్సార్స్‌ను వాడుకుంటు–న్నాం. ప్రతిరంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఆంట్రపెన్యూర్.. అనేది నా లక్ష్యం అన్నారు. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఏపీకి 1,053 కి.మీ తీరప్రాంతం ఉంది. ఇది మనకు పెద్ద ఆస్తి. ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరకులు పంపిణీ చేయవచ్చు. రైలు కనెక్టివిటీ–లో ఏపీ చాలా అనుకూలంగా ఉంది. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్‌కోస్ట్‌లో మనదే అగ్రస్థానం కావాలి. ఇప్పటికే మనకు 6 పోర్టులున్నాయి.. మరికొన్ని పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు.సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, మారిటైమ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో డిమాండ్‌ను మించి ఎరువులు...**

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇ–క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేర ఏ పంటలు సాగు అవుతున్నాయి. ఎరువుల వినియోగం ఎంత జరుగుతుందన్న లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 2.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని.. వాస్తవ డిమాండ్ కంటే అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. గతంతో పోలిస్తే ఈసారి 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినట్టు– తెలిపారు. ఇక డిఏపి 51,700 మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని.. గత ఏడాదితో పోలిస్తే 16 వేల మెట్రిక్ టన్నులు ఇది అదనమని అధికారులు సీఎంకు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా ప్రస్తుత ఏడాదిలో 2.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని వివరించారు. గతంతో పోలిస్తే 1.20 లక్షల మెట్రిక్ టన్నులు ఇది అదనమని తెలియచేశారు.దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం కూడా లెక్కించాలని అన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 11 ఉద్యాన పంటలకు సంబంధించి సాగు వ్యయానికి తగినట్టే ఆయా పంటలకు కనీస ధర వచ్చేలా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్ట పోవడానికి వీల్లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. మరోవైపు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన బోరర్ తెగులు పై తక్షణమే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని...దానిని తక్షణం తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇతర ప్రాంతాలకు తెగులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. అలాగే తొలగించిన పంటకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్ల పాటు– ట్రాప్ లను ఏర్పాటు– చేసి నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. మరోవైపు ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిందిగా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ఉల్లిని స్థానికంగా కమ్యూనిటి హాళ్లను తీసుకుని ఆరబెట్టాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకూ హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి రూ.54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని .. మరో రూ.59 కోట్లు– చెల్లించాల్సి ఉందని తెలిపారు. అలాగే ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పరస్పర ప్రయోజనకర ఒప్పందాలకు సిద్ధమే

వర్గాలతో జరిగిన కార్యక్రమంలో గోయల్ వెల్లడిరచారు. మార్చిలో మొదలైన భారత్ అమెరికా వాణిజ్య చర్చలు.. ఇప్పటివరకు ఐదు దఫాలుగా జరిగాయి. ఇవి జరుగుతుండగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ మనపై సుంకాల మోత మోగించారు. దాంతో గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం కలిపి భారత్ ఎగుమతులపై 50శాతం భారం పడుతోంది. ఈ తరుణంలో ఆరవ రౌండ్ చర్చలు ప్రస్తుతానికి వాయిదా పడ్డాయి. మరోపక్క భారత్ యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, గణనీయమైన పురోగతి ఉందని మంత్రి చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తుల పై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. ఇదే అగ్రరాజ్యం ఆగ్రహానికి కారణమైంది. మరోవైపు, రష్యా నుంచి న్యూఢిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలవడం గమనార్హం.

## వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మంగళవారం విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం ఉందని చెప్పింది. బుధవారం అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వానలు పడొచ్చని తెలిపింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో శుక్రవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. సోమవారం విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి తదితర జిల్లాల్లో వానలు పడ్డాయి. అత్యధికంగా సాయంత్రం 5 గంటల వరకు విజయనగరం జిల్లా గుర్లలో 76.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇదిలావుంటే జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. దీంతో ఒక గేటు–మూసివేసి ప్రస్తుతం 9 గేట్ల ద్వారా నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులోకి 2,93,723 క్యూసెక్కులు చేరుతుండగా.. 3,34,628 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.70 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.46 టీఎంసీలుగా కొనసాగుతోంది ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఏలూరు జిల్లా చింతలపూడి మండల పరిధిలోని తమ్మిలేరు జలాశయానికి భారీగా వరద చేరుతోంది. దీంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. 5,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో తమ్మిలేరులో వరద ప్రవాహం పెరిగింది. ఏలూరు మధ్యలో నుంచి ప్రవహిస్తున్న తమ్మిలేరు.. శనివారపుపేట కాజ్‌వేను ముంచెత్తడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, డీఎస్పీ శ్రవణ్ కుమార్ పరిస్థితిని సమీక్షించారు. పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

## రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ కిచెన్‌లు

కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె ఎంపిపి పాఠశాల ఆవరణలో రూ. రెండు కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. కమలాపురం 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ఈ ఐదు స్మార్ట్ కిచెన్ల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు 13 ప్రత్యేక వాహనాల్లో ఆహారాన్ని పంపిస్తారని వివరించారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో సోలార్ పవర్‌తో పనిచేసే ఇ–స్మార్ట్ కిచెన్‌లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తారని, మెరుగైన నాణ్యత కోసం ఇక్కడ ప్రత్యేకంగా ఆర్ఓఆర్ ఎనూ`లాంటును ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం స్థానిక విద్యార్థులతో ఆయన ముచ్చటిస్తూ విద్యార్థుల లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితమ్మ, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్సీ రాంగో పాల్‌రెడ్డి, కమలాపురం, కడప ఎమ్మెల్యేలు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, మాధవి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు పెండ్లిమర్రి మండలంలోని పగడాలుపల్లెలో ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పురుషులు వసతి గృహాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. రూసా 2.0 నిధులతో రూ.12 కోట్లతో నూతన భవన నిర్మాణాలు చేపట్టామని ఆయన తెలిపారు. రూ.10.5 కోట్లతో వైవియు భవనాలకు మంత్రి శంకుస్థాపన చేశారు.

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్–కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంద న్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ప్రభుత్వ పరంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, నేను ఇప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి మాట్లాడను.

కానీ వైఎస్సార్ కలలుగన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఆయన ఆలోచన ప్రకారమే నిర్మించి తీరుతాం. దాన్ని గత పాలకులు మార్చారు, మేము దాన్ని సరిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

# అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

అయితే మంగళవారం సంభవించిన భూకంపం అనంతరం వరుసగా ఐదు ప్రకంపనలు సంభవించాయి. దీంతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. అలాగే వేలాది మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం సైతం భారీగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్.. ప్రపంచంలోనే అత్యంత పేద దేశాలలో ఒకటి. అలాంటి ఆ దేశాన్ని 2021లో తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ దేశానికి అంతర్జాతీయ సహాయం అందడం క్రమంగా తగ్గిపోయింది. అంతేకాకుండా.. ఆ దేశాన్ని ప్రకృతి విపత్తులు సైతం చుట్టు–ముడుతున్నాయి. మంగళవారం సంభవించిన భూకంపంపై తాలిబన్ల ప్రధాన ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ.. కునార్ ప్రావిన్స్ ఒక్క ప్రాంతంలోనే 1,411 మంది మరణించారని తెలిపారు. అలాగే దాదాపు 3 వేలకుపైగా ప్రజలు గాయపడ్డారని వివరించారు. ఇక పొరుగునున్న నంగర్హార్‌లో మృతులతోపాటు– గాయపడిన వారు సంఖ్య భారీగా ఉంటు–ందన్నారు. వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని చెప్పారు.

# తమ్మిలేరు వరద ప్రాంతాల్లో కలెక్టర్ పరిశీలన

**ఏలూరు:** తమ్మిలేరు వరద దృష్ట్యా ఏలూరు రూరల్ ,అర్బన్ ప్రాంతంలోని లోతట్టు– ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్‌లు ఇతర సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. నగరంలోని తమ్మిలేరు నదీపరివాహక ప్రాంతమైన శనివారపుపేట కాజ్ వే, బాలయోగి వంతెన, తంగెళ్ళమూడి. వంతెన తదితర ప్రాంతాల్లో పర్యటించారు. తమ్మిలేరు వరద మూలంగా సంబంధిత పరివాహక ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు, తమ్మిలేరు వెంట ఉన్న గట్ల పటిష్టతను గురించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను వారు ప్రత్యక్షంగా తెలుసుకొనీ అధికారులకు పలు ఆదేశాలు సూచనలను జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఇటీ–వల కురిసిన భారీ వర్షాల కారణంగా తమ్మిలేరు, ఎర్రకాల్వ, గోదావరి తీర ప్రాంతాలకు, కొల్లేరు వరద ప్రభావానికి గురయ్యాయని, వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎటు–వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో గత మూడు రోజుల నుండి 89 మిల్లీమీటర్ల వర్షం కారణంగా నాగిరెడ్డిగూడెం వద్ద నీటిని విడుదల చేయడంతో తమ్మిలేరు పొంగి ప్రవహిస్తున్నదన్నారు. జిల్లాలో తమ్మిలేరు వరద కారణంగా చింతలపూడి, లింగపాలెం,పెదవేగి, చాట్రాయి, ముసునూరు మండలాలలోని గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఎర్రకాల్వ వరద కారణంగా జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం లో వరద పరిస్థితులు ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాలలో లైఫ్ జాకెట్లు–, రోప్ లు వంటివి సిద్ధం చేయడం జరిగిందని, ప్రజలెవ్వరూ వరద ఉధృతి పరిస్థితులకు వద్దకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొల్లేరు లంక గ్రామాలలో బోట్లలో ప్రయాణించవద్దని, ఈ విషయాన్నీ ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు టాంటాం ద్వారా తెలియజేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటి మట్టం రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరి, తగ్గుముఖం పట్టి, ప్రస్తుతం 41 అడుగుల వద్ద ఉందన్నారు. గోదావరి వరద ముంపు ప్రాంతంలోని ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, పాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో వరద పరిస్థితులు తగ్గుముఖం పెట్టేవరకు ప్రజలు, అధికారులు అప్రమత్తంతో ఉండాలని కలెక్టర్ చెప్పారు. గతంలాగా వరద వస్తే అందుకు తగిన విధంగా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు– సిద్ధం చేసుకోవాలన్నారు. గట్ల పటిష్టతను పరిశీలించి బలహీనమైన చోట్ల అవసరమైన ఇసుక బస్తాలు, తదితర సామాగ్రితో పటిష్టం చేయాలన్నారు. అత్యవసర పరిస్థితిలో ఎక్కడైనా వరద ప్రవాహానికి గండి కొట్టవలసిన పరిస్థితి ఉంటే అందుకు అవసరమైన ప్రో–ల్గనూకె–నర్ ముందుగానే అందుబాటు– లోకి తెచ్చుకోవాలని, ముంపు ప్రమాదం ఏర్పడే వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. .అదేవిధంగా ఆటో ద్వారా మైక్ ద్వారా కూడా సమాచారం ముందుగానే తెలియజేయాలన్నారు. గతంలో తమ్మిలేరు వరదలను దృష్టిలో పెట్టు–కొని చర్యలు చేపట్టాలని తెలిపారు. తమ్మిలేరు రిజర్వాయర్ లో నీటిసామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తమ్మిలేరు కాలువకు సంబంధించి ఏలూరులో నాలుగు పాయింట్లు– వద్ద సంబంధిత అధికారులు 24 గంటలు పర్యవేక్షణలో ఉండి, ప్రజలెవ్వరూ వరదనీటిలో దాటకుండా చూడాలన్నారు.

## పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరపున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది.

# సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు– ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ– పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదన్నారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్–ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32–బిట్ ప్రాసెసర్‌తోపాటు– 4 –టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. వాహక నౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసేలా దీనిని రూపొందించినట్లు– తెలిపారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు– తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్–జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

## రోడ్డెక్కిన గ్రీన్‌ఫీల్డ్ భూ నిర్వాసితులు

కల్పించకపోవడం దారుణమని విమర్శించారు. రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గాలు లేక, తమ పంటలు తెచ్చుకునే అవకాశం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక చోట్ల అండర్ పాస్ లు తగినంత ఎత్తు, వెడల్పు తో నిర్మాణం చేయకపోవడంతో గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వలన ప్రతి గ్రామం పరిధిలో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అథారిటీ– అధికారులు, రెవిన్యూ అధికారులు, భూ సేకరణ అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాల వారీగా రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పి.పాండు రంగారావు, సిఐటియు జిల్లా నాయకులు ఆర్.వీ.ఎస్ నారాయణ తదితరులు మాట్లాడుతూ రేచర్ల ఎగ్జిట్ వద్ద రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గం లేదన్నారు. సర్వీస్ రోడ్ ఏర్పాటు చేస్తామని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. భూసేకరణలో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. రేచర్ల నుండి లింగగూడెం వరకు ఉన్న అన్ని గ్రామాల పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే వలన అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం చేయాలని కోరారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు కొనకళ్ళ రాఘవరావు, ఉప్పల శ్రీనివాసరావు, ఆది జగన్, ఆది ధర్మారావు, కెక్కిరాల ఉపేంద్ర, బులుసు సతీష్,హరికృష్ణ, చీకటి సర్వేశ్వరరావు,పర్వతనేని మురళీ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేసిన వినతి పత్రం మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు హైవే అథారిటీ అధికారులు, రెవిన్యూ అధికారులు, కేఎంవీఎల్ రోడ్డు నిర్మాణ సంస్థ మేనేజర్ తదితరులు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వలన రైతులకు,ప్రజలకు వస్తున్న సమస్యలను పరిశీలించారు. రైతులు సమస్యలు ఏకరువు పెట్టారు. మా సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారంటూ నిలదీశారు. ఈలోపుగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అక్కడకు చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు.

## వైఎస్‌కు జగన్, షర్మిల నివాళి

పర్యటనలో భాగంగా జగన్ పులివెందులకు వచ్చారు. వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం ఇడుపులపాయ నుంచి లింగాలలో గంగమ్మకుంటకు జలహారతి ఇచ్చేందుకు వెళ్లారు. జగన్ ఇడుపులపాయ నుంచి వెళ్లిన తర్వాత పిసిసి అధ్యక్షులు షర్మిల తన తండ్రికి నివాళులర్పించేందుకు తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజారెడ్డి, కోడలు అట్లూరి ప్రియాతో కలిసి ఘాట్ వద్దకు చేరుకున్నారు. గంటపాటు అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వైఎస్ఆర్ సమాధికి, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా షర్మిల విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు వైఎస్ఆర్‌ను గుండెల్లో చిరకాలం పెట్టుకుని ఆరాధిస్తున్నారన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



## LAKSHMI FINANCE & INDUSTRIAL CORPORATION LIMITED

CIN:L65920TG1923PLC000044
Regd. Off: Ist Floor, "Suryodaya" 1-10-60/3, Begumpet, HYDERABAD-500 016
Tel Phone: 040-27760301/27767794, Fax.No.040-27767793, E-mail: lakshmi_lfic@yahoo.com
Website: www.lakshmifinance.org.in

### 101వ వార్షిక సాధారణ సమావేశం, పుస్తక ముగింపు మరియు ఇ-ఓటింగ్ సంబంధిత నోటీసు

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా మెస్సర్స్ లక్ష్మి ఫైనాన్స్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క వాటాదారుల 101వ AGM ను 27 సెప్టెంబర్, 2025 శనివారం ఉ॥ 9.30గం॥లకు "మంజీర" ట్రాంక్విల్ బ్యాంక్వెట్ హాల్, 2వ అంతస్తు, హోటల్ ది ప్లాజా (టూరిజం ప్లాజా/ తెలంగాణ టూరిజం) (గ్రీన్ ల్యాండ్స్) బేగంపేట, హైదరాబాద్-500016, తెలంగాణ వద్ద నిర్వహించాలి నోటీసులో తెలిపినట్లు వ్యాపార లావాదేవీలను పూర్తిచేసి మరియు కంపెనీ సభ్యులకు విధిగా తెలియజేయబడును.

101వ AGM నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను మరియు 2024-25 వార్షిక రిపోర్టులను కంపెనీ యొక్క రిజిస్ట్రార్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లు అయిన మెస్సర్స్ వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద నమోదైన ఇ-మెయిల్ ఐడీలతో గల వాటాదారులందరికీ పంపబడినది. అంతేగాక 101వ AGM నోటీసు 2024-25 వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.lakshmifinance.org.in వద్ద కూడా లభించును.

బోర్డు డైరెక్టర్లు ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు ఈక్విటీ వాటాపై ఒక్కొక్క షేర్‌పై రూ. 3.00 (30%)ను సిఫార్సు చేసినారు.

కంపెనీల చట్టం, 2013 మరియు రూల్స్‌లోని సెక్షన్ 91ను అనుసరించు మరియు SEBI (LODR) రెగ్యులేషన్స్, 2015లోని 42ను అనుసరించి సభ్యుల రిజిస్టర్ మరియు కంపెనీ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములను 31 మార్చి, 2025 నాటి సంవత్సరపు డివిడెండ్ కొరకు ప్రకటించిన డివిడెండ్‌ను నిర్ణయించుట కొరకు మరియు 101వ AGM ప్రయోజనార్థం 20.09.2025 నుండి 27.09.2025 (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడును. అట్టి డివిడెండ్ 19.09.2025న ముగింపు వేళలలో సభ్యుల రిజిస్టర్‌లో నమోదైన పేర్లతో గల వాటాదారులందరికీ చెల్లించబడును.

కంపెనీలు (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20తో చదువబడు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 ప్రకారం సవరించినట్లు మరియు SEBI (LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44ను అనుసరించి తెలిపినట్లు అన్ని తీర్మానములపై వాటాదారులకు ఎలక్ట్రానిక్ విధానము ద్వారా ఓటువేయు సదుపాయమును కంపెనీవారు ఏర్పాటుచేసినారు. కంపెనీల చట్టం, 2013 మరియు రూల్స్‌లోని నిబంధనల అనుసరించి వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

(i) నోటీసుల పంపుట పూర్తిచేసిన తేది: 01.09.2025
(ii) ఎలక్ట్రానిక్ ఓటింగ్ ద్వారా ఓటింగ్ ప్రారంభ తేది మరియు సమయం: 24 సెప్టెంబర్, 2025న ఉ॥ 9.00గం॥లకు (IST) నుండి
(iii) ఎలక్ట్రానిక్ ఓటింగ్ ద్వారా ఓటింగ్ ముగింపు తేది మరియు సమయం: 26 సెప్టెంబర్, 2025న సా॥ 5.00గం॥ల (IST) వరకు
(iv) 26 సెప్టెంబర్, 2025 శుక్రవారం సా॥ 5.00గం॥ల తరువాత ఎలక్ట్రానిక్ విధానము ద్వారా ఓటింగ్‌ను అనుమతించరు.
(v) 101వ AGM నోటీసు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్: www.nseindia.com మరియు CDSL వెబ్‌సైట్: www.evotingindia.com వద్ద కూడా లభ్యమగును.

లక్ష్మి ఫైనాన్స్ మరియు ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్ తరఫున
ప్రదేశం: హైదరాబాద్ సం/- కె. హరిశ్చంద్ర ప్రసాద్
తేది: 02.09.2025 మేనేజింగ్ డైరెక్టర్

## DANLAW TECHNOLOGIES INDIA LIMITED

CIN : L72200TG1992PLC015099
Unit Nos. 201, 202 & 203, Gowra Fountainhead, Huda Techno Enclave, Madhapur, Hyderabad - 500081
Email ID: info@danlawtech.com Ph +91-40-23542499, Fax +91-40-23541671

### 32వ వార్షిక సాధారణ సమావేశము మరియు ఇ-ఓటింగ్ సమాచారపు నోటీసు

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("MCA") మరియు SEBI చే జారీచేయబడిన సంబంధిత సర్క్యులర్స్‌తో చదువబడు విధంగా SEBI (LODR) రెగ్యులేషన్స్ 2015 మరియు కంపెనీ చట్టం 2013 (చట్టం) మరియు అందులో చేయబడిన రూల్స్ యొక్క వర్తించు నిబంధనలకు అనుగుణంగా AGM నోటీసులో పేర్కొన్న విధంగా వ్యాపార లావాదేవీల నిమిత్తం నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరి లిమిటెడ్‌చే ఏర్పాటు చేయబడిన వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) / ఇతర ఆడియో విజ్యూవల్ సాధనాలు (OAVM) ద్వారా కంపెనీ యొక్క 32వ వార్షిక సాధారణ సమావేశం 25 సెప్టెంబర్, 2025న ఉ॥ 10.00గం॥లకు (IST) నిర్వహించబడును. చట్టంలోని సెక్షన్ 103 క్రింద కోరం నిమిత్తం VC/OAVM ద్వారా AGMకు హాజరైన సభ్యులు లెక్కించబడుతారు.

MCA మరియు SEBI సర్క్యులర్‌లను అనుసరించి కంపెనీ యొక్క AGM నోటీసు మరియు 2024-25 వార్షిక రిపోర్ట్‌ను 02 సెప్టెంబర్, 2025 మంగళవారం నాడు రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ("RTA") / డిపాజిటరీ పార్టిసిపెంట్లు ("DP's) వద్ద నమోదైన వారి ఇ-మెయిల్ చిరునామాలతో గల సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపడమైనది. సదరు నోటీసు మరియు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.danlawtechnologies.com, స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com మరియు NSDL యొక్క వెబ్‌సైట్ అనగా www.evoting.nsdl.com వద్దకూడా లభించును.

కంపెనీలు (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20తో చదవబడుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108ను పరిశీలిస్తూ సవరించిన ప్రకారం సమయానుసారంగా SEBI(LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 క్రింద కంపెనీవారు సభ్యులు ఓటు వేయుటకు ఇ-ఓటింగ్ సదుపాయమును ఏర్పాటు చేసినారు. ఇ-ఓటింగ్ కొరకు వివరణాత్మక నియమ నిబంధనలు AGM నోటీసులో తెలిపినారు.


ఇందుకు సంబంధించి క్రింది వాటిని గమనించవలసినదిగా కోరడమైనది.

1. AGM నోటీసులో పేర్కొన్న వ్యాపార లావాదేవీలు NSDL యొక్క ఇ-ఓటింగ్ ప్లాట్‌ఫారం ద్వారా ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా నిర్వహించబడును.
2. రిమోట్ ఇ-ఓటింగ్ 21 సెప్టెంబర్, 2025 ఉ. 09.00 గం.లకు ప్రారంభమై 24 సెప్టెంబర్, 2025 సా. 5.00 గం.లకు ముగియును.
3. ఎలక్ట్రానిక్ విధానము ద్వారా లేదా AGM వద్ద ఓటు వేయుటకు అర్హతను నిశ్చయించుటకు కటాఫ్ తేది: 19 సెప్టెంబర్, 2025.
4. రిమోట్ ఇ-ఓటింగ్ 24 సెప్టెంబర్, 2025 సా. 5.00 గం.ల తర్వాత అనుమతించరు.
5. కటాఫ్ తేదీ నాటికి సభ్యుల రిజిస్టర్‌లో పేర్లతో గల వ్యక్తులు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ అదే విధముగా AGM సమయంలో ఇ-ఓటింగ్ సదుపాయమును వినియోగించుకొనుటకు అర్హులు.
6. AGM కు పూర్వమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులందరూ AGM లో VC/OAVM సదుపాయం ద్వారా పాల్గొనుట/హాజరు కావచ్చును కానీ వారు తిరిగి ఓటు వేయుటకు అనుమతించరు.
7. VC/OAVM సదుపాయం ద్వారా సమావేశానికి హాజరైన మరియు ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానముపై తమ ఓటువేయని సభ్యులు AGM లో ఇ-ఓటింగ్ విధానము ద్వారా ఓటు వేయుటకు అర్హులు.
8. కటాఫ్ తేది: 19 సెప్టెంబర్, 2025 నాటికి షేర్లు కలిగిన మరియు నోటీసు పంపిన తర్వాత కంపెనీ యొక్క సభ్యులైనవారు మరియు కంపెనీ షేర్లు కలిగిన ఎవరైనా వ్యక్తి evoting@nsdl.co.in కు ఒక వినతిని పంపి లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును.
9. ఏవైనా విచారణలున్నచో సభ్యులు తరచుగా అడుగు ప్రశ్నలు (FAQs) కు రెఫర్ చేయవచ్చును మరియు https://www.evoting.nsdl.com లోని డౌన్‌లోడ్స్ సెక్షన్ వద్ద సభ్యుల కొరకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ అందుబాటులో కలదు లేదా NSDL వారిని 022 - 4886 7000 కు సంప్రదించవచ్చును.

Danlaw Technologies India Limited కొరకు
రాజు ఎస్ దండు
ప్రదేశం: హైదరాబాద్ చైర్మన్
తేది: 02.09.2025 DIN: 00073484

# రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి

## మంత్రి ఉత్తమ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి



కోదాడ,సెప్టెంబర్ 2 (నినాదం): నీటిపారుదల శాఖ అధికారులకు మౌళిక సదుపాయాలు కల్పించి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో 54. 03 కోట్ల రూపాయలతో రాజీవ్ నగర్ రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు,5.10 కోట్ల రూపాయలతో నిర్మించే నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ డివిజన్ 4 సమీకృత కార్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో 2.29 లక్షల ఎకరాలకు సాగునీరును పర్యవేక్షించే అధికారుల కు కార్యాలయం నాలుగు అంత స్తులతో పన్నెండు వేల చదరపు అడుగుల్లో నిర్మించడం జరుగుతుందని, వచ్చే జూన్ నాటికి. నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు .భవిష్యత్తులో భారీ వరదలు వచ్చిన తట్టుకునేలా రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను 54. 03 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, దీని ద్వారా అనంతగిరి మండలంలో గొండ్రియాల గ్రామంలో 609 ఎకరాలు, కొత్తగూడెంలో 190 ఎకరాలు, బొజ్జ గూడతండాలో 496 ఎకరాలు,శాంతినగర్ లో 585 ఎకరాలు, లకారంలో 231 ఎకరాలు, తిరువన్నారంలో 803 ఎకరాలు మొగలాయి కోటలో 306 ఎకరాలు మొత్తం అనంతగిరి మండలంలో (3219 ఎకరాలు )అలాగే కోదాడ మండలంలోని (1781 ఎకరాలు ) చిమ్మిర్యాల గ్రామంలో 750 ఎకరాలు,తమ్మరబండపాలెం 550 ఎకరాలు, నల్లబండగూడెం లో 481 ఎకరాలు , మొత్తం దీని ద్వారా 2138 రైతు కుటుంబాలకి చెందిన 5000 ఎకరాలకు సాగు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ కే నరసింహ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు,ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## Omkara Assets Reconstruction Pvt. Ltd.

నమోదిత కార్యాలయం: 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్, ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ -641607, ఫోన్ నెం. 04212221144, కార్పొరేట్ ఆఫీస్: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028, టెలి: 022-26544000/9323642445/9167490977.

(అనుబంధం-4-ఎ) (రూల్ 8(6) నిబంధన చూడుము) స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలముకు బహిరంగ ప్రకటన **ఇ-వేలం తేది: 15 అక్టోబర్, 2025**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 200లోని మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.**

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) ("The SARFAESI Act, 2002")లోని సెక్షన్ 3 క్రింద అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వద్ద తగు విధముగా నమోదై ఉండి మరియు కంపెనీల చట్టము, 1956లోని నిబంధనల క్రింద విలీనం చేయబడిన కంపెనీ అయిన ఓంకార పిఎస్-33/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న CIN NO. U67100TZ2014PTC020363 మరియు రిజిస్టర్డ్ కార్యాలయము: 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్, ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607 మరియు కార్పొరేట్ కార్యాలయము: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028 వద్ద కార్పొరేట్ కార్యాలయం కలిగిన **ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (OARPL)** వారి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/చార్జ్ యందున్న దిగువ తెలిపిన స్థిరాస్తి (సెక్యూర్డ్ ఆస్తి(లు)లను అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది: 25.01.2022 ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 5 క్రింద **IREP క్రెడిట్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్** నుండి సెక్యూరిటీలతో పాటు రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/తనకాదారు(లు) యొక్క మొత్తం బకాయిలపై అన్ని హక్కులు, టైటిల్స్ & వడ్డీని పొంది ఉన్నారు. క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ తనఖాదారు(లు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన క్రింద పేర్కొన్న బకాయిలు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి సెక్యూర్డ్ ఆస్తి(ల)ను భౌతికముగా స్వాధీనం చేసుకొని మరియు పేర్కొన్న ఆస్తి(లు)లను క్రింద పేర్కొన్న తేదీన **"ఎక్కడ ఉందో అలాగే", "ఏదో అలాగే" మరియు "ఏది ఉందో అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర, బయానా (ఇఎండి) మరియు ఇతర వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.

| రుణగ్రహీత & సహా-రుణగ్రహీత పేరు | డిమాండ్ నోటీసు తేది: / వివరాలు |
|---|---|
| 1. శ్రీమతి అనిత మకినేని (రుణగ్రహీత) 2. శ్రీ శ్రీనివాస రావ్ మకినేని (సహా-రుణగ్రహీత) 3. శ్రీమతి పద్మారావ్ కుర్ర (హామీదారు) | డిమాండ్ నోటీసు తేది: 02.07.2022; భౌతిక స్వాధీనత తేది: 20.07.2023 |
| 31.07.2025 నాటికి రూ. 10,83,512/- (రూపాయలు పది లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల పన్నెండు మాత్రమే) (31.07.2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 8,58,176/- మరియు ఒప్పంద వడ్డీమరియు జరిమాన ఇతర చార్జీలతో కలిపి రూ. 2,25,336/-) | రిజర్వు ధర: రూ. 17,14,487/-; బయానా: రూ. 1,71,449/-; పెంపుదల విలువ: రూ. 20,000/- |
| ఆంధ్రప్రదేశ్-522006, గుంటూరుజిల్లా, చిన్నలింగాలయ్యపాలెం గ్రా॥, వల్లూరు, డివిజన్ నెం. 464-6ఎ, బ్లాక్ నెం. 1, డోర్ నెం. 1:44 దగ్గర, 423.33 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్‌కు సంబంధించినది. విస్తీర్ణము 423.33 చ॥గ॥లు | |
| 1. శ్రీ నాని దేరంగుల (రుణగ్రహీత), 2. రోజా రాణి దేరంగుల (సహా-రుణగ్రహీత), 3. వీరాంజనేయులు యదల (హామీదారు) | డిమాండ్ నోటీసు తేది: 04.07.2022; భౌతిక స్వాధీనత తేది: 12.09.2022 |
| 31.07.2025 నాటికి రూ. 20,67,183/- (రూపాయలు ఇరవై లక్షల అరవై ఏడు వేల నూట ఎనభై మూడు మాత్రమే) (31.07.2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 16,71,358/- మరియు ఒప్పంద వడ్డీ మరియు జరిమాన ఇతర చార్జీలతో కలిపి రూ. 3,95,136/-) | రిజర్వు ధర: రూ. 10,06,720/-; బయానా: రూ. 1,00,672/- |
| పెంపుదల విలువ: రూ. 20,000/- | |
| ఆస్తి వివరణ: ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-521211, కృష్ణా, అగిరిపల్లె, ఎ.ఎస్ పేట బోదనపల్లి, వార్డు నెం. 4, సర్వే నెం. 572/3ఎ వద్ద నివాస ఖాళీ ప్లాట్‌కు సంబంధించినది. మొత్తం ఏరియా: 242 చ॥గ॥లు. | |
| 1. రాణి మజ్జి (రుణగ్రహీత), 2. రమాదేవి పోకనాట్ (సహా-రుణగ్రహీత), 3. రజని కుమార్ బదూరు(హామీదారు) | డిమాండ్ నోటీసు తేది: 29.06.2022; భౌతిక స్వాధీనత తేది: 16.09.2022 |
| 31.07.2025 నాటికి రూ. 6,96,377/- (రూపాయలు ఆరు లక్షల తొంభై ఆరు వేల మూడు వందల డెబ్బై ఏడు మాత్రమే) (31.07.2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 5,46,136/- మరియు ఒప్పంద వడ్డీ మరియు జరిమాన ఇతర చార్జీలతో కలిపి రూ. 1,50,241/-) | రిజర్వు ధర: రూ. 7,42,500/-; బయానా: రూ. 74,250/- |
| పెంపుదల విలువ: రూ. 20,000/- | |
| ఆస్తి వివరణ: ఆంధ్రప్రదేశ్-524132, నెల్లూరు జిల్లా, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు, బాలయపల్లి మం॥, పరిమిడి పంచాయతీ, మెల్పుల్ గ్రా॥, సర్వే నెం. 5ఎ 5బి 5సి 5డి 7 7ఎ, ప్లాట్ నెం. 93, నివాస ఖాళీ ప్లాటు. మొత్తం ఏరియా: 165 చ॥గ॥లు. | |
| 1. శ్రీ సాప ప్రకాష్ (రుణగ్రహీత), 2. నిర్మల శ్రావణ్ కుమార్ (సహా-రుణగ్రహీత), 3. బిట్ల సరేందర్ (హామీదారు), 4. మొహమ్మద్ అబ్దుల్ హలీం (హామీదారు). | డిమాండ్ నోటీసు తేది: 12.07.2022; భౌతిక స్వాధీనత తేది: 08.02.2023 |
| 31.07.2025 నాటికి రూ. 43,36,455/- (రూపాయలు నలభై మూడు లక్షల ముప్పై ఆరు వేల నాలుగు వందల యాభై ఐదు మాత్రమే) (31.07.2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 36,45,886/- మరియు ఒప్పంద వడ్డీ మరియు జరిమాన ఇతర చార్జీలతో కలిపి రూ. 8,90,569/-) | రిజర్వు ధర: రూ. 21,75,552/-; బయానా: రూ. 2,17,552/- |
| పెంపుదల విలువ: రూ. 25,000/- | |
| ఆస్తి వివరణ: తెలంగాణ-503001, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నిజామాబాద్ జిల్లా & మం॥, వర్ని రోడ్, ఆనంద్ నగర్, బ్లాక్-14 మరియు వార్డు నెం. 10 వద్ద సర్వే నెం. 1766లోని 201.44 చ॥గ॥లు లేదా 169.20 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 5 ఆవరణ గల నివాస ఖాళీ ప్లాటుకు సంబంధించినది. 201.44 చ॥గ॥లు లేదా 169.20 చ॥మీ॥లు | |
| 1. సుబ్బారావ్ నలమల (రుణగ్రహీత), 2. సౌజన్య ఇనవోలు (సహా-రుణగ్రహీత), 3. వీరాంజనేయులు జవ్వాడి (హామీదారు) | డిమాండ్ నోటీసు తేది: 04.07.2022; భౌతిక స్వాధీనత తేది: 21.02.2024 |
| 31.07.2025 నాటికి రూ. 20,62,202/- (రూపాయలు ఇరవై లక్షల అరవై రెండు వేల రెండు వందల రెండు మాత్రమే) (31.07.2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 16,52,415/- మరియు ఒప్పంద వడ్డీ మరియు జరిమాన ఇతర చార్జీలతో కలిపి రూ. 4,09,786/-) | రిజర్వు ధర: రూ. 9,34,150/-; బయానా: రూ. 93,415/- |
| పెంపుదల విలువ: రూ. 20,000/- | |
| ఆస్తి వివరణ: ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-522616, గుంటూరు, చిలకలూరిపేట మం॥, కమ్మవారిపాలెం, గ్రామపంచాయతీ వద్ద నివాస ఖాళీ ప్లాటుకు సంబంధించినది. మొత్తం ఏరియా: 196.60 చ॥గ॥లు. | |
| 1. సూర్య చంద్రరావ్ పట్టిపులుసు (రుణగ్రహీత), 2. కుసుమ కుమారి పట్టిపులుసు (సహా-రుణగ్రహీత), 3. హరిప్రసాద్ దేశినీడి (హామీదారు), 4 నారాయణ మూర్తి నమన (హామీదారు) | డిమాండ్ నోటీసు తేది: 21.06.2022; భౌతిక స్వాధీనత తేది: 14.09.2022 |
| 31.07.2025 నాటికి రూ. 96,93,972/- (రూపాయలు తొంభై ఆరు లక్షల తొంభై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు మాత్రమే) (31.07.2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 78,11,506/- మరియు ఒప్పంద వడ్డీ మరియు జరిమాన ఇతర చార్జీలతో కలిపి రూ. 18,82,466/-) | రిజర్వు ధర: రూ. 28,15,110/-; బయానా: రూ. 2,81,511/- |
| పెంపుదల విలువ: రూ. 25,000/- | |
| ఆస్తి వివరణ: ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-533249, తూర్పు గోదావరి, మామిడికూదూరు, గ్రామపంచాయతీ, మగత్‌పల్లి, ఆర్ఎస్ నెం. 135/1ఎ, అగతపల్లి, మగతపల్లి, ఇంటి నెం. 4-39/1 వద్ద ఖాళీ ప్లాటు మరియు నివాస గృహము. | |
| 1. శ్యామ్ సుందర్ మైలమాల (రుణగ్రహీత), 2. విన్సెంట్ మట్టపూడి (సహా-రుణగ్రహీత), 3. శ్రీనివాస రావ్ లియపు (హామీదారు) | డిమాండ్ నోటీసు తేది: 25.07.2022; భౌతిక స్వాధీనత తేది: 17.01.2023 |
| 31.07.2025 నాటికి రూ. 20,62,202/- (రూపాయలు ఇరవై లక్షల అరవై రెండు వేల రెండు వందల రెండు మాత్రమే) (31.07.2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 16,52,415/- మరియు ఒప్పంద వడ్డీ మరియు జరిమాన ఇతర చార్జీలతో కలిపి రూ. 4,09,756/-) | రిజర్వు ధర: రూ. 16,19,200/-; బయానా: రూ. 1,61,920/- |
| పెంపుదల విలువ: రూ. 20,000/- | |
| ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, పిన్‌కోడ్-521201, నూజివీడు టౌన్ & గ్రామపంచాయతీ, అజ్జరయ్యపేట, డోర్ నెం. 4-54, బాబు జగ జీవన్ విగ్రహం దగ్గర, సర్వే నెం. 703 వద్ద నివాస ఖాళీ ప్లాటు. | |
| 1. యడ్ల ఈశ్వర్ రావ్ (రుణగ్రహీత), 2. నాగమణి యడ్ల (సహా-రుణగ్రహీత), 3. దుర్గ ప్రసాద్ తమ్మిశెట్టి (హామీదారు) | డిమాండ్ నోటీసు తేది: 25.07.2022; భౌతిక స్వాధీనత తేది: 18.01.2023 |
| 31.07.2025 నాటికి రూ. 48,91,002/- (రూపాయలు నలభై ఎనిమిది లక్షల తొంభై ఒక్క వేల రెండు మాత్రమే) (31.07.2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 39,03,4175/- మరియు ఒప్పంద వడ్డీ మరియు జరిమాన ఇతర చార్జీలతో కలిపి రూ. 9,87,585/-) | రిజర్వు ధర: రూ. 28,34,640/-; బయానా: రూ. 2,83,464/- |
| పెంపుదల విలువ: రూ. 20,000/- | |
| ఆస్తి వివరణ: ఆంధ్రప్రదేశ్-521345, కృష్ణా జిల్లా, మండవల్లి మం॥, గనవరం గ్రా॥, డోర్ నెం. 1-107ఎ దగ్గర, సర్వే నెం. 106/2ఎ వద్ద 508 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస ఖాళీ ప్లాటు. 508 చ॥గ॥లు. | |

**ఇఎండి చెల్లింపుకు & బిడ్ ఫారం దాఖలుకు ఆఖరి తేది: 14.10.2025న సా. 06.00 గం॥ల వరకు**
**వేలం తేది: 15.10.2025 | సమయం: మ. 03.00 గం॥లు - సా. 05.00 గం॥లు**
**తనిఖీ తేది: తేది: 25.09.2025 | సమయం: మ. 01.00 గం॥లు - సా. 04.00 గం॥లు**


నియమ నిబంధనలు: 1. ఔత్సాహిక బిడ్డర్లు బయానా డిపాజిట్ కొరకు మరియు ఇ-బిడ్డింగ్ ప్రాసెస్‌పై శిక్షణ, బిడ్డు దాఖలు, డేటా అప్‌లోడింగ్, లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుట మొదలగు వాటిలో సహాయం అవసరమైన వారు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్", ఫోన్ హెల్ప్‌లైన్: +91-7291981124/25/26, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com కు సంప్రదించవచ్చు లేదా శ్రీ భవిక్ పాండ్య, మొబైల్: 8866682937, ఇ-మెయిల్: maharashtra@c1india.com.
2. ఆస్తిపై ఏవైన పిర్యాదు కొరకు లేదా ఆస్తి షెడ్యూల్ తనిఖీ కొరకు, ఆసక్తి గల వ్యక్తి సంబంధిత అధీకృత అధికారి అయిన -శకీల్ నిపాని (మొబైల్-8686103546), ఇ-మెయిల్: shakil.nipani@omkaraarc.com లేదా పైన తెలిపిన చిరునామాలో కార్యాలయ పనివేళల నందు అన్ని పనిదినములలో సంప్రదించవచ్చును. **అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు** http://omkaraarc.com/auction.php లో ఏర్పాటు చేసిన లింక్ రిఫర్ చేయగలరు.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద అమ్మకము కొరకు చట్టబద్ధ నోటీసు**

ఒక వేళ వారు కోరుకున్నచో పైన తెలిపిన బకాయి మొత్తము, చార్జీలు & వ్యయములతో చెల్లించుట ద్వారా ఆస్తులను విడిపించుకోవలసిందిగా కోరుతూ పైన రెఫర్ చేసిన తేదీ మరియు సమయమున బహిరంగ వేలము ద్వారా అమ్మకం గురించి వారికి తెలియజేస్తూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 200లోని మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యాక్ట్, 2002లోని నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన రుణ ఖాతాకు సంబంధించి రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) లకు ఈ తప్పనిసరియైన ముప్పై (30) రోజుల తప్పనిసరి నోటీసుగా ఈ నోటీసు వర్తించును. ఒక వేళ చెల్లించుటలో విఫలమైనచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) క్రింద సూచించినట్లు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ విచక్షణ మేరకు ఏదైన విధానములో ఆస్తులను అమ్మబడును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్/తెలంగాణ సం/- అధీకృత అధికారి, ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
తేది: 03.09.2025 (ఓంకార పిఎస్33/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు)

# సీఎం పర్యటనకు 1200 మంది పోలీసుల బందోబస్తు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సెప్టెంబర్ 3వ తేది బుధవారం (నేడు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం దామరచర్లకు విచ్చేస్తున్న నేపథ్యంలో 1200 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్పి రోహిత్ రాజు తెలిపారు. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన విధులను భాధ్యతతో సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఆ మేరకు బందోబస్తులో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో ఎస్పి రోహిత్ రాజు మంగళవారం చంద్రుగొండలోని లక్ష్య గార్డెన్స్ నందు సమావేశమై వారికి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పి రోహిత్ రాజు వెల్లడించారు. సమావేశానికి హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**దారి మళ్లింపు..**

బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విఎం బంజర నుంచి కొత్తగూడెం వైపుకు వెళ్లే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూర్, జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం వైపు వెళ్లాలని సూచించారు అలాగే కొత్తగూడెం నుండి విఎం బంజర వైపు ప్రయాణించే ప్రయాణికులు కూడా ఏన్కూర్, తల్లాడ కల్లూరు మీదుగా వెళ్లాలని తెలిపారు.

## కీర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్

CIN: L11100TG1982PLC003492
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం. 40, ఐ.డి.ఎ., బాలానగర్, హైదరాబాద్-500037, తెలంగాణ. టెలి: 040-23076543,
ఇ-మెయిల్: kilinvestorservices@gmail.com,
వెబ్‌సైట్: www.keerthiindustries.com

### 42వ వార్షిక సాధారణ సమావేశపు నోటీసు

కీర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క సభ్యులకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా **42వ వార్షిక సాధారణ సమావేశము (AGM)ను 24 సెప్టెంబర్, 2025 బుధవారము ఉ. 11.00 గం॥లకు (IST)** వీడియో కాన్ఫరెన్సింగ్/ఇతర ఆడియో విజువల్ సాధనాలు **('VC/OAVM')** ద్వారా నిర్వహించి నోటీసులో తెలిపినట్లు వ్యాపార లావాదేవీలను పూర్తి చేయుదురు. కావున AGM నందు వర్చువల్‌గా హాజరుగుటకు సౌకర్యం చేసుకోవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

MCA సర్క్యులర్‌కు అనుసరించి RTA/డిపాజిటరీ పార్టిసిపెంట్(లు)ల వద్ద ఇ-మెయిల్ చిరుఅనమాలతో నమోదైన సభ్యులందరికీ 02 సెప్టెంబర్, 2025 నాటికి కంపెనీ యొక్క 2024-25 సమగ్ర వార్షిక రిపోర్ట్‌తో పాటు AGM వద్ద పూర్తి చేయు వ్యాపార లావాదేవీలకు సంబంధించిన నోటీసును కూడా పంపడమైనది.

సమగ్ర వార్షిక రిపోర్టుతో పాటు 42వ AGM నోటీసు కంపెనీ వెబ్‌సైట్ యొక్క **www.keerthiindustries.com**లో స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ అనగా **www.bseindia.com**లో మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (CDSL) (రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ సదుపాయము ఏర్పాటు కొరకు ఏజెన్సీ) యొక్క వెబ్‌సైట్ **www.cdslindia.com** వద్ద కూడా లభించును.

రిమోట్ ఇ-ఓటింగ్ **20 సెప్టెంబర్, 2025 శనివారం (ఉదయం 9:00) లకు** ప్రారంభమై **23 సెప్టెంబర్, 2025 మంగళవారం (సాయంత్రం 05:00)** లకు ముగియును. AGM వద్ద ఇ-ఓటింగ్ ద్వారా లేదా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయుటకు సభ్యుల అర్హతను నిర్ధారించుటకు గాను కంపెనీ వారు నిర్ణయించిన **కటాఫ్ తేది 19 సెప్టెంబర్, 2025 శుక్రవారము.** సభ్యులు తీర్మానంపై ఒకసారి ఓటు వేసిన వారు అనంతరం దానిని మార్చుకొనుటకు అనుమతించరు.

AGMకి పూర్వమే రిమోట్ ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులందరూ VC/OAVM ద్వారా AGM కి హాజరు కావచ్చును, కాని వారిని AGM వద్ద తిరిగి ఓటు వేయుటకు అనుమతించరు. VC/OAVM సదుపాయముదా ద్వారా AGMలో పాల్గొనే సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై ఓటు వేయని వారు తిరిగి ఓటు వేయుటకు వారిపై ఎటువంటి నిషేదం లేదు. అంతేకాక AGM సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా వారు ఓటు వేయుటకు అర్హులు. కావున AGM నోటీసులో తెలిపినట్లు ఓటు వేయు విధానము మరియు AGM లో పాల్గొనుటకు నిబంధనలకు సంబంధించి అన్ని గమనికలను క్షుణ్ణముగా చదువుకోవలసిందిగా సభ్యులను కోరడమైనది.

AGM లో హాజరగుటకు సంబంధించి & CDSL యొక్క ఇ-ఓటింగ్ విధానం నుండి ఇ-ఓటింగ్‌కు సంబంధించి మీకు ఏవైనా స్పష్టతలు లేదా ఫిర్యాదులున్నచో **helpdesk.evoting@ cdslindia.com** కు ఇమెయిల్ ద్వారా వ్రాయవచ్చును లేదా 022-23058738 మరియు 022-23058542/43 నంబర్లలకు సంప్రదించవచ్చును.

కీర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరపున
ప్రదేశం: హైదరాబాద్ సం/- అర్షదీప్ కౌర్
తేది: 03 సెప్టెంబర్,2025 కంపెనీ సెక్రటరీ & సంబంధిత అధికారి

## INFRONICS SYSTEMS — ఇన్ఫ్రానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్

Delivering Excellence
CIN: L72200TG2000PLC033629
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం. 30, 31, బ్రిగేడ్ టవర్స్, వెస్ట్ వింగ్, మొదటి అంతస్తు, నానక్‌రామ్‌గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, ఇండియా, ఫోన్: +91-7207919111.
ఇ-మెయిల్: company@infronics.in, Web: www.infronics.in

### వాటాదారులకు 25వ వార్షిక సాధారణ సమావేశం నోటీసు

ఇన్ఫ్రోనిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క 25వ వార్షిక సర్వసభ్య సమావేశం ("AGM") మంగళవారం, సెప్టెంబర్ 30, 2025న ఉదయం 10.00 గంటలకు భారతీయ ప్రామాణిక సమయం ప్రకారం వీడియో కాన్ఫరెన్సింగ్ ("VC") మరియు ఇతర ఆడియో విజువల్ సాధనాల ('OAVM') ద్వారా (ఇకముందు "ఎలక్ట్రానిక్ మోడ్" అని పిలుస్తారు) నిర్వహించబడుతుంది. ఈ సమావేశానికి సంబంధించిన వ్యాపార విషయాలు AGM నోటీసులో పేర్కొనబడి ఉన్నాయి, ఇది AGM నిర్వహణ కోసం పంపిణీ చేయబడుతుంది.

కంపెనీల చట్టం, 2013 ("చట్టం") మరియు దానితో సంబంధిత నిబంధనలు, సవరణలు, సర్క్యులర్ నంబర్ 14/2020 తేది: ఏప్రిల్ 8, 2020, సర్క్యులర్ నంబర్ 17/2020 తేది ఏప్రిల్ 13, 2020, సర్క్యులర్ నంబర్ 20/2020 తేది: మే 5, 2020, సర్క్యులర్ నంబర్ 22/2020 తేది: జూన్ 15, 2020, సర్క్యులర్ నంబర్ 33/2020 తేది: సెప్టెంబర్ 28, 2020, జనరల్ సర్క్యులర్ నంబర్ 39/2020 తేది: డిసెంబర్ 31, 2020, సర్క్యులర్ నంబర్ 02/2021 తేది: జనవరి 13, 2021, జనరల్ సర్క్యులర్ నంబర్ 10/2021 తేది: జూన్ 23, 2021, జనరల్ సర్క్యులర్ నంబర్ 20/2021 తేది: డిసెంబర్ 08, 2021, సర్క్యులర్ నంబర్ 02/2022 తేది: మే 5, 2022, జనరల్ సర్క్యులర్ నంబర్ 10/2022 తేది: డిసెంబర్ 28, 2022 మరియు జనరల్ సర్క్యులర్ నంబర్ 09/2023 తేది: సెప్టెంబర్ 25, 2023 (ఇకముందు "MCA సర్క్యులర్లు" అని పిలుస్తారు) ప్రకారం, అలాగే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 ("సెబి లోడిఆర్ రెగ్యులేషన్స్") ప్రకారం, సంబంధిత సవరణలు మరియు సెబి సర్క్యులర్ నంబర్ SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 తేది: మే 12, 2020, సర్క్యులర్ నంబర్ SEBI/HO/CFD/MD/CIR/P/2020/242 తేది: డిసెంబర్ 09, 2020, సర్క్యులర్ నంబర్ SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11 తేది: జనవరి 15, 2021, సర్క్యులర్ నంబర్ SEBI/HO/CFD/POD-2/P/CIR/2023/4 తేది: జనవరి 5, 2023 మరియు సర్క్యులర్ నంబర్ SEBI/HO/CFD/CFD-POD-2/P/CIR/2023/167 తేది:అక్టోబర్ 7, 2023 ప్రకారం AGM VC/OAVM ద్వారా నిర్వహించబడుతుంది.

AGM నోటీసు మరియు వార్షిక నివేదిక 2024-25ను కంపెనీ/డిపాజిటరీలతో ఇమెయిల్ చిరునామా నమోదు చేసుకున్న సభ్యులకు ఎంసిఏ సర్క్యులర్లు మరియు సెబి సర్క్యులర్ల ప్రకారం ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా సమయపూర్వకంగా పంపబడుతుంది. అదనంగా, SEBI LODR రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 36(1) ప్రకారం, తమ డిపాజిటరీలతో ఇమెయిల్ చిరునామా నమోదు చేయని షేర్ హోల్డర్లకు వార్షిక నివేదికను యాక్సెస్ చేయడానికి వీలైన వెబ్‌లింక్ మరియు పూర్తివివరాలను అందించే లేఖ విడిగా పంపబడుతుంది. సభ్యులు గమనించవలసినది ఏమనగా AGM నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్ www.infronics.in మరియు BSE లిమిటెడ్ www.bseindia.com వెబ్‌సైట్లలో కూడా అందుబాటులో ఉంటాయి.

సభ్యులు VC/OAVM సౌకర్యం ద్వారా మాత్రమే AGMలో పాల్గొనవచ్చు. AGMలో చేరడానికి సూచనలు AGM నోటీసులో ఇవ్వబడతాయి. VC/OAVM ద్వారా సమావేశంలో పాల్గొనే సభ్యులు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 103 క్రింద కోరం ప్రయోజనార్థం లెక్కించబడతారు.

**రిమోట్ ఇ-ఓటింగ్:**

కంపెనీ రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని ("రిమోట్ ఇ-ఓటింగ్") అన్ని సభ్యులకు అందజేస్తుంది, దీని ద్వారా AGM నోటీసులో పేర్కొన్న తీర్మానాలపై ఓటు వేయవచ్చు. అదనంగా, AGM సమయంలో ఇ-ఓటింగ్ సౌకర్యం కూడా ఉంటుంది. రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ కోసం వివరమైన విధానం AGM నోటీసులో ఇవ్వబడుతుంది. రిమోట్ ఇ-ఓటింగ్ కోసం CDSL (సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్) సేవలను కంపెనీ వినియోగిస్తోంది. రిమోట్ ఇ-ఓటింగ్ క్రింది ఓటింగ్ కాలంలో అందుబాటులో ఉంటుంది.

| | |
|---|---|
| ఇ-ఓటింగ్ ప్రారంభము | సెప్టెంబర్ 27, 2025 శనివారము ఉ. 09.00 గం॥లకు (IST) |
| ఇ-ఓటింగ్ ముగింపు | సెప్టెంబర్ 29, 2025 సోమవారము సా. 05.00 గం॥లకు (IST) |

నిర్ణయించబడిన తేదీ మరియు సమయం అనంతరం రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించబడదు మరియు ఆ సమయం ముగిసిన వెంటనే CDSL రిమోట్ ఇ-ఒటింగ్ మాడ్యూల్‌ను నిలిపివేస్తుంది.

ఎలక్ట్రానిక్ విధానం ద్వారా AGM కు హాజరైన మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓట్లు వేయని సభ్యులు AGM ప్రొసీడింగ్స్‌లో ఓటు వేయవచ్చును.

**కట్-ఆఫ్ తేదీ అయిన మంగళవారం, సెప్టెంబర్ 23, 2025** నాటికి సభ్యుల రిజిస్టర్‌లో పేర్లు నమోదు చేయబడిన వారు మాత్రమే రిమోట్ ఈ-వోటింగ్ లేదా ఏజిఎమ్ సమయంలో ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని పొందగలరు.

కట్-ఆఫ్ తేదీ నాటికి సభ్యుల చెల్లించబడిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ వాటా ప్రకారం ఓటు హక్కులు లెక్కించబడతాయి.

**పుస్తక ముగింపు:**

సభ్యుల రిజిస్టర్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకాలు కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 91 ప్రకారం **బుధవారం, సెప్టెంబర్ 24, 2025 నుండి మంగళవారం, సెప్టెంబర్ 30, 2025 వరకు** (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడతాయి.

**ఇమెయిల్ చిరునామాల రిజిస్ట్రేషన్**

డీమ్యాటరైజ్డ్ మోడ్‌లో షేర్లు కలిగిన షేర్ హోల్డర్లు తమ డిపాజిటరీ పార్టిసిపెంట్స్ ద్వారా డిపాజిటరీలతో తమ ఇమెయిల్ చిరునామాలు, మొబైల్ నంబర్లు నమోదు చేసుకోవాలి, ఇది ఈ-వోటింగ్ మరియు వర్చువల్ సమావేశాల్లో పాల్గొనడానికి తప్పనిసరి.

ఫిజికల్ మోడ్‌లో షేర్లు కలిగిన షేర్‌హోల్డర్లు తమ ఫోలియో నంబర్, షేర్ హోల్డర్ పేరు, షేర్ సర్టిఫికేట్ (ముందు, వెనుక భాగాల స్కాన్ కాపీ), పాన్ (సెల్ఫ్ అటెస్టెడ్ స్కాన్ కాపీ), ఆధార్ (సెల్ఫ్ అటెస్టెడ్ స్కాన్ కాపీ)లను info@aarthiconsultants.com కు మెయిల్ చేయాలి.

AGM హాజరు మరియు ఇ-ఓటింగ్ సంబంధిత ప్రశ్నలు లేదా సమస్యల కోసం షేర్ హోల్డర్లు helpdesk.evoting@cdslindia.com కు మెయిల్ చేయవచ్చు లేదా టోల్ ఫ్రీ నంబర్ 1800 21 09911 కు సంప్రదించవచ్చు. ఇ-ఓటింగ్ సౌకర్యం సంబంధిత ఫిర్యాదులు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఎ-వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచర్ ఎక్స్, మఫట్లాల్ మిల్స్ కంపౌండ్, ఎన్.ఎం. జోషి మార్గ్, లోవర్ పరేల్ (ఈస్ట్), ముంబై - 400013లోని సీనియర్ మేనేజర్ రాకేష్ దల్వీ గారికి helpdesk.evoting@cdslindia.com కు ఇమెయిల్ ద్వారా లేదా టోల్ ఫ్రీ నంబర్ 1800 21 09911 ద్వారా పంపవచ్చు.

ఇన్‌ఫ్రానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్ తరపున
సం/-
శుభి సింఘాల్
ప్రదేశం: హైదరాబాద్ కంపెనీ సెక్రటరీ & సంబంధిత అధికారి
తేది: 02.09.2025 నెం. A66004

## बैंक ऑफ़ इंडिया Bank of India BOI

**నిజామాబాద్ బ్రాంచ్,**
బాలాజీ భవన్, వినాయక్ నగర్, నిజామాబాద్,
ఫోన్ నెం. 08462220131
మెయిల్ ఐడి: Nizamabad.Telangana@bankofindin.co.in

Ref No: NZB/ADV/2025-26/7511-187

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**

**దిగువవారికి, చింత రాజేందర్ (రుణగ్రహీత)** తండ్రి శంకర్, ఇంటి నెం. 1-1-189, వినాయక్ నగర్, నిజామాబాద్ జిల్లా-503001, ఫోన్ నెం. 7285979999, 9505208888 మరియు **శ్రీ చింత జ్యోతి (రుణగ్రహీత) భర్త చింత రాజేందర్,** ఇంటి నెం. 1-1-189, వినాయక్ నగర్, నిజామాబాద్ జిల్లా-503001, ఫోన్ నెం. 9052081111, 9399977997.

1. మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసిన వాటి మొత్తం **రూ. 12.80 లక్షలు.** ఈ నోటీసు తేదీ నాటికి మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మరియు వాటికి చెల్లించవలసిన బకాయిలను దిగువ తెలియజేయబడినవి.

| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|
| స్టార్ హోమ్ లోన్ | రూ. 12.80 లక్షలు | రూ. 8,95,374.95 + సాలుకు @10.00% వంతున 29.07.2025 నుండి వడ్డీ కలుపుకొని |

2. బ్యాంక్‌చే మంజూరు చెయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/అస్సెట్స్ వివరాలు).
రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నిజామాబాద్, హైదరాబాద్ రోడ్, వినాయక్ నగర్ వద్ద బ్లాక్ నెం. (1), వార్డు నెం. (1) వద్ద ఉన్న నిజామాబాద్ మం॥ మరియు జిల్లా, నిజామాబాద్ శివారులోని సర్వే నెం. 283లో ఉన్న భూమి భాగంలో (702.61) చ॥గ॥లు లేదా (587.45) చ॥మీ॥ల విస్తీర్ణములోని ఎల్.పి. నెం. 86/81 ప్రకారం ఖాళీ ప్లాట్ నెంలు. (62 & 63) (రెండు ప్లాట్లు)లలో (29.26) చ॥మీ॥లలో 35.00 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో "శ్రీ దత్త సాయి రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ భవనములో నిర్మించబడిన (1000.00) చ॥అ॥ల కామన్ ఏరియాలు కలుపుకొని2వ అంతస్తులోని ఆర్.సి.సి. రూఫ్డ్ నివాస ఫ్లాట్ నెం. (302) ఈక్విటబుల్ తనఖాపెట్టిన యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం మరియు ఫ్లాట్ నెం. (301), **తూర్పు:** 6'-5" వెడల్పు కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం.
రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నిజామాబాద్, హైదరాబాద్ రోడ్, వినాయక్ నగర్ వద్ద బ్లాక్ నెం. (1), వార్డు నెం. (1) వద్ద ఉన్న నిజామాబాద్ జిల్లా మరియు మం॥, నిజామాబాద్ శివారులోని సర్వే నెం. 283లో ఉన్న భూమి భాగంలో (702.61) చ॥గ॥లు లేదా (587.45) చ॥మీ॥ల విస్తీర్ణములోని ఎల్.పి. నెం. 86/81 ప్రకారం "శ్రీ దత్త సాయి రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ భవనములో నిర్మించబడిన ఖాళీ ప్లాట్ నెంలు. (62 & 63) (రెండు ప్లాట్లు) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్లాటు మరియు శ్రీమతి ధనలక్ష్మి ఇల్లు, **దక్షిణం:** శ్రీ సాయి రెసిడెన్సీ, **తూర్పు:** ఖాళీ ప్లాట్లు, **పడమర:** 30'-0" వెడల్పు రోడ్డు.
3. బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాలను అనుసరించి **29.07.2025** నుండి అమలులోకి వచ్చేలా మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినాము.
4. పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద **ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించవలసిన బకాయి రూ. 8,95,374.95 మరియు సాలుకు 10.00% వంతున తదుపరి వడ్డీ+ 29.07.2025 నుండి వర్తింపుతో నెలవారి వాయిదాలతో** బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణ బకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీచేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయ ప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
5. బ్యాంక్‌కు రావలసిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాలవ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టేండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.
6. పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగిక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే మీకు తిరిగి చెల్లించబడును.
7. సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టుకొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్స్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
8. పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత, ఈ నోటీసులో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు, లేదా ఇతరత్ర రూపములో బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
9. పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
10. బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాలిసిన అవసరం లేదు.

ప్రదేశం: హైదరాబాద్ సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి
తేది: 05.08.2025 బ్యాంక్ ఆఫ్ ఇండియా

## దివ్యశక్తి లిమిటెడ్

(CIN: L99999TG1991PLC012764)
నమోదిత కార్యాలయం: 7-1-58, దివ్యశక్తి అపార్ట్‌మెంట్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016. టెలి: 91 40 23730240, ఫ్యాక్స్ 91 40 23730013. ఇమెయిల్ ఐడి: Email ID: info@divyashakti.com
వెబ్‌సైట్ www.divyashakti.com

### నోటీసు

### వార్షిక సాధారణ సమావేశం, ఇ-ఓటింగ్ మరియు పుస్తక మూసివేత

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, ఆగస్టు 1, 2025 నాటి AGM నోటీసులో పేర్కొన్న వ్యాపారాన్ని లావాదేవీలు చేయడానికి వీడియో కాన్ఫరెన్సింగ్ (VC)/ఇతర ఆడియో-విజువల్ విధానాలు (OAVM) ద్వారా దివ్యశక్తి లిమిటెడ్ యొక్క 34వ వార్షిక సాధారణ సమావేశం (AGM) సోమవారం, 29 సెప్టెంబర్ 2025న ఉదయం 11:00 గంటలకు (IST) జరుగుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

భౌతిక కాపీలను పంపడంలో ఇబ్బందులు ఉన్నందున, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) జారీ చేసిన వర్తించే సర్క్యులర్‌లకు అనుగుణంగా, వార్షిక సాధారణ సమావేశం (AGM), సమావేశపరిచే నోటీసుతో సహా కంపెనీ వార్షిక నివేదికను కంపెనీ లేదా డిపాజిటరీలతో ఇమెయిల్ చిరునామాలు నమోదు చేసుకున్న అన్ని వాటాదారులకు ఎలక్ట్రానిక్‌గా పంపబడుతుంది.

వార్షిక నివేదిక, AGM నోటీసుతో పాటు, కంపెనీ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో https://www.divyashakti.com/wp-content/ uploads/2025/08/ DSL_Annual_Report_2024_25.pdf & స్టాక్ ఎక్స్ఛేంజ్ www.bseindia.com.లో అందుబాటులో ఉంది.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, కంపెనీల (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20తో చదవబడు సవరించిన ప్రకారం మరియు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 ప్రకారం ఇ-మెయిల్ ఐడీలు రిజిస్టర్ కాని సభ్యులు తమ ఈమెయిల్‌ను info@vccilindia.com వద్ద లేదా రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ వద్ద లేదా వారి సంబంధిత డిపాజిటరీల ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని కోరబడుతున్నారు. RTA/డిపాజిటరీ వద్ద రిజిస్టర్ చేయబడిన పేరు, చిరునామా, ఇమెయిల్, పాన్ కాపీ, DPID/Client ID/ఫోలియో నంబర్, కలిగి ఉన్న షేర్ల సంఖ్య

34వ AGM వీడియో కాన్ఫరెన్సింగ్ (VC)/ఇతర ఆడియో-విజువల్ విధానాలు (OAVM) ద్వారా నిర్వహించబడుతుంది.

AGM లో లావాదేవీలు జరపడానికి ప్రతిపాదించబడిన తీర్మానానికి ఓటు వేయడానికి వీలుగా, కంపెనీ తన వాటాదారులకు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) ద్వారా ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడమైనది. (https://www.evoting.nsdl.com).

కంపెనీ తన వాటాదారులకు NSDL ద్వారా వీడియో కాన్ఫరెన్సింగ్ (VC)/ఇతర ఆడియో-విజువల్ విధానాలు (OAVM) ద్వారా AGMకు హాజరు అయ్యే సౌకర్యాన్ని ఏర్పాటు చేయడమైనది. (https://www.evoting.nsdl.com)

బుక్ క్లోజర్: వార్షిక సర్వసభ్య సమావేశం మరియు డివిడెండ్ హక్కును నిర్ణయించడం కొరకు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91, కంపెనీల (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని నియమం 10తో చదవబడిన నిబంధనల ప్రకారం, కంపెనీ సభ్యుల రిజిస్టర్ మరియు షేర్ బదిలీ పుస్తకాలు 23 సెప్టెంబర్, 2025 నుండి 29 సెప్టెంబర్, 2025 వరకు (రెండు రోజులు కూడా) మూసివేయబడతాయని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

డైరెక్టర్ల బోర్డు సిఫార్సు చేసిన విధంగా ఈక్విటీ షేరుకు 2.00 డివిడెండ్, తదుపరి వార్షిక సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆమోదించినట్లయితే, రికార్డ్ తేదీ, అనగా సెప్టెంబర్ 22, 2025 నాటికి సభ్యుల రిజిస్టర్‌లో పేర్లు ఉన్న వాటాదారులకు చెల్లించబడుతుంది.

సభ్యులందరికీ ఇందుమూలంగా తెలియజేయడమేనగా

1. రిమోట్ ఇ-ఓటింగ్ 25 సెప్టెంబర్ 2025 (ఉదయం 9:00) నుండి ప్రారంభమై సెప్టెంబర్ 28, 2025 (సాయంత్రం 5.00) వరకు ఉంటుంది.
2. ఓటు వేయడానికి అర్హతను నిర్ణయించడానికి కటాఫ్ తేదీ సెప్టెంబర్ 22, 2025.
3. బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. సమావేశానికి హాజరయ్యే సభ్యులు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయని వారు, AGMలో తమ హక్కును వినియోగించుకోవడానికి అర్హులు.
4. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు AGMకి హాజరు కావచ్చును, కానీ AGM లో మళ్ళీ ఓటు వేయడానికి అర్హులు కారు.
5. కట్-ఆఫ్ తేదీ అనగా 22 సెప్టెంబర్ 2025 నాటికి సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీలు నిర్వహించే బెనిఫిషియల్ యజమానుల రిజిస్టర్‌లో పేరు నమోదు చేయబడిన వ్యక్తులు మాత్రమే AGMలో ఓటు వేసే సౌకర్యాన్ని పొందేందుకు అర్హులు.
6. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవైనా ప్రశ్నలు/అభ్యర్థనలు ఉంటే, సభ్యులు మెస్సర్స్ వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, (RTA), AURUM, డి.నం. 4-50/p-II/57/4F&5F, ప్లాట్ నెం.57, 4వ & 5వ అంతస్తులు, జయభేరి ఎన్‌క్లేవ్, ఫేజ్-2, గచ్చిబౌలి, హైదరాబాద్-500032. ఫోన్: 040-23818475/23868257/35164940, ఇమెయిల్: investor.relations@vccipl.com లేదా info@vccilindia.com లేదా evoting@nsdl.co.in లేదా info@divyashakti.com పై సంప్రదించవచ్చును.

దివ్యశక్తి లిమిటెడ్ తరపున
సం/-
(ఎన్.హరి హర ప్రసాద్)
ప్రదేశం: హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్
తేదీ: 02.09.2025 DIN: 00354715

# రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారం

**పెండింగ్లో దరఖాస్తులు : కలెక్టర్ అసహనం**

**భూమి సమస్యల పరిష్కారానికి**

**ప్రభుత్వం ప్రత్యేకచర్యలు**

**నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నినాదం):** భూభారతి రెవెన్యూగ్రామ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పెండింగ్లో ఉండడంతో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అసహనం వ్యక్తం చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన చేసి ప్రతి దరఖాస్తును శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ అధికారులు దరఖాస్తులను పెండింగ్లో లేకుండా చర్యలు వేగవంతంగా చేపట్టాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల తాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు సదస్సులో వచ్చిన భూ భారతి దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. మండలంలో మొత్తం 652 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు కేవలం 82 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమయ్యాయని, మిగతా దరఖాస్తులు ఎందుకు పరిష్కారం కాలేదో అందుకు గల వివరాలను తాహసిల్దార్ తో అడిగి తెలుసుకున్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచినందుకు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా ప్రతి సామాన్య రైతులకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారంలో అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును శాశ్వత పరిష్కారానికి రెవిన్యూ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూ భారతి కొత్త ఆర్. ఓ. ఆర్ 2025 చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.తాహసిల్దార్ కార్యాలయానికి సమస్యల పరిష్కారానికై వచ్చే ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ పండు నాయక్, %ణ% కృష్ణాజి,%=×% అనిల్, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం, సెప్టెంబర్ 02(నినాదం):** రైతుల సంక్షేమం వారి పంటల రక్షణ బాధ్యత ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.నిన్న ఒక్కరోజే 9000 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని, మంగళవారం మరో 5000 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని అన్నారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డి పల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటుంది. అదేవిధంగా మరో వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని అన్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అన్నారు.రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నామని అన్నారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, ధామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుంది,ఈ ఎరువులను రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేస్తామని అన్నారు. ఇటీవల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందిస్తామని అన్నారు. 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదిక అధికారులు అందిస్తారని అన్నారు.

## జాతీయ బాడ్మింటన్ ఛాంపియన్ కేదాసుకు సన్మానం



**ఖమ్మం, సెప్టెంబర్ 02 (నినాదం):** జాతీయ బాడ్మింటన్ పోటీలలో బంగారు పతకాన్ని గెల్చుకున్న ఖమ్మం జిల్లాకు ప్రముఖ క్రీడా కారుడు, రిటైర్డ్ డీఎస్పీ కేదాసు నర్సయ్యను మున్నూరుకాపు ప్రముఖులు ఘనంగా సత్కరించారు.గోవాలో ఇటీవల జరిగిన యూనిక్స్- సన్రైజ్ 47వ ఇండియన్ మాస్టర్స్ (వెటరన్)నేషనల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ -2024-25 పోటీలలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించిన నర్సయ్య థాయ్ ల్యాండ్ లో జరిగే వరల్డ్ సీనియర్ సిటిజన్స్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ -2025 పోటీలలో మన దేశం నుంచి ఎంపికయ్యారు.ఈనెల 7 నుంచి 14వతేదీ వరకు జరిగే టోర్నమెంట్స్ లో పాల్గొనేందుకు గాను నర్సయ్య 5వతేదీ శుక్రవారం బయలుదేరి థాయ్ ల్యాండ్ వెళ్లనున్నారు. ఈ సందర్భంగా కేదాసు నర్సయ్యను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,సంఘం రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్,మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం,కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ,పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి కర్నాటి సోమయ్య,సంఘం ప్రముఖులు సుంకరి రమేష్,ప్రతాపని నాగయ్య,ఎర్రంశెట్టి సోమయ్య, ముత్యాల గోవర్ధన్,ద్రాక్షపల్లి రామచందర్ రావు,సంగం శ్రీనివాసరావు,ఆకుల సురేష్, లింగాల పద్మారావు, బొగ్గారపు మల్లేశ్వరరావు,గోగం సురేష్ కుమార్,కోనేటి నారాయణ తదితరులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు నర్సయ్యకు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పి,థాయ్ ల్యాండ్ ప్రయాణం శుభప్రదం కావాలని, బంగారు పతకాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

## మణుగూరులో వైఎస్సార్‌కు ఘన నివాళి



**మణుగూరు సెప్టెంబర్ 2 (నినాదం):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం రైతుల పాలిటి పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మణుగూరులో రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతిని పురస్కరించుకుని వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ జిల్లానాయకులు గురుజాల గోపి మాట్లాడుతూ... దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల పెన్నిధిగా రైతుల ఆశాజ్యోతి గా ఇచ్చిన మాటకి కట్టుబడి మడమ తిప్పని నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని ఆయన అభివర్ణించారు. పేదల గుండెచప్పుడు గుర్తించిన మహోన్నత నాయకుడు అనారోగ్యంతో బాధపడుతున్న పేదలను ఆదుకునేందుకు ఆరోగ్యశ్రీ 102 రైతు బాంధవుడుగా పేరున వైయస్సార్ లేని లోటు కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ మర్చిపోదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి రాష్ట్రంలో మచ్చలేని నాయకుడుగా దమ్ము ధైర్యం ఉన్న నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ పేదల ఆశాజ్యోతి గా వెలిగిపోతున్నాయని ఆయన అన్నారు. అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో రైతు బాంధవుడుగా పేరు తెచ్చుకొని రైతు రుణమాఫీ చేయడంలో దేశంలో అగ్రగామిగా నిలిచిన వైయస్సార్ పథకాలే నేటి ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, సీనియర్ మహిళా నాయకులు ఎండి షబానా, కోరి శ్యామల, ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, రెడ్డబోయిన రేణుక, కన్నార్పు వసంత, దేరంగుల సుజాత, దూకి నేను సౌజన్య, నాంపల్లి రమణ, కన్నారపు శైలజ, బానిస పార్వతి, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి నూరుద్దీన్, ఎండి షరీఫ్, పింగళి మాధవరెడ్డి చారి తదితరులు పాల్గొన్నారు.

## మహానేతకు ఘన నివాళి

**పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



**ఖమ్మం, సెప్టెంబర్ 02 (నినాదం):** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి, ప్రజా హృదయ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాలు కామేపల్లి మండలం పండితాపురంలో మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా బస్టాండ్ లో ప్రతిష్టించబడిన వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలించిన కాలమును స్వర్ణ యుగము లాగా పరిపాలించారు. ఆ మహానుభావుడు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ 108 పథకం వలన ఎంతోమంది జీవితాలు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకం వలన కొన్ని లక్షల మంది పేద విద్యార్థులు ఇప్పటివరకు ఇంజనీరింగ్, డాక్టర్లు కాగలిగారు. నాడు కిలో బియ్యం రూపాయి పథకం ప్రవేశపెట్టి పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. చిరస్మరణీయంగా నిలిచిపోయిన ఆ పథకాలు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని మల్లి బాబు యాదవ్ తెలిపారు. సెప్టెంబర్ 2, 2009 మంగళవారం నాడు అంటే ఇదే రోజున ప్రజా కార్యక్రమాల కొరకు రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరినప్పుడు జరిగిన దుర్ఘటనలో మరణించినప్పుడు ఈ దేశంలో ఎవరికీ లేని విధంగా కొన్ని లక్షల మంది అన్నం తినకుండా, ఆర్తితో బాధతో తమ దగ్గర కుటుంబ సభ్యులు చనిపోతే ఎలా వేదనపడ్డారో, అలా బాధపడ్డారని, కొన్ని లక్షల కుటుంబాలలో ఈనాటికి ఆ మహానుభావుని చిత్రపటాలను పెట్టుకొని ఉన్నవాళ్లు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం పేదల కోసం పాటుపడిన ఆ మహానుభావుని ఆదర్శంగా తీసుకొని రాజకీయ నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవడానికి ప్రయత్నం చేయాలని, వారి ఆశయాలను సాధించుకోవడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు,శీలం పుల్లయ్య,, దొడ్డ శ్రీను, జక్కంపూడి వెంకటేశ్వర్లు జక్కంపూడి కోటయ్య, కాంపాటి రామ్మూర్తి సురభి మంగయ్య, నాగండ్ల జగ్గయ్య, జొన్నలగడ్డ వెంకటాచారి,సాయి తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ సేవలను స్మరించిన కాంగ్రెస్ నేతలు



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 02 (నినాదం):** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్థంతి సందర్భంగా మంగళవారం జూలూరుపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి

**రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 02(నినాదం):** జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్దిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో నిర్మాణంలో ఉన్న కె. ఉమ, సిహెచ్. సునీత,ఆండాలమ్మ, అలాగే ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్దిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్దిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లలో అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్‌గా తక్కువ రేట్‌లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌజింగ్ ఎండి పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివోలు రామచందర్, శ్రీదేవి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు బండి జగదీశ్ పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండమైతది

**తెలంగాణ తెచ్చిన వ్యక్తిపై సీబీఐ విచారణనా..**

**బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కేందుకు కాంగ్రెస్, బీజేపీ ములాఖత్**

**ఖమ్మం జడ్పీ సెంటర్‌లో రాస్తారోకోలో బిఆర్ఎస్ నాయకులు**



**ఖమ్మం, సెప్టెంబర్ 02(నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు నిరసనగా నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు జడ్పీ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది అని బీడువారిన భూములకు నీళ్లిచ్చింది కాళేశ్వరం ప్రాజెక్టు అని పేర్కొన్నారు.కాళేశ్వర ప్రాజెక్టు అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్‌లు, 203 కిలో మీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 141 టీఎంసీల స్టోరేజీ, 530 మీటర్లకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల నీటి ఉపయోగం అని అన్నారు. ఇంత పెద్ద కాళేశ్వర ప్రాజెక్టులో కేవలం ఒక బ్యారేజీలోని 100 పిల్లర్లలో 3 పిల్లర్లు కుంగాయని కాంగ్రెస్ పార్టీ రాద్ధాంతం చేస్తున్నారు అని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కేందుకు కాంగ్రెస్, బీజేపీ ములాఖత్ అయ్యాయి అని అన్నారు.కమిషన్ల పేరుతో ఎంక్వైరీలతో కాలయాపన చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసే ప్రయత్నాలను తప్పకుండా ప్రజాక్షేత్రంలో ఎండగడుతాం అని వారు అన్నారు.6 గ్యారంటీలు, 420 హామీల అమలు మరిచి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు, అన్ని వర్గాలకు అన్యాయం చేస్తోంది అని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మక్బూల్, ఆర్జెసి కృష్ణ, బి రెడ్డి నాగచంద్ర రెడ్డి, బత్తుల మురళి, పసుమర్తి రామ్మోహన్, జ్యోతి రెడ్డి, పల్లా రోజ్ లీన,కురాకుల వలరాజు,మాటేటి నాగేశ్వరావు,దేవభక్తిని కిషోర్, డోకుపర్తి సుబ్బారావు,తాజుద్దీన్, రుద్ర గాని ఉపేందర్, శంషుద్దీన్ షకీన, ఉస్మాన్,సాయి,రాజేష్,షానవాజ్, మాధవి, శైలజ,షేక్ యాకూబ్,అశోక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 02 (నినాదం):** హైదరాబాద్‌లోని తెలంగాణ హై కోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ హాల్ లో బుధవారం అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి న్యాయవాదుల సమావేశం నిర్వహించనున్నారు. దానికి సంబంధించిన నో ఎలక్షన్స్ నో జస్టిస్ అనే గోడ పత్రిక ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ న్యాయవాద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ఆదేశాను సారం మంగళవారం కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్దన్ ఆధ్వర్యంలో ఖమ్మం కోర్ట్ ఆవరణలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు మరి కొంతమంది న్యాయవాదులతో కలిసి గోడ పత్రిక ను ఆవిష్కరించారు. దీని ముఖ్య ఉద్దేశం తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం న్యాయవాదులపై దాడులను అరికట్టాలని, అడ్వకేట్స్ రక్షణ చట్టంకు చేయవలసిన ఆవశ్యకత, జూనియర్ న్యాయవాదుల సంక్షేమం మరియు బార్ అసోియేన్ల ఐక్యత అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని కోరుతూ బుధవారం హైకోర్టులో తలపెట్టిన సమావేశంకు ఖమ్మం న్యాయవాదులు హాజరై విజయవంతం చేయాలనీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమం లో , మాజీ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ చంద్రశేఖర్ గుప్తా, జాయింట్ కన్వీనర్ కె .వి .వి లక్ష్మి, ఆవుల అనురాధ, న్యాయవాదులు మోజెస్ క్రిస్టఫర్, విప్లవ కుమార్, తౌఫిక్, హేమంత్, కరాటే రాము, శేఖర్ రాజు, ఎక్కిరాల రాంబాబు, మద్దెల వెంకటేశ్వర్లు, కొల్లి నాగేశ్వరరావు, అద్దంకి మధు , ప్రవీణ్ , రాము, ఎరుపుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసుల్లో నిలిచిపోయిన నేత వైఎస్సార్

**ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నినాదం):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజాహృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా క్యాంపు కార్యాలయం లో అయన చిత్రపటానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రజల మనసుల్లో నిలిచిపోయిన నేత అని పేర్కొన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ వంటి పథకాలు ఇప్పటికీ ప్రజల హృదయాలలో సజీవంగా ఉన్నాయని గుర్తు చేశారు.నిజామాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజ్, తెలంగాణ యూనివర్సిటీ, బాసర ఐఐఐటి, సాగునీటి పథకాలు, గుత్ప-అలీసాగర్ ఎత్తిపోతల ద్వారా 90 వేల ఎకరాలకు నీరు అందించడం వైఎస్సార్ కృషి ఫలితమని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షాన నిలిచి, పంట రుణమాఫీ, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని భూపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీసీసీ డెలిగేట్ ధర్మగౌడ్, కాంగ్రెస్ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, యూత్ నాయకుడు ఉమ్మాజీ నరేష్, ఏఎంసీ డైరెక్టర్లు నరేందర్, రాజలింగం, గంగారెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రన్న, వాసు బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి వినతి**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నినాదం):** నిజామాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ప్రకటించి ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్‌కు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా నిజామాబాద్ జిల్లాలో వరి, మొక్కజొన్న, సోయా, పత్తి, కూరగాయలు, తదితర పంటలు దెబ్బ తిన్నాయన్నారు. జరిగిన పంట నష్టాన్ని అధికార యంత్రాంగం వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే జరిపి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగు నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ కు విజ్ఞప్తి చేయగా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తానని హామీని ఇచ్చినట్లు తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ ఐఎంబిఏ కోర్సును రెగ్యులర్ చేయాలి




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నినాదం) :** అత్యధిక శాతం పేద విద్యార్థులు చదువుకునే తెలంగాణ యూనివర్సిటీ లో ఐఎంబిఏ కోర్సును సెల్ఫ్ ఫైనాన్స్ గా మార్చటం సరైంది కాదని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ లో మెజారిటీ పేద విద్యార్థులు చదువుకుంటారని , రెంగులర్ కోర్సును సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుగా మార్చటం అంటేనే విద్యార్థులకు అదనపు ఆర్థిక భారం వేస్తూ అడ్మిషన్స్ తగ్గిపోయేలా చేసి కోర్సును ఎత్తివేసే కుట్ర అని విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ట్యూషన్ ఫీజును పూర్తి స్థాయిలో ఇవ్వదని అన్నారు. విద్యార్థులకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై ప్రభుత్వ యూనివర్సిటీ అధికారుల తీరు సరైంది కాదన్నారు. విద్యార్థులకు సకాలంలో ట్యూషన్ ఫీజు, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, పి జి ఇంటిగ్రేటెడ్ విద్యారులకు నెలకు 3000 రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ తే. యూ నాయకులు ప్రిన్స్,దేవిక, గౌతం రాజ్, బిందు, భారత్, అక్షయ్, తదితదిరులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

**టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**



**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 2 (నినాదం):** ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని, ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రిడేషన్లు ఇవ్వాలని, అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ,చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, నాయకులు సంతోష్, పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, అప్పారావు, ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ, గోవిందు, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్ , వెంకటరెడ్డి , ప్రభాకర్ రెడ్డి,రోజా, పెంటి వెంకటేశ్వర్లు, కుమార్, ఉపేందర్, ఎస్ డి యాదగిరి, శ్రీధర్, నున్న నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు




**వైరా, సెప్టెంబర్ 2 (నినాదం):** వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు అధ్యక్షతన రింగు రోడ్డు సెంటర్లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డినీ ప్రజాజీవితంలో ఆయన చేసిన ప్రజా సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, బోళ్ళ గంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పమ్మి అశోక్, పల్లపు కొండలు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, పాలేటి నరసింహారావు, దర్నా రాజశేఖర్, ఆది ఆనందరావు, పోటు మధు, ఐవీ నాగేశ్వరరావు,పణితి సైదులు, కొల్లి రమేష్, తేళ్ళూరి వీరయ్య, మొహమ్మద్ అన్వర్, కన్నెగంటి నగేష్, ఏదునూరి శ్రీను(బుజ్జి), దురిశెట్టి నరసింహారావు, కర్నాటి హనుమంతరావు, నార్వనేని అశోక్, పాసంగులపాటి రవి, చింతనిప్పు ప్రసాద్, సరిపూడి కోటేశ్వరరావు, సపావత్ లక్ష్మణ్, బండారు తిరుపతిరావు, ఏదునూరి కోటయ్య, నడిపి, ఇనపనూరి వెంకట్, తేజావత్ నాగేశ్వరావు, మోదుగు వెంకట్, బుడిగి వెంకన్న, ముత్యాల కోటి, మోర్ శ్రీకాంత్, గాసందుల దుర్గయ్య, దంతాల నరేష్, తదితర పాల్గొన్నారు.


# రాష్ట్రంలో డిమాండ్‌ను మించి ఎరువులు

**రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు**

**ఇ-క్రాప్ ద్వారా పంటల సాగు వివరాలు నమోదు**

**ఉల్లి నిల్వలను పూర్తిగా కొనుగోలు చేయాలి**

**అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు**



**అమరావతి, సెప్టెంబర్ 2 (నినాదం) :** రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలి పోకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై సవిరీక్ష నిర్వహించారు. ఇ-క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేర ఏ పంటలు సాగు అవుతున్నాయి. ఎరువుల వినియోగం ఎంత జరుగుతుందన్న లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 2.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని.. వాస్తవ డిమాండ్ కంటే అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. గతంతో పోలిస్తే ఈసారి 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినట్టు- తెలిపారు. ఇక డిఏపి 51,700 మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని.. గత ఏడాదితో పోలిస్తే 16 వేల మెట్రిక్ టన్నులు ఇది అదనమని అధికారులు సీఎంకు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా ప్రస్తుత ఏడాదిలో 2.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని వివరించారు. గతంతో పోలిస్తే 1.20 లక్షల మెట్రిక్ టన్నులు ఇది అదనమని తెలియచేశారు.దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం కూడా లెక్కించాలని అన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 11 ఉద్యాన పంటలకు సంబంధించి సాగు వ్యయానికి తగినట్టే ఆయా పంటలకు కనీస ధర వచ్చేలా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోవడానికి వీల్లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. మరోవైపు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన బోరర్ తెగులు పై తక్షణమే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని...దానిని తక్షణం తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇతర ప్రాంతాలకు తెగులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. అలాగే తొలగించిన పంటకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్ల పాటు- ట్రాప్ లను ఏర్పాటు- చేసి నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. మరోవైపు ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిందిగా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ఉల్లిని స్థానికంగా కమ్యూనిటీ హాళ్లను తీసుకుని ఆరబెట్టాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకూ హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి రూ.54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని .. మరో రూ.59 కోట్లు- చెల్లించాల్సి ఉందని తెలిపారు. అలాగే ఈ సవిరీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

**నదుల అనుసంధానంతో రవాణా సులభతరం**

**రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల అభివృద్ధి**

**బల్క్ నుంచి కంటైనర్ కార్గోగా మారాలి**

**పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ప్రధానంగా దృష్టి**

**ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 2 (నినాదం) :** ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నానని, గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు- చేసిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశంలోని వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఏపీ మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లింగ్ మౌలిక సదుపాయాల కల్పన, రోడ్- రైలు కనెక్టివిటీలపై సమావేశంలో చర్చించారు. పోర్టుల పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాలు, హింటర్ ల్యాండ్ కనెక్టివిటి, కార్గో రవాణా అంశాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల ఆధునీకరణ, కోల్డ్ చైన్ సదుపాయాలు, షిప్ బిల్డింగ్ మరమ్మతులు, ఎయిర్ కార్గో కనెక్టివిటీ- అంశాలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. మారిటైమ్ లాజిస్టిక్స్‌లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలు, ఏపీలో ఉన్న అవకాశాలు, పెట్టుబడుల గురించి సమావేశంలో ఆయన వివరించారు. ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్శిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ త్వరలో ఏర్పాటు- చేస్తామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తామన్నారు. జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం వాటా 3 శాతానికి పెంచుకునే అవకాశం ఉందన్నారు. పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ఇప్పుడు ప్రధానంగా దృష్టి పెట్టామన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ త్వరలోనే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. విశాఖ పోర్టు ద్వారా ఇనుప ఖనిజాన్ని తెచ్చుకుంటారు. దానికి అనుబంధంగా టౌన్ షిప్, ఇతర ఆర్థిక కార్యకలాపాలు చేపట్టనున్నట్లు- చెప్పారు. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం కాకినాడ సెజ్ వంటి ప్రాంతాల్లో మొత్తంగా 10 వేల ఎకరాల భూమి ఈ అవసరాల కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 90 శాతం కార్గో అంతా బల్క్‌లోనే ఉందని, త్వరలో కంటైనర్ కార్గోగా మారాలని చెప్పారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, రిపైర్లు, కం-టైనర్లు, షిప్ రీసైక్లింగ్ పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. డిజిటల్ లాజిస్టిక్స్, కార్గో ట్రాకింగ్ వంటి సాంకేతికతలు రావాలి, పోర్టులు గ్రీన్ హబ్స్‌గా మారాలని చెప్పారు. ఏపీలో రైల్ లింక్డ్ టెర్మినళ్లు ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉందన్నారు. లాజిస్టిక్స్ కార్పోరేషన్‌ను కూడా ప్రత్యేకంగా ఏపీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. లాజిస్టిక్స్ పార్కులు, పోర్టులు, అంతర్గత జలరవాణా మార్గాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈస్ట్ కోస్ట్‌లో ఏపీనే అగ్రస్థానంలో ఉందని, దీన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు పాలసీ రూపొందిస్తామని అన్నారు. దీనికి 15-20 మందితో కూడిన సలహా బోర్డును ఏర్పాటు- చేస్తామన్నారు. విశాఖ త్వరలోనే టెక్నాలజీ హబ్ ఆఫ్ ఇండియాగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున డేటా సెంటర్లు ఇక్కడికి వస్తాయని, సీ కేబుల్ ద్వారా ఇతర ప్రపంచం కూడా విశాఖతో అనుసంధానం అవుతుందన్నారు. ప్రపంచ ప్రమాణాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ మారుతుందని అన్నారు. దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి. రోడ్ల అనుసంధానం జరిగినట్లు- నదులను కూడా కలపాలి. ఇవాళ ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా అనేక చర్యలు చేపట్టాం. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ పరిధి రోజు రోజుకూ పెరుగుతోంది. డ్రోన్లు, రోబోటిక్స్, ఐవోటీ-, సెన్సార్స్‌ను వాడుకుంటు-న్నాం. ప్రతిరంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఆంట్రపెన్యూర్.. అనేది నా లక్ష్యం అన్నారు. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఏపీకి 1,053 కి.మీ తీరప్రాంతం ఉంది. ఇది మనకు పెద్ద ఆస్తి. ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరకులు పంపిణీ చేయవచ్చు. రైలు కనెక్టవిటీ-లో ఏపీ చాలా అనుకూలంగా ఉంది. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్‌కోస్ట్‌లో మనదే అగ్రస్థానం కావాలి. ఇప్పటికే మనకు 6 పోర్టులున్నాయి.. మరికొన్ని పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు.సమావేశంలో మంత్రులు బీసీ జనార్థన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, మారి-టైమ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# తమ్మిలేరు వరద ప్రాంతాల్లో కలెక్టర్ పరిశీలన

**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు హెచ్చరిక**

**గట్టు పటిష్టతపై అధికారులతో ఆరా**

**ఏలూరు, సెప్టెంబర్ 2 (నినాదం) :** తమ్మిలేరు వరద దృష్ట్యా ఏలూరు రూరల్ ,అర్బన్ ప్రాంతంలోని లోతట్టు- ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ లు ఇతర సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. నగరంలోని తమ్మిలేరు నదీపరివాహక ప్రాంతమైన శనివారపుపేట కాజ్ వే, బాలయోగి వంతెన, తంగెళ్ళమూడి. వంతెన తదితర ప్రాంతాల్లో పర్యటించారు. తమ్మిలేరు వరద మూలంగా సంబంధిత పరివాహక ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు, తమ్మిలేరు వెంట ఉన్న గట్ల పటిష్టతను గురించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను వారు ప్రత్యక్షంగా తెలుసుకొనీ అధికారులకు పలు ఆదేశాలు సూచనలను జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఇటీ-వల కురిసిన భారీ వర్షాల కారణంగా తమ్మిలేరు, ఎర్రకాల్వ, గోదావరి తీర ప్రాంతాలకు, కొల్లేరు వరద ప్రభావానికి గురయ్యాయని, వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎటు-వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో గత మూడు రోజుల నుండి 89 మిల్లీమీటర్ల వర్షం కారణంగా నాగిరెడ్డిగూడెం వద్ద నీటిని విడుదల చేయడంతో తమ్మిలేరు పొంగి ప్రవహిస్తున్నదన్నారు. జిల్లాలో తమ్మిలేరు వరద కారణంగా చింతలపూడి, లింగపాలెం,పెదవేగి, చాట్రాయి, ముసునూరు మండలాలలోని గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఎర్రకాల్వ వరద కారణంగా జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం లో వరద పరిస్థితులు ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాలలో లైఫ్ జాకెట్లు-, రోప్ లు వంటివి సిద్ధం చేయడం జరిగిందని, ప్రజలెవ్వరూ వరద ఉధృతి పరిస్థితులకు వద్దకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొల్లేరు లంక గ్రామాలలో బోట్లలో ప్రయాణించవద్దని, ఈ విషయాన్నీ ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు టాంటాం ద్వారా తెలియజేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటి మట్టం రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరి, తగ్గుముఖం పట్టి, ప్రస్తుతం 41 అడుగుల వద్ద ఉందన్నారు. గోదావరి వరద ముంపు ప్రాంతంలోని ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, పాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో వరద పరిస్థితులు తగ్గుముఖం పెట్టేవరకు ప్రజలు, అధికారులు అప్రమత్తంతో ఉండాలని కలెక్టర్ చెప్పారు. గతం లాగా వరద వస్తే అందుకు తగిన విధంగా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు- సిద్ధం చేసుకోవాలన్నారు. గట్ల పటిష్టతను పరిశీలించి బలహీనమైన చోట్ల అవసరమైన ఇసుక బస్తాలు, తదితర సామాగ్రితో పటిష్టం చేయాలన్నారు. అత్యవసర పరిస్థితిలో ఎక్కడైనా వరద ప్రవాహానికి గండి కొట్టవలసిన పరిస్థితి ఉంటే అందుకు అవసరమైన ప్రో-ల÷కె-నర్ ముందుగానే అందుబాటు- లోకి తెచ్చుకోవాలని, ముంపు ప్రమాదం ఏర్పడే వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. .అదేవిధంగా ఆటో ద్వారా మైక్ ద్వారా కూడా సమాచారం ముందుగానే తెలియజేయాలన్నారు. గతంలో తమ్మిలేరు వరదలను దృష్టిలో పెట్టు-కొని చర్యలు చేపట్టాలని తెలిపారు. తమ్మిలేరు రిజర్వాయర్ లో నీటిసామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తమ్మిలేరు కాలువకు సంబంధించి ఏలూరులో నాలుగు పాయింట్లు- వద్ద సంబంధిత అధికారులు 24 గంటలు పర్యవేక్షణలో ఉండి, ప్రజలెవ్వరూ వరదనీటిలో దాటకుండా చూడాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయడానికి ముందుగానే హెచ్చరికలను జారీచేయవల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఇరిగేషన్ ఇంజనీర్లు తో పాటు- నగరపాలక సంస్థ ఇంజనీర్లను ఆయా 4 పాయింట్లు- లో సిబ్బందిని పర్యవేక్షణకు ఉంచాలన్నారు. సంబంధిత అధికారులు పేర్లు,ఫోన్ నెంబర్ల తో సహా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. వరద ప్రభావం దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ కెపిఎస్ కిషోర్ మాట్లాడుతూ నాగిరెడ్డి గూడెం వద్ద తమ్మిలేరు వరద నీటి విడుదల ఎపటికప్పుడు రెవెన్యూ పోలీసు అధికారులతో పాటు- ప్రజలకు సమాచారం ఇవ్వాలన్నారు. అదే సమయంలో ఆటో ద్వారా మైక్ లో వరద ప్రమాద హెచ్చరికలను ఆయా ప్రాంత వాసులకు తెలిజేయాలన్నారు. తమ్మిలేరు వరదకు సంబంధించి గతంలో సంభవించిన వరదలు, నీటి ప్రవాహాన్ని నిరోధించేందుకు గండ్లు ఏ ప్రాంతంలో చేసింది తదితర వివరాలను ఆయన ఆరా తీశారు.వీరి వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డిఎస్పీ శ్రవణకుమార్,ఇరిగేషన్ ఎస్ఈ సి హెచ్ దేవప్రకాష్,,నగరపాలక సంస్థ కమిషనరు భానుప్రతాప్, ఏలూరు తహశీల్దారు గాయత్రి తదితరులున్నారు.

# రోడ్డెక్కిన గ్రీన్‌ఫీల్డ్ భూ నిర్వాసితులు

**పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్లు నిర్మిం**

**రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

**చింతలపూడి,సెప్టెంబర్ 2 (నినాదం) :** గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ-, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేచర్ల వద్ద రైతులు రోడ్డెక్కారు. భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించకపోవడం దారుణమని విమర్శించారు. రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గాలు లేక, తమ పంటలు తెచ్చుకునే అవకాశం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక చోట్ల అండర్ పాస్ లు తగినంత ఎత్తు, వెడల్పు తో నిర్మాణం చేయకపోవడంతో గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వలన ప్రతి గ్రామం పరిధిలో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అథారిటీ- అధికారులు, రెవిన్యూ అధికారులు, భూ సేకరణ అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాల వారీగా రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పి.పాండు రంగారావు, సిఐటియు జిల్లా నాయకులు ఆర్.వీ.ఎస్ నారాయణ తదితరులు మాట్లాడుతూ రేచర్ల ఎగ్జిట్ వద్ద రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గం లేదన్నారు. సర్వీస్ రోడ్ ఏర్పాటు- చేస్తామని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. భూసేకరణలో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. రేచర్ల నుండి లింగగూడెం వరకు ఉన్న అన్ని గ్రామాల పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే వలన అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం చేయాలని కోరారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు కొనకళ్ళ రాఘవరావు, ఉప్పల శ్రీనివాసరావు, ఆది జగన్, ఆది ధర్మారావు, కెక్కిరాల ఉపేంద్ర, బులుసు సతీష్,హరికృష్ణ, చీకటి సర్వేశ్వరరావు,పర్వతనేని మురళీ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేసిన వినతి పత్రం మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు హైవే అథారిటీ- అధికారులు, రెవిన్యూ అధికారులు, కేఎంవీఎల్ రోడ్డు నిర్మాణ సంస్థ మేనేజర్ తదితరులు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వలన రైతులకు,ప్రజలకు వస్తున్న సమస్యలను పరిశీలించారు. రైతులు సమస్యలు ఏకరువు పెట్టారు. మా సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారంటూ నిలదీశారు. ఈలోపుగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అక్కడకు చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు.

# అడుగడుగునా సామాన్యుడి పక్షం

**పవన్‌కు బాబు, తనయుల శుభాకాంక్షలు**

**అమరావతి, సెప్టెంబర్ 2 (నినాదం) :** జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పవన్‌ది అడుగడుగునా సామాన్యుడి పక్షం.. అణువణువునా సామాజిక స్పృహ.. మాటల్లో పదును.. చేతల్లో చేవ.. మాటకు కట్టుబడే తత్వం.. జన సైన్యానికి ధైర్యం.. రాజకీయాల్లో విలువలకు పట్టం.. అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానులు, కార్యకర్తలు, ప్రజల దీవెనతో నిండు నూరేళ్లు వర్థిల్లాలి.. మరెన్నో విజయ శిఖరాలను అందుకోవాలి.పాలనలో, రాష్ట్రాభివృద్ధిలో మీ సహకారం మరువలేనిదని అన్నారు. వెండితెరపై అభిమానులను పవన్ కల్యాణ్ పవర్ స్టార్‌గా అలరించారని మంత్రి లోకేశ్ అన్నారు. జనహితమే అభిమతంగా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన పీపుల్ స్టార్‌గా ఎదిగారని కొనియాడారు. ప్రజల కోసం తగ్గుతారు.. ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు నెగ్గి తీరుతారని ప్రశంసించారు. సొంత తమ్ముడి కంటే ఎక్కువగా తనను పవన్ అభిమానిస్తారన్నారు. అండగా నిలుస్తున్న పవనన్నకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అని లోకేశ్ పేర్కొన్నారు

# అమరావతిలో కీలక నిర్మాణాలు త్వరగా పూర్తి

**నగరం ఆకర్షణీయంగా కనిపించేలా నిర్మాణాలు**

**52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో చంద్రబాబు**



**అమరావతి, సెప్టెంబర్ 2 (నినాదం)** :రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు- , స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ- , రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ- కూడా అమరావతిలో ఏర్పాటు- కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు- చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్దంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు- అధికారులు సీఎంకు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు- రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు- అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ- విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రముఖ హోటళ్లకు భూములు కేటాయించామని.. వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని... అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటు-గా ఉండాలని సూచిస్తూ... ముందు కొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ఎ÷-లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ పక్రియ చేపట్టనున్నట్టు- అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి... వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా పక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాలు కాపాడుతాం

**పామాయిల్ ధరల విషయంలో నష్టపోకుండా చూస్తాం**

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు కేంద్ర మంత్రి లేఖ**



**ఏలూరు, సెప్టెంబర్ 2 (నినాదం) :** క్రూడ్ పామ్ ఆయిల్ ధరల విషయంలో ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుంటామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై కస్టమ్ డ్యూటీ తగ్గించకుండా కొనసాగించాలని, ఆయిల్ పామ్ సాగు మరియు రైతులకు సరైన ధరలు లభించేలా చూడాలని కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ ఏలూరు ఎంపీకి కేంద్ర మంత్రి లేఖ రాశారు. ఈసందర్భంగా లేఖలో ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వంపై కేంద్ర మంత్రి ప్రశంసలు కురిపించారు. దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో 2.58 లక్షల హెక్టార్లలో పామ్ ఆయిల్ సాగు జరుగుతోందనీ, ఇది దేశీయంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచి, స్వావలంబన సాధించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి దోహదం చేస్తుందని కేంద్ర మంత్రి అభినందించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యత ఇస్తోందని, ఈ ప్రోగ్రాం కింద విత్తనాలు, నాణ్యమైన మొక్కలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్రాసెసింగ్ యూనిట్లు మొదలైన వాటిని అందించి ప్రోత్సహిస్తోందన్నారు. ఈ మిషన్ కింద ఇప్పటివరకు ఆంధప్రదేశ్‌లో 73,794 హెక్టార్లు మాత్రమే కవరయ్యాయని, కానీ కేంద్ర ప్రభుత్వ లక్ష్యం 1.12 లక్షల హెక్టార్లని, కాబట్టి ఇంకా విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.

# వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

**ఏపీ వ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ**

**పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 2 (నినాదం)** :వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- విశాఖ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తులో బలమైన రుతుపవనాల ద్రోణి కొనసాగుతోంది. దీంతో ఏపీ వ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఉత్తర కోస్తాలో ఒకటెండు చోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ప్రభావం సుమారు రెండు రోజుల పాటు- కొనసాగుతుందని పేర్కొంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మంగళవారం విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం ఉందని చెప్పింది. బుధవారం అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వానలు పడొచ్చని తెలిపింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో శుక్రవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. సోమవారం విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి తదితర జిల్లాల్లో వానలు పడ్డాయి. అత్యధికంగా సాయంత్రం 5 గంటల వరకు విజయనగరం జిల్లా గుర్లలో 76.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇదిలావుంటే జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. దీంతో ఒక గేటు- మూసివేసి ప్రస్తుతం 9 గేట్ల ద్వారా నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులోకి 2,93,723 క్యూసెక్కులు చేరుతుండగా.. 3,34,628 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.70 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థం 215.80 టీ-ఎంసీలు కాగా ప్రస్తుతం 197.46 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఏలూరు జిల్లా చింతలపూడి మండల పరిధిలోని తమ్మిలేరు జలాశయానికి భారీగా వరద చేరుతోంది. దీంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. 5,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో తమ్మిలేరులో వరద ప్రవాహం పెరిగింది. ఏలూరు మధ్యలో నుంచి ప్రవహిస్తున్న తమ్మిలేరు.. శనివారపుపేట కాజ్‌వేను ముంచెత్తడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.



# షాంఘై సదస్సులో దౌత్య విజయం !

**సంపాదకీయం**

షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్థితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడిరది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్డావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్నీ ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్ష్యంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు– పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది.ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చూనిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు.ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్ఫాం, ట్రాన్షఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది. మిగతా దేశాలు కలిసి నడిస్తే నీ పెత్తనం సాగదన్న హెచ్చరికను తెలిపారు. అందుకే ట్రంప్ వ్యతిరేకులు దీనిని అప్పుడే ప్రస్తావిస్తూ రావడం గమనార్హం.

## ఉత్తరాదిలో వర్ష బీభత్సం.. మళ్లీ పెరిగిన వరదలు

న్యూఢిల్లీ, నినాదం:

ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. యమునా ఉధృతితో ఢల్లీ నగరం నీట మునిగింది. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరుతోంది. దిల్లీలోని యమునా నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతిచెందారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సిమ్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి తండ్రీ, కుమార్తె సహా ఐదుగురు మరణించారు. ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్ గౌరీకుండ్ మధ్య ఉన్న కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతిచెందారు. ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఈ నెల 3 వరకు కేదార్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఉత్తరకాశీ జిల్లాలోని కమ్లా నదితో పాటు, దేహ్రాదూన్‌లోని శాలినీ నది, తెహ్రీ జిల్లాలోని అగ్లర్ నది, రుదప్రయాగ్‌లోని అలకనందా, మందాకిని నదులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌ల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. లూథియానాలో అత్యధికంగా 216.70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పఠాన్‌కోట్, గుర్‌దాస్‌పుర్, ఫాజిల్కా, కపూర్థలా, తరన్‌తరన్, ఫిరోజ్‌పుర్, హోశియార్‌పుర్, అమృత్‌సర్ జిల్లాల్లోని పలు గ్రామాలు నీట మునిగాయి. ఈ ఆరు జిల్లాల్లో మంగళవారం వరకూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. పంజాబ్‌లో వర్షాల కారణంగా పలు రైళ్లు రద్దయ్యాయి. రాష్ట్రంలోని 793 రోడ్లను మూసి వేశారు. ఈ నెల 3వరకు అన్ని విద్యాసంస్థలను మూసివేయాలని పంజాబ్ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు ఇచ్చింది. రాజస్థాన్ రాజధాని జైపుర్‌తో సహా పలు ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. రాష్ట్రంలో పిడుగుపాటుకు ఇద్దరు మృతిచెందారు. ఒకరు నదీ ప్రవాహంలో కొట్టుకుపోయారు. జమ్మూ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో వరదల్లో చిక్కుకొన్న 5 వేల మందిని, 300 మంది పారామిలటరీ దళాల సిబ్బందిని రక్షించామని సైన్యం తెలిపింది. పంజాబ్‌లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర గవర్నర్ గులాబ్ చంద్ కటారియాతో పాటు– ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో సమీక్షించారు. వరదల్లో నష్టపోయిన పంజాబ్, జమ్మూకశ్మీర్‌లను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీఇచ్చారు.

# సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

**సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు**

**పరోక్షంగా అమెరికాసుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**

**సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ**




**న్యూఢిల్లీ, నినాదం:**

ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు
చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు– ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ– పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదన్నారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్–ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32–బిట్ ప్రాసెసర్‌తోపాటు– 4 –టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. వాహక నౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పని చేసేలా దీనిని రూపొందించినట్లు– తెలిపారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు– తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్–జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సులో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

### షాంఘైలో అరుదైన సంఘటన

**జిన్‌పింగ్ కుడిభుజం కైక్వీతో మోడీ భేటీ**

చైనా కమ్యునిస్టు పార్టీలో కఠినమైన వ్యక్తి. పేరున్న కైక్వీ ప్రధాని మోడీతో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధాని మోదీ చైనా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్వయంగా కైక్వీని రంగంలోకి దింపారు. భారత ప్రధానితో ఇరుదేశాల సంబంధాలపై చర్చించాలని సూచించారు. ప్రధాని మోదీ,కైక్వీ మధ్య దాదాపు 45 నిమిషాలపాటు సమావేశం జరగడం తింజాయన్ దౌత్యవర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. ఈసందర్భంగా ప్రధాని తన ఆలోచనలను ఆయనతో పంచుకొన్నారు. ఎందుకంటే కైక్వీకి నవ్వడమే తెలియదట. అంటే అంత సీరియస్‌గా ఉండే వ్యక్తి మోడీ చర్చలు జరపడం నిజంగా ఓ శుభపరిణామం. అతడు అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు కుడిభుజం అని చైనా కమ్యూనిస్ట్ పార్టీ వర్గాలు చెబుతుంటాయి. పార్టీలో పలు కీలక పదవులను ఆయన నిర్వహిస్తున్నారు. బీజింగ్‌లోని విదేశీ దౌత్యవేత్తలు ఆయనతో భేటీ కావడానికి ఆసక్తి చూపినా.. చాలావరకు ఆయన వాటికి దూరంగా ఉంటారు. కానీ, ఇటీవల ఎస్‌సీవోలో పాల్గొన్న ఏ దేశ నాయకుడినీ ఆయన బహిరంగంగా కలవలేదు. కానీ, మోదీ–జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీకి మాత్రం హాజరయ్యారు. ఇరుదేశాల సంబంధాలు వేగంగా సాధారణ స్థితికి చేరడానికి ఈ భేటీ– దోహదపడుతుందని నమ్ముతున్నారు. చైనాలోని భారత వ్యతిరేక వర్గాలకు ఈ భేటీ– బలమైన సంకేతాలు పంపినట్లు భావిస్తున్నారు. కైక్వీ ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్‌లో ఫస్ట్‌ర్యాంకింగ్ హోదా, పొలిట్‌బ్యూరో స్టాండిరగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. అన్నింటికీ మించి జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు. ఆయనకు చీఫ్ ఆఫ్ స్టాఫ్. మావో యుగం తర్వాత ఈ రెండు పదవులు ఏకకాలంలో చేపట్టిన వ్యక్తి ఆయనే. చైనాలోని అధికార క్రమంలో ఐదో స్థానంలో ఉన్నారు. ఫుజియాన్ ప్రావిన్స్‌కు చెందిన కై, షీ జిన్‌పింగ్ ను 1980ల్లో తొలిసారి కలిశారు. ప్రస్తుతం ర్యాంకులు ఎలాఉన్నా.. చైనా ప్రీమియర్ లి క్వియాంగ్‌తో సమానంగా ఆయన మాట చెల్లుబాటవుతుంది. పార్టీలో తెలివైన వ్యక్తిగా.. అందుబాటులో ఉండే నేతగా ఆయనకు పేరుంది. గతంలో సోషల్ మీడియాలో ఆయనకు కోటి మంది ఫాలోవర్లు ఉండేవారు. జిన్‌పింగ్ అధ్యక్ష పదవి చేపట్టాక దానిని ఆయన పక్కనపెట్టారు. దీంతోపాటు– ఆయన బయట కనిపించడం కూడా అరుదుగా మారింది. ఆ తర్వాత చాలా వేగంగా పోలిట్ బ్యూరోలోకి వెళ్లారు. జిన్‌పింగ్‌ను బహిరంగానే మావోతో పోల్చిన తొలి నాయకుడు ఆయనే. అలాంటి వ్యక్తి అనూహ్యంగా భారత ప్రధాని మోడీతో సమావేశం కావడం భవిష్యత్ బంధానికి ప్రేరణగా చెబుతున్నారు. ఇది భారత, చైనా సంబంధాలను బలోపేతం చేస్తుందని కూడా అంటున్నారు.


### మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌ల భేటీ

**వీడియో షేర్ చేసిన కాలిఫోర్నియా గవర్నర్**

శాన్‌ఫ్రాన్సిస్కో:

భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్–అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో పర్యటించడం.. ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌లతో భేటీ కావడం ఆసక్తి రేకెత్తించాయి. ఈ ముగ్గురు అధినేతలు కలిసి ఉన్న వీడియోను కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ ఎక్స్‌లో పోస్టు చేసి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు కౌంటర్ ఇచ్చారు. ఎస్‌సీవో సదస్సు నేపథ్యంలో మోదీ, జిన్‌పింగ్, పుతిన్ లు కలుసుకున్నారు. ఈక్రమంలో రష్యా అధినేత, భారత ప్రధాని చేతులు పట్టు–కొని నడుస్తూ.. జిన్‌పింగ్ వద్దకు వెళ్తున్న వీడియోను న్యూసమ్ పోస్టు చేశారు. దీనికి 'భయపడకండి.. ట్రంప్ తన గార్డ్‌లను షికాగోకు పంపుతున్నారు' అని రాసుకొచ్చారు. షికాగోలో నేరాలు, అక్రమ వలసలను అరికట్టడంలో ట్రంప్ ప్రణాళికలపై ప్రతిష్టంభన నెలకొంది. ఈక్రమంలో ట్రంప్‌ను విమర్శస్తూ.. న్యూసమ్ ఈ పోస్టు చేసినట్లు– తెలుస్తోంది. దేశంలో శాంతిభద్రతల విషయంలో ఇటీ–వల ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులోభాగంగా షికాగో, న్యూయార్క్‌లలో నేషనల్ గార్డ్స్‌ను మోహరించే యోచనలో ఉన్నట్లు– తెలిపారు. ఆయన ప్రకటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. కాగా.. అక్రమ వలసదారుల ఏరివేతే లక్ష్యంగా ఇటీ–వల లాస్‌ఏంజెలెస్‌లో ఫెడరల్ అధికారులు చేపట్టిన తనిఖీలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ట్రంప్ అక్కడికి నేషనల్ గార్డు బృందాలను తరలించారు. నాడు న్యూసమ్ దీన్ని తీవ్రంగా ఖండించారు. ఇటీవల దేశ రాజధాని వాషింగ్టన్‌లో కూడా నేషనల్ గార్డ్ బలగాలను మోహరిస్తున్నట్లు– ట్రంప్ ప్రకటించారు.

# యోగా ధ్యాన ప్రాణాయామాల్ని ప్రచారం చేస్తున్న సద్గురు జగ్గీ వాసుదేవ్



**(03 సెప్టెంబర్ "సద్గురు జగ్గీ వాసుదేవ్ జన్మదినం" సందర్భంగా)**

భారతీయ మోక్షకామి, ప్రవచన కర్త, యోగి, ఆధ్యాత్మిక సద్గురు జగ్గీ వాసుదేవ్ చొరవతో లాభాపేక్ష లేని సంస్థ "ఈషా ఫౌండేషన్"ను స్థాపించి ఇండియా, అమెరికా, యూకె, లెబనాన్, సింగపూర్, ఉగాండా, ఆస్ట్రేలియా లాంటి పలు దేశాలకు విస్తరించి యోగాతో పాటు పలు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హిందూ సమాజానికి కాకుండా అన్ని మతస్థులకు అనుకూలంగా ప్రపంచ మానవాళికి జగ్గీ వాసుదేవ్ చేస్తున్న అమూల్య సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2017లో పద్మ భూషన్ పురస్కారాన్ని పొందడం, ఐరాస సామాజిక, ఆర్థిక సంస్థకు సలహాదారుగా నియమించబడ్డారు.

**జగదీష్ వాసుదేవ్ బాల్యం :**

03 సెప్టెంబర్ 1957 రోజుల కర్నాటక రాష్ట్ర మైసూర్‌లో తెలుగు కుటుంబానికి చెందిన సుశీల–డా: వాసుదేవ్ దంపతులకు నాలుగవ, చివరి సంతానంగా జన్మించారు జగదీష్ వాసుదేవ్. తండ్రి రైల్వేశాఖలో నేత్ర వైద్యులుగా పనిచేయడం వల్ల పలు చోట్లకు బదిలీ కావడం జరిగేది. జగ్గీ అనే ముద్దు పేరుతో పిలువబడే జగదీష్ చిన్నపాటి నుంచే ప్రకృతిని ప్రేమిస్తూ, తరుచుగా అడవులను వెళ్లి ఆనందంగా గడిపేవారు. తన 11వ ఏట మల్లాడి హళ్ళి శ్రీ రాఘవేంద్ర స్వామి పరిచయంతో యోగాసనాలు నేర్చుకొని నిత్యం యోగసాధన చేస్తూ లోతైన అనుభవాలను గడించారు. పాఠశాల విద్య అనంతరం మైసూర్ యూనివర్సిటీలో బి.ఎ. ఇంగ్లీష్ పట్టా పొందారు. జగ్గీ వాసుదేవ్‌కు మోటార్లు సైకిల్‌పై షికారుకి వెళ్లడం ఇష్టంగా ఉండేది. కాలేజి చదువుల అనంతరం ఫౌల్ట్రీ, ఇటుక తయారీ, భవన నిర్మాణ రంగాల్లో లాభదాయక వ్యాపారం చేశారు.

**ఈషా యోగా సెంటర్ నిర్వహణ:**

తన 25వ ఏట మధ్యాహ్నం మోటార్లు సైకిల్‌పై చాముండి కొండపైకి వెళ్ళి ఒక రాయిపై కూర్చొని నాలుగున్నర గంటల పాటు అపూర్వ ఆధ్యాత్మిక అనుభవం పొంది నేను, రాయి, చెట్టు, ప్రకృతి అంతా ఒక్కటే అంటూ ఒక్కటే అనే అనుభవానికి వచ్చారు. తన వ్యాపారాన్ని మిత్రులకు అప్పగించి ఆధ్యాత్మిక అనుభవ అంతరార్థాన్ని అవగతం చేసుకోవడానికి పలు చోట్ల తిరుగుతూ ధ్యానం, యోగాలను బోధించడానికి నిశ్చయించారు. 1983లో మైసూర్‌లో ఏడుగురితో ప్రారంభమా యోగా తరగతులు క్రమంగా పలు నగరాలకు, ప్రాంతాలకు, దేశాలకు విస్తరించడం విశేషం. 1989లో కోయంబత్తూర్‌లో యోగా శిబిరం ప్రారంభించి "ఈషా యోగ సెంటర్" ప్రారంభించి ప్రాణాయామం, యోగాసనాలు, ధ్యానం బోధించడం నిత్యకృత్యం చేసుకున్నారు. 1993లో తన శిష్యుల సహాయంతో ఒక ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. 1994లో కోయంబత్తూర్‌కు 40 కిమీ దూరంలో వెళ్ళంగిరి పర్వత పాదాల చెంత 13 ఏకరాల భూమిని కొనుగోలు చేసి "ఈషా యోగా సెంటర్"ను ఏర్పాటు చేశారు.

**ఈషా ఫౌండేషన్ స్థాపన, విస్తరణ:**

'ఈషా' అనే సంస్కృతి పదానికి పాలకురాలు, యజమాని, ప్రభువు, రక్షించేది, నిరాకార దైవం, దివ్యత్వం లాంటి పలు అర్థాలు ఉన్నాయి. 1994లో ప్రారంభమైన ఈషా యోగా సెంటర్‌లో యోగా తరగతులు ప్రారంభం అయ్యాయి. 1999లో ధ్యాన లింగాన్ని ప్రతిష్ఠించడంతో ఆ ప్రాంగణాన్ని ప్రజల సందర్శనార్థం తెరువబడింది. ఏ మతానికి, విశ్వాసానికి చెందని ధ్యానలింగ యోగాలయం నేడు ధ్యానానికి మాత్రమే కేంద్రంగా నిలుస్తున్నది. ప్రవేశ ద్వారం వద్ద నిర్మించిన సర్వధర్మ స్తంభం అన్ని మతాల ఏకత్వాన్ని చాటుతూ అందరినీ ఆకర్షిస్తున్నది. సద్గురు జగ్గీ వాసుదేవ్ మతాతీత, లాభాపేక్షలేని స్వచ్ఛంద కార్యకర్తలతో నిర్వహింపబడే "ఈషా ఫౌండేషన్"ను స్థాపించారు. ఆశ్రమంలో సద్గురు యోగా తరగతులు తీసుకోవడంతో ప్రారంభమైన "ఇన్నర్ ఇంజనీరింగ్" బోధనలు నేడు విశ్వవ్యాప్తం చేయడంలో విజయవంతం అయ్యారు. వివిధ పట్టణాల్లోన కాకుండా విదేశాల్లో సహితం సత్సంగాలు నిర్వహిస్తూ, ఈషా ఫౌండేషన్ సంస్థ కేంద్రాలను ప్రారంభిస్తూ, ప్రతి ఏట మానస సరోవర్ యాత్రలను భక్తులతో పాటు నిర్వహిస్తూ ప్రజల్లో ధార్మిక భావాలను చిగిరింపజేస్తున్నారు. ఐరాస నిర్వహించే ప్రపంచ శాంతి సమావేశాల్లో పలుమార్లా ప్రసంగించారు.

**సామాజిక చైతన్య కార్యక్రమాలు:**

సామాజిక చైతన్యానికి కంకణబద్దులైన జగ్గీ వాసుదేవ్ చొరవతో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన "ప్రాజెక్ట్ గ్రీన్ హాండ్స్' అనే హరిత రక్షణ ఉద్యమానికి పూనుకొని 20 లక్షల కార్యకర్తలతో 82 లక్షల మొక్కలు నాటించగలిగారు. గ్రామీణ పునరాభువృద్ధికి ప్రజారోగ్యం, జీవన ప్రమాణాలను పెంచడానికి యోగా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్యం, సామూహిక క్రీడలు మొదలగు సామాజిక హిత కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం చేపట్టి 54,000 గ్రామాల్లో 7 కోట్ల ప్రజలకు ప్రయోజనం చేకూర్చారు. ఈషా ద్వారా గ్రామీణులకు విద్య బోధనలు కొనసాగించడానికి ఏడు పాఠశాలలు నిర్వహిస్తూ గ్రామీణ పేద యువతను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. వీరు నిర్వహించే పాఠశాలల్లో చదువుతో పాటు సంగీతం, కళలు, యోగా, వృత్తి విద్యలను కూడా సమాంతరంగా నేర్పిస్తున్నారు.

78 ఏండ్ల ఆధ్యాత్మిక సద్గురు జగ్గీ వాసుదేవ్ ఇటీవల అనారోగ్యం కారణంగా ఢిల్లీలో మెదడు శస్త్ర చికిత్సను చేయించుకున్నారు. విజయకుమారిని వివాహమాడిన సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు ఒక కూతురు రాధే ఉన్నారు. తన అర్థాంగిని 1997లో కాలం చేయడం జరిగింది. పలు అంతర్జాత విశ్వవిద్యాలయాలు, ప్రఖ్యాత సంస్థల్లో అనేక ఉపన్యాసాలు ఇచ్చిన సద్గురు జగ్గీ స్థాపించిన ఈషా ఫౌండేషన్ వేదికగా 300లకు పైగా కేంద్రాల్లో 9 మిలియన్ల వాంలంటీర్లతో యోగ, ధ్యానం, ప్రాణాయామం, ప్రజాహిత సేవా కార్యక్రమాలను నిస్వార్థంగా నిర్వహిస్తున్నారు. ఒక సాధారణ వ్యక్తి తన నాలుగు దశాబ్దాల కాలంలో అసాధారణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, విద్య బోధన, ఆర్థికాభివృద్ధి, విశ్వ శాంతి స్థాపన యజ్ఞాలను కొనసాగిస్తూ, ప్రజలను ప్రభావితం చేస్తున్న సద్గురు జగ్గీ వాసుదేవ్ నిండు నూరేళ్లు సఫల జీవితం కొనసాగించాలని కోరుకుందాం, ఆయన ఆయురారోగ్యాలకు ప్రార్థనలు చేద్దాం.



### తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ఊపిరి పోసిన

# జమలాపురం కేశవరావు

**నిజాం నిరంకుశ పాలనలో బానిసలుగా బతుకుతున్న వారి స్వేచ్ఛకోసం, తమ జీవితాన్ని త్యజించిన వారిలో 'సర్దార్ జమలాపురం కేశవరావు' ముందు వరుసలో నిలుస్తారు.. కట్టెదుట జరుగుతున్న అన్యాయాలకు చూస్తూ, సహిస్తూ ఉండలేక ప్రజల్లో ధైర్య సాహసాలను నూరి పోయడమే పక్షికి లక్ష్యంగా జీవితాంతం మందుకు సాగారు. హైదరాబాద్ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీకి జీవంపోసి, ప్రజా శ్రేయస్సు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిబద్ధత కలిగిన నేత, త్యాగశీలి సర్దార్ జమలాపురం కేశవరావు.**

సత్యాగ్రహిగా, క్విట్ ఇండియా ఉద్యమ కార్యకర్తగా, ఆంధ్ర మహాసభ నిర్మాతకుడిగా, గ్రంథాలయోద్యమ నిర్మాతగా, ఆదివాసీ, దళిత జనోద్ధారకుడిగా, పత్రిక స్థాపకుడిగా ఇలా కొన్ని ఎన్నో కార్యకలాపాలు చేపట్టి హైదరాబాద్ రాజ్య ప్రజల్లో చైతన్యాన్ని, ధైర్యాన్ని నింపిన మహోన్నతుడు కేశవరావు. అందుకే ఆయన్ను అందరూ తెలంగాణ 'సర్దార్'గా పిలుచుకుంటారు. తెలంగాణ కేసరిగా, 'దక్కన్ సర్దార్'గా బిరుదు లందుకున్న జమలాపురం కేశవరావు తనదైన శైలిలో ఉద్యమాలు నడిపి కాంగ్రెస్‌కు, తెలుగు వారి ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ఊపిరి పోశారు. దక్కన్ సర్దార్, ఉక్కు మనిషిగా ప్రజలు పిలుచుకునే కేశవరావు నిజాం సంస్థానంలో తూర్పు భాగాన ఉన్న ఖమ్మం (నాటి వరంగల్ జిల్లా)లోని ఎర్రుపాలెంలో 1908, సెప్టెంబర్ 3 న జమలాపురం వెంకట రామారావు, వెంకట నరసమ్మలకు తొలి సంతానంగా జన్మించారు. సంపన్న జమీందారీ వంశంలో పుట్టినా, నాటి దేశ రాజకీయాలు అతనిని తీవ్రంగా కలవర పరచాయి. ఎర్రుపాలెంలో ప్రాథమిక విద్య అనంతరం, హైదరా బాదులోని నిజాం కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. వందేమాతరం గీతాలాపనను నిషేధించ నందుకు నిరసనగా, కళాశాల విద్యార్థులను కూడగట్టి, నిరసనోద్యమంలో కాలూనారు. గీతాన్ని ఆలపించ నివ్వకపోతే తరగతులకు హాజరు కాబోమని పిల్పునిచ్చారు. దీంతో చివరకు నిజాం పాలకవర్గం నిషేధాన్ని ఎత్తివేయక తప్పలేదు. ఈఘటన తర్వాత కేశవరావు ఆలోచనా పరిధి మరింత విస్తృతం అయింది. నిజాం పాలనలో కొనసాగుతున్న వెట్టి చాకిరిపై అష్టకష్టాలకు గురవుతున్న ప్రజలను చూసిన కేశవరావు చలించి పోయారు. ప్రజలను విముక్తం చేయడానికి తెలంగాణ జిల్లాల్లో...ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో కేశవరావు కాలినడకన విస్తృతంగా పర్యటించారు. ఆ క్రమంలోనే భారత స్వాతంత్ర్యోద్యమం పట్ల, గాంధీ సిద్ధాంతాల పట్ల కేశవరావు ఆకర్షితుయ్యారు. 1923లో రాజమండ్రిలో మొదటిసారి మహాత్మా గాంధీ ఉపన్యాసాన్ని విన్న కేశవరావు, 1930లో విజయవాడలో జరిగిన సభలో గాంధీ పరిచయంతో మరింత ఉత్తేజితుడైనారు. ఆంధ్రపితామహుడుగా మాడపాటి హనుమంతరావు ప్రారంభించిన గ్రంథాలయ ఉద్యమంను తెలంగాణలోని పలు పల్లెలోనూ ప్రచారం గావించారు. వయోజన విద్యకై రాత్రి పాఠశాలలు నడపడంలో కేశవరావు కృషి చేశారు. అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని నింపడానికి ప్రత్యేక శ్రద్ధను కనపరిచేవారు. 1938లో దీపావళి సందర్భంగా ఆవిర్భవించిన 'హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్' స్థాపనలో కేశవరావు కీలకపాత్ర వహించి, దానికి మొదటి అధ్యక్షుడయ్యారు. 1938 సెప్టెంబర్ 24 మధ్యాహ్నం మధిరలో గోవిందరావు నానక్, జనార్దనరావు దేశాయ్, రావి నారాయణరెడ్డిలతో కలిసి సత్యాగ్రహ దీక్షకు కేశవరావు సిద్ధమయ్యారు. వెట్టి పరిస్థితుల్లో సర్దారును దీక్ష చేయనివ్వబోని నిజాం ప్రభుత్వం అనుమతి నివ్వలేదు. మధిరలో అడుగు దుగునా పోలీసులను మోహరించింది. అయినా భారీ సంఖ్యలో ప్రజలు దీక్ష వేదిక దగ్గరకు చేరుకున్నారు. అప్పుడే ఎవరూ ఊహించని విధంగా రైతు వేషంలో దీక్ష వేదిక దగ్గరకు వచ్చాడు కేశవరావు. వెంటనే మహాత్మా గాంధీకి జై, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ జై అని దిక్కులు పెక్కటిల్లేలా నినాదించారు. అరెస్టు చేసే నిషేధాన్ని ఉల్లఘించి సత్యాగ్రహ దీక్ష చేశారంటూ కేశవరావుకు 18 నెలలు జైలు శిక్ష విధించారు. వరంగల్ జైలులో ఏనిమిది నెలల శిక్షను అనుభవించిన తర్వాత కేశవరావుతో సహా రాజకీయ ఖైదీలందరినీ నిజామాబాద్ జైలుకు తరలించారు. జైలు నుంచి విడుదలయ్యాక కూడా అదే పోరాట పంథాను కేశవరావు కొనసాగించారు. అంటరానితనం నిర్మూలించేందుకు, ఆదివాసీల అభివృద్ధికి కూడా ఉద్యమం చేశారు. 1942లో కాంగ్రెస్ పిలుపు మేరకు 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని తెలంగాణలో ఊరూరా ప్రచారం చేసే బాధ్యత వహించారు. 1946లో మెదక్ జిల్లా కందిలో కేశవరావు అధ్యక్షతన జరిగిన 13వ ఆంధ్ర మహాసభ సందర్భంగా నిర్వహించిన బ్రహ్మాండమైన ఊరేగింపు అందరినీ ఆకట్టుకుంది. 1947 ఆగస్టు 7న మధిరలో స్టేట్ కాంగ్రెస్ చేపట్టిన సత్యాగ్రహం మరువలేనిది. దానికి బాధ్యుడైన కేశవరావుకు ప్రభుత్వం రెండు సంవత్సరాలు కారాగార శిక్ష విధించింది. యావత్ భారత దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న సందర్భంలో కేశవరావు వంటి నాయకులు నిర్బంధానికి గురికావడం ఒక విషాదం. నిజాం సంస్థానం భారత దేశములో విలీనమైన తరువాత, 1952లో కేశవరావు రాజ్యసభకు ఎన్నికయ్యారు. హైదరాబాద్‌పై పోలీసు చర్య అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలను తీవ్రంగా నిరసించిన మొట్టమొదటి కాంగ్రెస్ వ్యక్తి కేశవరావు. అప్పటి మిలిటరీ అధికారి నంజప్పను నిలదీసిన నిజమైన ప్రజానాయకుడు సర్దార్. కాంగ్రెస్ పార్టీలో ఉండి జాగీర్దార్లను, జమీందారులను విమర్శించడమంటే ఆనాడు నిజంగా ఒక సాహసమే. నంజప్ప నేతృత్వంలో మిలిటరీ వారు కమ్యూనిస్టుల పేరిట పేదల పై జరిగిన హింసా కాండను, ముస్లిముల ఊచకోతను కేశవరావు ఖండించారు. ప్రజల పక్షాన నిలిచారు. "మనం ఏ ప్రభుత్వాన్ని అయినా సరే అది రాష్ట్ర, జాతీయ ప్రభుత్వం, కాంగ్రెసు ప్రభుత్వం అయినా, కాంగ్రెసు కాని ప్రభుత్వం అయినా అమాయక ప్రజలపై అత్యాచారాలు జరపడాన్ని సహించబోము. నంజప్ప మన ప్రభుత్వంలో ఒక అధికారి మాత్రమే. యింకా స్పష్టంగా చెప్పాలంటే ఆయన మన ప్రజలకు సేవకుడు. ఆయన యధేచ్ఛగా ప్రవర్తించడానికి, మేము అనుమతించడానికి సిద్ధముగా లేము. ఆయన చేస్తున్న అకృత్యాలు నిజాం తొత్తులైన జాగీర్దార్లను, నాజీ హిట్లరును తలదన్నేవ నిజాంను మరిపిస్తున్నది. నంజప్ప తెలంగాణ రక్షకుడిగా కాక, భక్షకుడిగా వర్తిస్తున్నట్లు అనిపిస్తున్నది." అని దోర్నకల్లులో జరిగిన సభలో కేశవరావు ఎలుగెత్తి చాటారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ సభలు, సమావేశాలు జరిగినప్పుడు ఒక సామాన్య కార్యకర్త మాదిరిగా పంక్తిన్న వేదాదనికి, కర్రలు కూడా నాటి నిరాడంబరుడు, పార్టీ పట్ల అంకితభావంతో నిబద్ధత నిర్వర్తించాలని, అంతలా పార్టీకి సేవ చేసిన ఆయనకు కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల మూలంగా రావాల్సినంత పేరు, దొరకాల్సిన గౌరవం రాలేదు. చేపట్టిన ప్రతి ఉద్యమం లోనూ విజయాల్ని సాధించిన ఆయన స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయనకు ద్రోహం చేశారు. ఆయన ఎదుగుదలను అడ్డుకున్నారు. ఎన్నికల్లో ఓటమి చెందేలా పరిస్థితులు కల్పించారు. జైలు జీవితం, ఉద్యమ సమయంలో భోజనం లేకపోవడం, పార్టీలోని నాయకులు చేసిన మోసం, కలగలిసి తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అయిన కేశవరావు1953, మార్చి 29న తన 46వ ఏట మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...9440595494**

# గుండెకు చక్కెర ముప్పు!



నిత్య జీవితంలో అనేక పదార్థాలకు ఆహారంలో చోటిస్తాం. కొన్నింటిని అంత పెద్దగా ఆలోచించకుండానే తీసుకుంటూ ఉంటాం. కనీసం అవి మన ఆరోగ్యానికి అంత హాని చేస్తాయన్న విషయమూ తెలీదు! అలాంటి ఓ పదార్థం రోజులో ఒక్క స్పూను తీసుకున్నా గుండెకు 18 శాతం ఎక్కువ ముప్పు అని చెబుతున్నారు వైద్యులు. అదే దానికి రెండింతలు తీసుకుంటే 21 శాతం ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్టే అంటున్నారు. కొలెస్ట్రాల్ కన్నా ప్రమాదకరము టున్న ఆ పదార్థమే చక్కెర. ఐటీవల జామా ఇంటర్నేషనల్ మెడికల్ జర్నల్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం రోజువారీ ఆహారంలో 10 శాతం లేదా అంత కన్నా తక్కువ చక్కెరలు తీసుకునే వాళ్లతో పోలిస్తే పాతిక శాతం, అంతకన్నా ఎక్కువ శాతం చక్కెరలు తీసుకునే వాళ్లు హృదయ నాళాలకు సంబంధించిన వ్యాధులతో చనిపోయే అవకాశం రెండింతలు అధికంగా ఉంటుందట. అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారాల ద్వారా చక్కెరలు అధికంగా తీసుకునే వాళ్లలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం 17 శాతం ఎక్కువగా, కరోనరీ ఆర్టరీ డిసీజ్ బారిన పడే అవకాశం 23 శాతం ఎక్కువగా, స్ట్రోక్ గురయ్యే రిస్క్ 9 శాతం ఎక్కువగా ఉంటుందట. రోజువారీ వ్యాయామాలు చేసే వాళ్లలో కూడా ఈ ప్రమాదం పొంచి ఉంటుందని ఈ నివేదిక చెబుతున్నది. ఏడాదిలో కనీసం పది లక్షల మంది గుండె జబ్బులకు, ఇరవై రెండు లక్షల మందిలో టైప్ 2 డయాబెటిస్‌కు రోజు వారీ ఆహారంలో తీసుకునే చక్కెరలే కారణం అవుతున్నాయట. ఇలా ఆహారంలో అధిక చక్కెరలు తీసుకోవడం అన్నది రక్తపోటు, ఇన్ఫ్లమేషన్, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుదలకు కారణం అవుతున్నది. కాబట్టి వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా సరే తమ ఆహారంలో చక్కెర శాతం ఎంత ఉంటున్నది చూసుకొని దాని ప్రకారం మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అంజీర్ పండ్లను ఈ సీజన్ లో కచ్చితంగా తినాల్సిందే



అంజీర్ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కాకపోతే ఈ పండ్లు డ్రై ఫ్రూట్స్ రూపంలో మనకు ఎల్లప్పుడూ లభిస్తాయి. అంజీర్ డ్రై ఫ్రూట్స్ చూసేందుకు అంత ఆకర్షణీయంగా ఉండవు. కానీ ఈ పండ్లు అందించే ప్రయోజనాలు మాత్రం అద్భుతమనే చెప్పాలి. అంజీర్ పండ్లను తినడం వల్ల ఎన్నో పోషకాలు లభిస్తాయి. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. అయితే వర్షకాలం సీజన్‌లో మాత్రం ఈ పండ్లను రోజూ తినాలి. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అంజీర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. వర్షాకాలంలో ఫుడ్ పాయిజన్ బారిన పడే అవకాశాలు అధికంగా ఉంటాయి. కానీ ఈ పండ్లను తింటుంటే ఆ సమస్య రాకుండా చూసుకోవచ్చు.


**రోగ నిరోధక వ్యవస్థకు..** అంజీర్ పండ్లలో క్యాల్షియం, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి సీజనల్ వ్యాధులకు చెక్ పెడతాయి. రోగ నిరోధక. శక్తి పెరిగేలా చేస్తాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అంజీర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి చాలా శక్తివంతమైనవి. మన శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడిక ల్స్‌ను తొలగించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించ బడుతుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అందువల్ల అంజీర్‌ను ఈ సమ యంలో తింటే మేలు జరుగుతుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ పేగుల్లో ఆహారం సులభంగా కదిలేలా చేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. శరీర మెటబా లిజం పెరిగేలా చేస్తుంది. దీంతో క్యాలరీలు ఖర్చవు తాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**ఇన్‌ఫెక్షన్లకు..**

వర్షాకాలంలో దగ్గు, జలుబుతోపాటు ఇన్‌ఫెక్షన్ల సమస్య అధికంగా ఉంటుంది. కనుక అంజీర్ పండ్లను తింటే మేలు జరుగుతుంది. ఈ పండ్లలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్లు ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఇన్‌ఫెక్షన్లకు చెక్ పెట్టవచ్చు. వర్షాకాలంలో కొందరు తీవ్రమైన అలసట బారిన పడుతుంటారు. అలాంటి వారు శక్తి లభించాలంటే రోజూ అంజీర్ పండ్లను తినాలి. వీటిని తింటే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా ఉత్సాహంగా ఉంటారు, యాక్టివ్‌గా పని చేస్తారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. వర్షాకాలంలో అధిక తేమ కారణంగా అనేక చర్మ సమస్యలు వస్తుంటాయి. కానీ అంజీర్ ను తింటే వాటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతాయి. దీంతో చర్మ సమస్యలు తగ్గుతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**ఏ సీజన్‌లో అయినా సరే..** అంజీర్ పండ్లను కేవలం వర్షాకాలంలోనే కాదు, ఇతర ఏ సీజన్‌లో అయినా సరే తినవచ్చు. ఈ పండ్లను తింటే పైన తెలిపిన విధంగా అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అలాగే ఈ పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నిషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అంజీర్ పండ్లను తినేముందు బాగా కడగాలి. తరువాత నీటిలో నానబెట్టాలి. రాత్రంతా నీటిలో నానబెట్టిన అంజీర్ పండ్లను ఉదయం తినవచ్చు. లేదా ఉద యం నానబెట్టి సాయంత్రం తినవచ్చు. దీంతో సుల భంగా జీర్ణమవుతాయి. వాటిల్లో ఉండే పోషకా లను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఇలా అం జీర్ పండ్లను తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

నినాదం మార్కెట్




# భారత విపణిలో టెస్లాకు నిరాశే

### ఆశించిన స్థాయిలో లేని బుకింగ్స్..!

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జులై 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఆ తర్వాత ఢిల్లీలో రెండో షోరూంను కూడా లాంఛ్ చేసింది. ఎన్నో అంచనాలతో భారత విపణిలోకి అడుగుపెట్టిన టెస్లాకు నిరాశే ఎదురైంది. ఆశించిన స్థాయిలో బుకింగ్స్ జరగలేదని సమాచారం. బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం.. జులై నుంచి ఇప్పటి వరకూ మొత్తం 600 బుకింగ్స్ మాత్రమే వచ్చాయి. కంపెనీ అంచనాల కంటే ఇవి చాలా తక్కువ. ఎందుకంటే టెస్లా ప్రపంచ వ్యాప్తంగా కేవలం నాలుగు గంటల్లోనే ఇన్ని కార్లను విక్రయిస్తుంది. దీంతో భారత్‌లో టెస్లాకు అనుకున్నంత స్పందన రాలేదని కంపెనీకి చెందిన కీలక వ్యక్తులను ఊటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. టెస్లా భారత్‌లో ఈ ఏడాది 350 నుంచి 500 కార్లను డెలివరీ చేయాలని ప్లాన్ చేసుకుంది. ఇందు కోసం మొదటి బ్యాచ్ షాంఘై నుంచి ఈ నెల మొదట్లో భారత్‌కు చేరుకోవచ్చని సమాచారం. ఈ వాహనాల డెలివరీలను ప్రస్తుతానికి ముంబై, ఢిల్లీ, పుణే, గురుగ్రామ్ నగరాలకే పరిమితం చేయాలని కంపెనీ భావిస్తోంది. పూర్తి చెల్లింపుల తర్వాతే కార్లను డెలివరీ చేయనుంది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది టెస్లా. (రియర్-వీల్ డ్రైవ్), లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. అయితే, భారత్‌లో సగటు ఎలక్ట్రిక్ కారు ధర రూ.22 లక్షలు ఉంది. టెస్లా మోడల్ వై ధర దాదాపు రూ.60 లక్షల వరకు ఉంది. టెస్లాకు బ్రాండ్ పేరు ఉన్నప్పటికీ ఎక్కువ ధర కారణంగా భారత EVమార్కెట్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోతోందన్నది టాక్.

# ఐఫోన్ 17 సిరీస్‌కు యమ క్రేజ్

### లాంచింగ్‌కు ముందే అన్ని అమ్ముడుపోతాయా?



ఐఫోన్ కొత్త సిరీస్‌కు విడుదలకు ముందు నుంచే మంచి డిమాండ్ లభిస్తోంది. సెప్టెంబర్ 9వ తేదీన ఐఫోన్ 17 సిరీస్‌ను ఆవిష్కరించడానికి ముందే.. అన్ని మొబైల్స్ అమ్ముడుపోయే అవకాశం ఉందని ఓ సర్వేలో వెల్లడైంది. అమెరికాలోని ఐఫోన్ యూజర్లలో 70 శాతం మంది ఐఫోన్ 17 సిరీస్‌కు అప్‌గ్రేడ్ అవ్వాలని భావిస్తున్నారని తెలిసింది. సెప్టెంబర్ 17వ తేదీన ఐఫోన్ 17 సిరీస్ లాంచింగ్ ఈవెంట్ ఉంది. ఈ నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్ ప్రైజ్ కంపారిజన్ సైట్ 'సెల్‌సెల్' ఆగస్టులో ఒక సర్వే నిర్వహించింది. రెండు వేల మందికి పైగా ఐఫోన యూజర్లపై ఈ సర్వే చేసింది. ఇందులో 68.3 శాతం మంది ఐఫోన్ 17 కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించారు. అదే గత ఏడాది ఐఫోన్ 16 విడుదలకు ముందు సర్వే నిర్వహించగా.. అప్‌గ్రేడ్ అయ్యేందుకు 61.9 శాతం మంది ఉత్సాహం చూపించారు. అంటే గతేడాదితో పోలిస్తే ఈసారి 1.4 శాతం డిమాండ్ పెరిగింది.

**ప్రో, ప్రోమాక్స్ మోడల్స్‌కే యువత మొగ్గు...**

ఐఫోన్ 17 సిరీస్‌కు అప్‌గ్రేడ్ అవ్వాలని అనుకునేవారిలో ఎక్కువ మంది ప్రో, ప్రో మాక్స్ మోడల్స్‌కే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారని సర్వేలో తెలిసింది. ఈ మోడల్స్ కోసం 38.1 శాతం మంది యూజర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ సర్వేలో సాధారణ ఐఫోన్ 17ను 16.7 శాతం మంది ఎంచుకోగా.. కొత్తగా రాబోతున్న అల్ట్రా థిన్ ఐఫోన్ 17 ఎయిర్‌ను 13.5 శాతం మంది ఎంచుకున్నారు. ఇక ఫోల్డబుల్ ఐఫోన్ కోసం కేవలం 3.3 శాతం మంది మాత్రమే ఆసక్తి చూపించారు.

**బ్యాటరీ కోసమే అప్‌గ్రేడేషన్‌పై ఆసక్తి**

ఈ సర్వేలో భాగంగా ఐఫోన్ 17 సిరీస్‌లోకి ఎందుకు అప్‌గ్రేడ్ అవ్వాలని అనుకుంటున్నారని అడిగారు. అందుకు ప్రధానంగా 53 శాతం మంది బ్యాటరీ లైఫ్ కోసమే అని చెప్పడం గమనార్హం. దాని తర్వాత కొత్త డిజైన్, ఫీచర్ల కోసం అప్‌గ్రేడ్ అవ్వాలని అనుకుంటున్నామని 36.2 శాతం మంది చెప్పారు. డిస్‌ప్లే టెక్నాలజీ కోసం 34.3 శాతం మంది, కెమెరా కోసం 28.1 శాతం మంది అప్‌గ్రేడ్ అవ్వాలని అనుకుంటున్నామని సర్వేలో తెలిపారు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం అప్‌డేట్ కావాలని అనుకునే వారు కేవలం 7 శాతం మంది మాత్రమే ఉన్నారు. ఫోల్డబుల్ ఐఫోన్ విషయంలో ఇతర మొబైల్ తయారీ కంపెనీల నుంచి ఆపిల్‌కు గట్టి పోటీ ఎదురవుతోంది. వచ్చే ఏడాది 2026లోపు యాపిల్ కంపెనీ ఫోల్డబుల్ ఐఫోన్‌ను మార్కెట్‌లోకి తీసుకురాక పోతే.. 20 శాతం మంది యాపిల్ యూజర్లు శామ్‌సంగ్, 10 శాతం మంది గూగుల్ పిక్సెల్ మొబైల్ వైపు వెళ్లే అవకాశం ఉందని ఈ సర్వేలో వెల్లడైంది. అయితే యాపిల్ బ్రాండ్‌పై నమ్మకం ఉన్న 70 శాతం మంది యూజర్ల ఆలోచనలో మాత్రం మార్పు రాలేదని సర్వే పేర్కొంది.

**డిజైన్, ఏఐ ఫీచర్లపై భిన్నాభిప్రాయాలు**

ఈసారి అల్ట్రాథిన్ మొబైల్‌ను ఐఫోన్ లాంచ్ చేస్తుండటంతో.. కొత్త డిజైన్‌పై 47.5 శాతం మంది యూజర్లు ఆసక్తి చూపిస్తున్నట్లు సర్వేలో తెలిసింది. స్లిమ్ మోడల్ కోసం బ్యాటరీ లైఫ్‌ను త్యాగం చేయడానికి కూడా సిద్ధమని వారు చెప్పడం గమనార్హం. కాగా 30 శాతం మంది సన్నగా ఉండే మోడళ్లపై ఆసక్తి చూపించలేదు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లపై మిశ్రమ అభిప్రాయాలు వచ్చాయి. 44 శాతం మంది ఏఐ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. మూడో వంతు యూజర్లు మాత్రం ఏఐ ఫీచర్లపై ఆసక్తి చూపించలేదు. ఏఐ రంగంలో ముందున్న కంపెనీగా యాపిల్‌ను 44 శాతం మంది పేర్కొన్నారు. అదే శామ్‌సంగ్, గూగుల్‌ను 6.6 శాతం మందే తెలిపారు.

**ధరే అసలు సమస్య!**

అప్‌గ్రేడ్ అవ్వడంలో ఐఫోన్ ధరనే ప్రధాన అడ్డంకిగా మారిందని సర్వేలో తెలిసింది. కొత్త సిరీస్‌కు అప్‌గ్రేడ్ అవ్వడానికి ధరే ప్రధాన సమస్యగా ఉందని 69 శాతం మంది సర్వేలో తెలిపారు. ఇక 71 శాతం మంది తమ ప్రస్తుత మొబైల్‌తోనే సంతృప్తిగా ఉన్నామని పేర్కొన్నారు. కొత్త ఐఫోన్ ధరలు పెరిగితే తమ అప్‌గ్రేడ్‌ను వాయిదా వేస్తామని 36.8 శాతం మంది తెలిపారు. మూడొంతుల మంది మాత్రమే ధర ఎంత పెరిగినా ఐఫోన్‌ను కొనుగోలు చేస్తామని వెల్లడించారు.

# ఉద్యోగులకు గుడ్‌న్యూస్...

### లేఆఫ్స్ వేళ వేతనాలు పెంచిన టీసీఎస్

పెద్ద ఎత్తున ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించి షాకిచ్చిన భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ఇప్పుడు తీపి కబురు చెప్పింది. ఉద్యోగుల వేతనాలు పెంచింది. ఇందుకు సంబంధించిన ఇంక్రిమెంట్ లెటర్లను తమ ఉద్యోగులకు సోమవారం సాయంత్రం నుంచే టీసీఎస్ పంపించడం మొదలు పెట్టినట్లు ఈ వ్యవహారానికి సంబంధం ఉన్న వ్యక్తులను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. ఈ పెంపు సెప్టెంబర్ నెల నుంచే వర్తిస్తుందని తెలిపినట్లు సదరు వ్యక్తులు వెల్లడించారు. ఉద్యోగి పని తీరు, కేటగిరీని బట్టి 4.5 శాతం నుంచి 7 శాతం వరకూ వేతనాలు పెంచినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కాగా, ఇటీవలే టీసీఎస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకం ట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆ తర్వాత కొన్ని రోజులకే దాదాపు 80 శాతం ఉద్యోగుల వేతనాలను పెంచుతున్నట్లు టీసీఎస్ ప్రకటించింది. జూనియర్, మధ్య స్థాయి (సీ3ఏ గ్రేడ్ వరకు) ఉద్యోగులకు సెప్టెంబర్ 1 నుంచి వేతన పెంపులను అమలు చేయనున్నట్లు ఉద్యోగులకు పంపిన ఈ మెయిల్‌లో టీసీ ఎస్ సీహెచ్ఆర్‌వో మిలింద్ లక్కడ్ తెలిపారు. అందుకు అనుగుణంగానే వేతన పెంపును అమలు చేసినట్లు సమాచారం. ఈ ఏడాది జూన్ చివరి నాటికి ప్రపంచ వ్యాప్తంగా టీసీఎస్‌లో 613,069 మంది ఉద్యోగులు ఉన్నారు.

# తక్కువ ధరకే అదిరిపోయే ఫీచర్లతో శాంసంగ్ నుంచి 5జీ

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ కంపెనీ శాంసంగ్ సరికొత్త 5జీ మొబైల్‌ను లాంచ్ చేయబోతుంది. శాంసంగ్ F 17ను తొందరలోనే భారత విపణిలోకి తీసుకురానుంది. అయితే ఈ ఫోన్‌కు సంబంధించిన ఫీచర్లు, ఇతర వివరాలను శాంసంగ్ కంపెనీ రిలీజ్ చేయడానికి ముందే దీని స్పెసిఫికేషన్లు లీక య్యాయి. పలు ఆన్‌లైన్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో ఈ స్మార్ట్‌ఫోన్‌కు సంబంధించిన ఫీచర్లు వైరల్‌గా మారాయి. ఆ లీకుల ప్రకారం.. ప్రకారం ఈ మొబైల్ ఎక్సీనోస్ 1330 చిప్‌సెట్ ప్రాసెసర్‌తో పాటు 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీ, సూపర్ డిస్‌ప్లే, 90 హెడ్జ్ రీఫ్రెష్‌తో వస్తుంది. స్క్రీన్‌పై స్క్రాచ్‌లు పడకుండా గొరిల్లా గ్లాస్ విక్టస్ స్క్రీన్‌ను ఇస్తున్నారు. ఇందులో 50 మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా తో పాటు 5 మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్, 2 మెగా పిక్సెల్ మాక్రో కెమెరాలు ఉన్నాయి. సెల్ఫీల కోసం 13 మెగా పిక్సెల్ ఫ్రంట్ కెమెరా ఇస్తున్నారని తెలుస్తోంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 206 పాయింట్లు డౌన్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. మార్కెట్లు ఉదయం లాభాల్లో మొదలైనా.. చివరకు నష్టాల్లోకి జారుకున్నాయి. మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు నష్టాల్లోకి వెళ్లాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. 80,520 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 70,761.14 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 80,008.50 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 206.61 పాయింట్లు పతనమై.. 80,157.88 వద్ద ముగిసింది. నిఫ్టీ 45.45 పాయింట్లు తగ్గి 24,579.60 వద్ద స్థిరపడింది. దాదాపు 2,413 షేర్లు లాభపడగా.. 1,551 షేర్లు పతనమయ్యా యి. డాలర్ ఐదు వారాల కనిష్ట స్థాయికి చేరుకుంది. బంగారం రికార్డు స్థాయికి చేరు కుంది. పెట్టుబడిదారులు ఈ వారం ఆర్థిక డేటా కోసం ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్‌లో ఫెడరల్ రిజర్వ్ రేట్ల కోత అంచనాలను బలోపేతం చేయనున్నది. ఈ నెల చివరలో ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని మార్కెట్లు విస్తృతంగా అంచనా వేస్తున్నాయి. 25 బేసిస్ పాయింట్ల కోతకు 89శాతం అవకాశం ఉంది. కానీ, ఈ వారం డేటా పెట్టుబడిదారులు సెంట్రల్ బ్యాంక్ కోత దిశగా మొగ్గు చూపుతుందా? లేదా? అంచనా వేసేందుకు సహాయపడనున్నది. ఫెడ్ పాలసీ సమావేశానికి వారం ముందు, సెప్టెంబర్ 11న విడుదల కానున్న ఆగస్టు మాసానికి సంబంధించిన యూఎస్ ద్రవ్యోల్బణ నివేదిక, కేంద్ర బ్యాంకు దశలను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. స్విస్ ఫుడ్ దిగ్గజం చీఫ్ ఎగ్జిక్యూటివ్ లారెంట్ ఫ్రీక్సేను సబార్డినేట్‌తో అక్రమ సంబంధం ఉందనే ఆరోపణలపై పదవీకాలం పూర్తి అయిన ఏడాది తర్వాత నెస్లే మంగళవారం 3శాతానికి పడిపోయింది. సెన్సెక్స్‌లో పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, రిలయన్స్, బీఈఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎటర్నల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా, టైటాన్, బజాజ్ ఫైనాన్స్ లాభాల్లో ముగియగా.. టీసీఎస్, మారుతి, హెచ్‌సీఎల్ టెక్, ఎస్‌బీఐఎన్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్‌అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, ట్రెంట్, టాటా మోటార్స్, కొటక్ బ్యాంక్, ఏషియన్ పేయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎంఅండ్‌ఎం నష్టాల్లో ముగిశాయి.

## వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసనలు




**వికారాబాద్, సెప్టెంబర్ 2(నినాదం) :** అధిష్టానం పిలుపు మేరకు మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి, నాయకులు కార్యకర్తలు రోడ్లపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వం రాజకీయం చేస్తున్నదని ఈ నిరసనలు చేశారు. మండలాల వారిగా, నియోజకవర్గం కేంద్రాల్లో ఈ నిరసనలు కొన సాగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ డైవర్షన్ డ్రామాలు చేస్తున్నదని ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాక బురద జల్లే విధానాలు అవలంభిస్తోందని వారు అన్నారు. పీసీ ఘోష్ రిపోర్ట్ పి సిసి రిపోర్ట్ అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్అని సి ఎం రేవంత్ రెడ్డి సిబిఐ అంటే కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలు కలిసి కాళేశ్వరం పై కుట్రలు చేస్తున్నాయని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన మాజీ సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ కుట్ర చేస్తోందని వారు ఆరోపించారు. వికారాబాద్‌లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, పరిగిలో మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, అశోక్, రాములు, సాయి తేజ పృధ్వి రాజ్, అరుణ్, గోపాల్ రెడ్డి, గోపాల్, తాండూరులో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి, శోభారాణి, శకుంతల, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, రామలింగా రెడ్డి, రమేష్, సలీం, వరాల శ్రీనివాస్ రెడ్డి, ముక్తార నాజ్, జనార్ధన్ రెడ్డి, పాండురంగ రెడ్డి, అనంతయ్య, హర్షద్ , చందు ముదిరాజ్, ముస్తఫా, వెంకటయ్య, వడ్డే రాములు, కృష్ణ, రవి, చంద్ర శేఖర్ గౌడ్, మాదవరెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ ప్రాధాన్యత ప్రతి ఖాతాదారుడు తెలుకోవాలి

### ఎస్‌బిఐడి ఎఫ్ఎస్ రితిష్ పటేల్




**వికారాబాద్, సెప్టెంబర్ 2 (నినాదం):** మారుతున్న పద్ధతులకు అనుగుణంగా బ్యాంకు ఖాతాదా రులు మార్పు చెందాలని ఎస్ బి ఐ, డి ఎఫ్ ఎస్ రితిష్ పటేల్ అన్నారు. మంగళవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం ఆర్కతలలో రికేవైసీ సంతృప్తి శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికేవైసీ ప్రాముఖ్యతను తెలిపారు, పి ఎం జే జే బి వై, పి ఎం ఎస్ బి వై అటల్ పెన్షన్ యోజన పథకాల ను వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ ఎస్ బి ఐ సేవలను కొనియాడారు. బ్యాంకుల ద్వారా లభించే ప్రయోజనాలకోసం తెలిపారు, ట్రైని కలెక్టర్ హర్షద్ చౌదరి మాట్లాడుతూ ఆర్థిక చేరికలో బిఎస్ఎన్ఎల్ పాత్ర, బ్యాంకింగ్ పథకాలు వాటి ప్రాముఖ్యతను తెలిపారు. ఎస్‌బిఐ ఎల్‌హెచ్‌వో సతీష్ కుమార్ మాట్లాడుతూ రీకేవైసి, ఏపీవై పథకాల కోసం వివరించారు. డిజిఎం ప్రియబ్రత్ మిశ్రా, అబు లోహెలు మాట్లాడుతూ పంటరుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికేవైసీ వినియోగించు విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ రిజియన్ ఏజిఎం నితిన్ కుమార్, రమ్య లు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినదుకు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అనురాధ, ఆర్‌బిఐ ఏజిఎం తాన్య శర్మ, ఏ జి ఎం శ్రీహరి, స్థానిక బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు సురేష్, ఉదయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య సేవలో ఎంపీ ఈటెల



**అల్వాల్, సెప్టెంబర్ 2 (నినాదం) :** వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలు అల్వాల్ డివిజన్లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఓల్డ్ అల్వాల్ సూర్య నగర్ లో విఘ్నేశ్వర అసోసియేషన్ ద్వారా నెలకొల్పిన వినాయక మండపం దర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సందర్శించి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు జరిపారు. నిర్వాహకులు ఎంపీ ఈటెల రాజేందర్ కు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మణిక్ రెడ్డి, మహిపాల్ రెడ్డి,నంది కంటి తరుణ్, బద్రీనాథ్ రెడ్డి, హరి హరికృష్ణ,బిజెపి నాయకులు మల్లికార్జున గౌడ్, కార్తీక్ గౌడ్, అజయ్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, భారీ ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఖర్చు 94 వేల కోట్లు

### లక్ష కోట్ల అవినీతి ఎలా సాధ్యం?

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### కేసీఆర్‌పై సీబీఐ కేసు పెట్టినందుకు

### నిరసనగా ఉప్పల్ చౌరస్తాలో ధర్నా






**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్2,(నినాదం):** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మంగళవారం ఉప్పల్ చౌరస్తాలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసం ఇలాంటి అసమర్థ పాలనలో కాళేశ్వరం పైన కుట్ర చేస్తోంది అన్నారు. కాళేశ్వరం అంటే. 3 బ్యారేజ్ లు 15 రిజర్వాయర్లు 21పంప్ హౌస్ లు 203 కిలోమీటర్ల సొరంగం 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 141 టిఎంసి ల స్టోరేజ్ ఇంత పెద్ద ప్రాజెక్టు లో ఒక్క బ్యారేజీలోని 3పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్ట్ పోయినట్లా అని ఎమ్మెల్యే ప్రశ్నిచారు. రాష్ట్రంలో మిషన్ భగీరథ నీళ్ళు ఎక్కడివి కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదు అది అందులో ఒక భాగం కాళేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్ర కి తీసుకెళ్లే కుట్ర జరుగుతుంది. కాళేశ్వరాన్ని సిబిఐ కి అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును ఎండబెట్టడమే అక్కడేమో రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే. ఇక్కడేమో రేవంత్ రెడ్డి సిబిఐ కి కాళేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం జరుగుతుంది. కాళేశ్వరం మొత్తం 94 వేల కోట్ల ఖర్చు అయితే ఒక లక్ష కోట్లు అవినీతి అనడానికి సిగ్గుండాలి.! మేడిగడ్డకు సుమారుగా 150 నుండి 200 కోట్ల రిపేరు ఖర్చు అవుతుంది అది కూడా మేడిగడ్డ నిర్మించిన కంపెనీ నే భరిస్తుందని చెప్పినా ఎందుకు రిపేరు చేయటం లేదు.?అసెంబ్లీలో మేము అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు అయినా సరిగ్గా సమాధానం చెప్పలేక సి.బి.ఐ కి అప్పచెప్పారు.

ఘోష్ కమిషన్ కూడా చెప్పింది రిపేర్ చేయాలి అని, ఒక్క బ్యారేజ్ రిపేరు చేస్తే మిగతా ప్రాజెక్టు అంత ఓకే అని కదా అర్థం తెలంగాణ తెచ్చుకుందే నీళ్ల కోసం.. ఇప్పుడు అదే నీళ్ళు ఆంధ్రాకి తరలుస్తూ మనం గోసపడే రోజులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తుంది. నాడు కేసిఆర్ రైతులకు యూరియా బస్తాలు ఇస్తే నేడు రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు బస్తాలు మోసుకుపోతుండు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్‌కు ఘన నివాళి

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు, కార్యకర్తలతో కలిసి చౌరస్తాలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్ధంతి సందర్భంగా సంక్షేమప్రాధాత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పేదల సంక్షేమ పథకాల పితామహుడు, రైతు భాంధువుడు, అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, వైఎస్ సార్ అని కొనియాడారు. పేద ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిపోయే గొప్ప నాయకుడు వైఎస్ ఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, ఎక్స్ కౌన్సిలర్ జయరాం, ఎక్స్ కౌన్సిలర్ రంగారావు, సిహెచ్ బుచ్చిరెడ్డి,బి శివకుమార్ గౌడ్, కూన రాఘవేంద్ర గౌడ్, రషీద్ బేగ్, చాంద్ పాషా, పెంటయ్య ముదిరాజ్, చౌడా శ్రీనివాస్, బాలప్ప, టిల్లు, పవన్ గుప్తా, షాకీర్, మధుసూదన్, కే శంకర్, గుబ్బల రమణ, మల్లం శీను, తోకల శ్రీను, రంగనాథ్, ఎల్లయ్య, అరుణ్ కుమార్, బిల్లా, పిల్లి ఆంజనేయులు, మురళి, దినేష్, తౌఫిక్, గోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, లింగం యాదవ్, డాన్ శీను, అలివేలు, పూలమ్మ, శ్యామల, అరుణ, కిషో రి, కృష్ణ గౌడ్, మక్బుల్ బాయ్, వాణి, రఘు యాదవ్, జాంగిర్, గౌరిశెట్టి శివ, మురళి గౌడ్, రజాక్, రమేష్ గౌడ్, లక్ష్మణ్, వెంకట్, పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన పార్టీ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నినాదం):** కొద్దిరోజులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకు లను, కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తూ ఎమ్మెల్సీ కవిత చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుందని గుర్తించి ఎమ్మెల్సీ కవితను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కెసిఆర్ ప్రకటించడం స్వాగతిస్తున్నామని బి ఆర్ ఎస్ ఎల్ పి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. పార్టీకి నష్టం కలిగించే వ్యక్తి ఎవరినైనా ఉపేక్షించేది లేదని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వివేకానందు మాట్లాడుతూ బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం. కేసీఆర్ తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని గతంలోనే హెచ్చరించారు. కన్నకూతురు కంటే కూడా కష్టం లో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. పార్టీ కంటే ఎవరు గొప్ప వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైంది. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగా నికి సిద్ధపడ్డారు, ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఎమ్మెల్యే వివేకానంద వివరించారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్ 2(నినాదం):** వినాయక నవరాత్రుల ఉత్సవాల వెంకటాపురం డివిజన్లో ఘనంగా జరుగుతున్నాయి.మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెంకటాపురం డివిజన్ గణేష్ మండపాలను సందర్శించారు.మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి , వెంకటాపురం డివిజన్‌లోని ఇందిరా నగర్ , యాదమ్మ నగర్ బస్తి, గ్రీన్ ఫీల్డ్స్ లలో పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా ఆ గణనాథుని ఆశీస్సులు పొందుతూ, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు , అనిల్ కిషోర్ గౌడ్, , సంపత్ సురేష్ , శ్రీనివాసులు శంకర్, విజయ్ శేఖర్, రాము,ఫరీద్,అమృత, వెంకటస్వామి, సుధాకర్,ఇతర పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మండపాలు ఏర్పాటు చేసిన యువత సంఘాల సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## రసాయన శాస్త్రంలో దివ్యకుమార్ వేమూరికి పీహెచ్‌డీ



**జిన్నారం/పటాన్ చెరు సెప్టెంబర్ 2 (నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి దివ్య కుమార్ వేమూరి డాక్టరేట్ కు అర్హత సాధించారు. యాంటీవైరల్ డ్రగ్స్ లో మలినాలను గుర్తించడం, అంచనా వేయడం కోసం లిక్విడ్ క్రోమాటోగ్రఫీ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గుండ్ల రాంబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఐసీహెచ్ మార్గదర్శకాల ప్రకారం ధృవీకరించిన లిక్విడ్ క్రోమాటోగ్రఫీ పద్ధతులు ఎల్సీ-ఎంఎస్ విశ్లేషణ ద్వారా గుర్తించిన మలినాలతో పర్యావరణ ఒత్తిడి కారకాల వల్ల కలిగే క్షీణతను గుర్తించడానికి రూపొందించినట్టు తెలిపారు. డాక్టర్ దివ్యకుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అభినందించినట్టు పేర్కొన్నారు.

# ఆకట్టుకుంటున్న బాలగణపతి



**జిన్నారం/పటాన్ చెరు సెప్టెంబర్ 02 (నినాదం):** పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఓడిఎఫ్ ఫేస్ 01 లో ఏర్పాటుచేసిన బాల గణపతి అందరిని ఆకట్టుకుంటుంది. గత పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రత్యేకతతో గణేషుడిని ఏర్పాటు చేస్తామని,ఆరు నెలలు ముందుగానే వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసి అందరి సలహాలు తీసుకొని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం బాల గణపతిని ఏర్పాటు చేశామని ప్రతిరోజు సంస్కృతిక కార్యక్రమాలు,భజనలు రోజుకో రకం పూజలు ఏర్పాటు చేస్తామని ఆరవ రోజు శివపార్వతుల కళ్యాణం, 7వ రోజు 56 రకాల మిఠాయిలతో చెప్పన్ భోగ్ అంగరంగ వైభవంగా నిర్వహించామని ఈ కార్యక్రమాలు వీక్షించడానికి కాలనీవాసులే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి భారీగా భక్తులు రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఎక్కడ లేని విధంగా ప్రతిరోజు ఉదయం,సాయంత్రం నిత్య అన్నదానం ఏర్పాటు చేస్తామని ఎవరు ఎక్కువ తక్కువ అనే భావన లేకుండా అందరూ కలిసికట్టుగా నిర్వహిస్తామన్నారు. ఆ గణనాథుడు ఆశీస్సులు అందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మరీ ముఖ్యంగా అమీన్పూర్ నుండి చందానగర్ వెళ్లే ప్రధాన రహదారి వచ్చే సంవత్సరం వినాయక చవితి నాటికి ప్రజలకు అందుబాటులో రావాలని కోరుకుంటున్నామని కాలనీవాసులు కోరారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్ర

### ప్రతిష్ట దెబ్బతీసేందుకే సిబిఐ కేసులు

### పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ

### కో ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి

### పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ

### ఆధ్వర్యంలో నిరసన, ధర్నా




**జిన్నారం/పటాన్‌చెరు, సెప్టెంబర్ 2 (నినాదం):** కాలేశ్వరం ప్రాజెక్టుపైన కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని, ప్రాజెక్టు ప్రతిష్ట దెబ్బతీసేందుకే సిబిఐ కేసులు పెడుతున్నారని పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టును కుట్రతో సిబిఐకి అప్పగించడాన్ని ఖండిస్తూ, భారత రాష్ట్ర సమితి పిలుపుమేరకు పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పటాన్‌చెరు అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేసిన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని అని అన్నారు. దాన్ని సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును మూసివేయడానికి కాంగ్రెస్, బీజేపీలు కలిసి చేస్తున్న కుట్రలో భాగమని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ నదీ జలాలను ఇతర రాష్ట్రాలకు తరలించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ కలసి చేస్తున్న ఈ నాటకం తెలంగాణ ప్రజలకు అర్థమైందని చెప్పారు. ప్రజలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఈ కుట్రలను ఎదుర్కొంటుందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైనా, త్యాగాలైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు. ఇది పీసీ గోష్ కమిషన్ రిపోర్ట్ కాదు, పీసీసీ కమిషన్ రిపోర్ట్ మాత్రమే అని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, సురేందర్ గౌడ్, మాణిక్ యాదవ్ ,కార్పొరేటర్లు శంకర్ యాదవ్, తొంట అంజయ్య, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, అమీన్ పూర్, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులకు అల్పాహారం పంపిణీ



**అల్వాల్, సెప్టెంబర్2 (నినాదం):** బిఆర్ఎస్ నాయకుడు ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మచ్చ బొల్లారం డివిజన్లో టిఆర్ఎస్ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నార్ల సురేష్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కొరకు నిరంతరం కృషి చేసే మా శ్రీధర్ పుట్టినరోజు మాకు ఒక పండుగ లాంటిదని అన్నారు. వృద్ధులకు ఆర్థిక సహాయం అల్పాహార పంపిణీ పలు సేవా కార్యక్రమాలు చేశామని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులను అధిరోహించాలని భగవంతుని వేడుకున్నామని నార్ల సురేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో పవన్, రమేష్, లక్ష్మణ్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, మహేష్, జావిద్, దప్పు రాజు, సతీష్, అధిక సంఖ్యలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిందు చౌహాన్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 2 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం దుర్గాభవాని నగర్ కాలనీ కు చెందిన బిందు పృథ్వీరాజ్ తన స్వగృహంలో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ముఖ్య అతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ బుజ్జి దూదు చౌహాన్, అదిరా చౌహాన్, శ్వేత రాజారాం చౌహాన్, అశ్వత్ చౌహాన్, భగవాన్ చౌహాన్, రాథోడ్ పద్మ తారా సింగ్, ధనరాజ్ రాథోడ్, నవదీప్ రాథోడ్ , కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆమెకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు.

### ఏకదంతుని ఆశీస్సులతో

### హఠయోగ ఆశ్రమ సహకారం అభినందనీయం


#### కెసిఆర్ నగర్ అసోసియేషన్ కమిటీ మహా అన్నదానం



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 2 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేసీఆర్ నగర్ కాలనీ లో మంగళవారం వినాయకుని మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని హఠ యోగ ఆశ్రమం సహాయ సహకారాలతో కాలని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్, కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్, స్థానిక జర్నలిస్టులు ప్రముఖ యోగా గురువు శంకరాచారి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శేఖర్, ఉపాధ్యక్షులు బాలు నాయక్, ప్రధాన కార్యదర్శి డి రాజమౌళి, జి నర్సింగ్ రావు, గుడ్డు బాయ్, వెంకటేష్, చేంద్రశేఖర్, రవీందర్, బీజేపీ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం

### లక్నాపూర్ శ్రీనివాస్, బోడ వెంకటేష్



**కొడంగల్, సెప్టెంబర్,02(నినాదం):** జ్ఞాన సమాజాన్ని నిర్మించడమే స్వేరోస్ లక్ష్యం అని స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్నాపూర్ శ్రీనివాస్, ఈసీ మెంబర్ బోడ వెంకట్ అన్నారు.స్వేరోస్ కొడంగల్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నుకున్న అనంతరం వారు మాట్లాడుతూ,జ్ఞాన సమాజ నిర్మాణానికి నేటి చదువుకున్న యువత పాటు పడాలని,సమసమాజ స్థాపనకు కృషి చేయాలని అన్నారు. మహాత్మా జ్యోతి బా పూలే ,సావిత్రి బాయి పూలే, డా"బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం తోనే జ్ఞాన సమాజ నిర్మాణం, సమసమాజ స్థాపన సాధ్యమవుతుందనీ, మహనీయుల ఆలోచన విధానం తో యువత ముందుకెళ్ళాలనీ సూచించారు.కొడంగల్ లో ఏర్పాటు చేసిన నూతన స్వేరోస్ కమిటీ అధ్యక్షుడిగా కుప్పగిరి సాయిలు, ఉపాధ్యక్షుడు గా దయాకర్, ప్రధాన కార్యదర్శి గా వరప్రసాద్,కోషాధికారిగా మహిపాల్, అధికార ప్రతినిధి గా శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గా ఏనుగుల సునీల్, ఎక్సిక్యూటివ్ మెంబర్ గా గొర్లకాడి శ్రీనివాస్, సలహాదారులు గా సాయప్ప, నర్సిములు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు రాజేష్ స్వేరో, ఉపాధ్యక్షుడు ముకుంద, సహాయకార్యదర్శి బాపురం నర్సిములు, కృష్ణ, చందు, రాములు, యాదయ్య, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీధర్ జన్మదినం పురస్కరించుకొని

## పలుసేవా కార్యక్రమాలు



**అల్వాల్, సెప్టెంబర్ 2(నినాదం):** ఎంబిసి మాజీ చైర్మన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నందికంటి శ్రీధర్ జన్మదినం ఘనంగా నిర్వహించారు. అల్వాల్ డివిజన్ లో డోలి రమేష్, శ్రీనివాస్, పవన్ కుమార్, సూర్యప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి నివాసంలో శ్రీధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ లోని వృద్ధాశ్రమం లో అల్పాహారం అందజేశారు. వెంకటాపురం డివిజన్ లోని సుభాష్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాల లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.అల్వాల్ లోని ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ,శంకర్ రాజు, నందికంటి శ్రీధర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన పెంచాల

### బీసీల సంక్షేమానికి ప్రత్యేక కృషి : మంత్రి దుద్దిళ్ల



**గోదావరిఖని,సెప్టెంబరు 02(నినాదం):** రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును బీసీ సంఘం సింగరేణి విభాగం సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పెంచాల తిరుపతి మర్యాదపూర్వకంగా కలిసారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లు తీర్మాణం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్ బంజా రాహిల్స్ లోని ఆయన నివాసంలో మంత్రిని కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేసారు. అనంతరం రామగుండం ప్రాంత సింగరేణి కార్మికుల సమస్యలు, తదితర అంశాలపై తిరుపతిని మంత్రి అడిగి తెలుసు కున్నారు. బీసీల సంక్షేమం, ఐక్యత,పటిష్టతకోసం తమ ప్రభుత్వం కృషిచేస్తుందని, తనవంతు సహకారాన్ని సైతం అందిస్తానని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# కేసీఆర్ పై విషం చల్లెందుకే కాళేశ్వరంపై దుష్ప్రచారం



**వెల్గటూర్, సెప్టెంబర్2(నినాదం):** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కుట్ర పూరితంగా విషం చల్లెం దుకే కాళేశ్వరం ప్రాజెక్టు పై రాద్ధాంతం చేస్తున్నారని ఉమ్మడి మండలాల తెరాస పార్టీ అధ్యక్షులు చల్లూరి రాం చందర్ గౌడ్,సింహాచలం జగన్,మండల నాయకులు మండి పడ్డారు. కేసీఆర్ పై సీబీఐ ఎంక్వైరీ ని,కాళేశ్వరం పై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ని ఖండిస్తూ.. తెరాస పార్టీ ఆదేశాల మేర కు వెల్గటూర్, ఎండపల్లి మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.వెల్గటూర్ అంబే ద్కర్ కూడలి వద్ద,రాజారాం పల్లి వివేకానంద కూడలి వద్ద తెరాస శ్రేణులు రాష్ట్ర రహదారి పై బైఠాయించి ధర్నా,రాస్తా రోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా మండల మండల తెరాస పార్టీ అధ్యక్షుడు రామ్ చందర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై విషం చల్లుతుందని,తెలంగాణ వర ప్రదాయిని కాళేశ్వరం పై ప్రజలను తప్పు దోవ పట్టించేందుకే లేని పోనీ ప్రగల్బాలు పలుకుతున్నారని దుయ్య బట్టారు.రైతులకు నీళ్ళివ్వడమే కేసీఆర్ చేసిన నేరమా,అందుకే కేసీఆర్ పై దుష్ప్రచారం చేస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ మోసపూరిత హామీలతో గద్దె నెక్కారని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. జూపాక కుమార్, ముల్కల గంగారాం, మూగల సత్యం, పెద్దూరి భరత్, కొప్పుల సురేష్, బందెల నరసయ్య, బందెల రాజయ్య, మెరుగు అశోక్, తిరుపతి, మోత్కూరీ శేఖర్, పర్ష కోటయ్య, గుండ జగదీష్, ఎర్రోళ్ల మహేష్, కొమురయ్య, సుధాకర్, రాజేశ్వర్ రెడ్డి, లావణ్య నాగరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శిశు మందిర్ విద్యార్థులను అభినందించిన

# పాఠశాల ప్రబంధకారిణి బృందం





**హుస్నాబాద్, సెప్టెంబర్2 (నినాదం) :** హుస్నా బాద్ శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు సాహితీ, వైష్ణవి, అభిరామ్ లు గత నెల 30 న విభాగ్ స్థాయి గణిత విజ్ఞాన మేళా సంస్కృతి జ్ఞాన బోధ మాల జమ్మికుంట కేశవాపూర్ విద్యారణ్యవాసంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని రెండవ స్థానం లో బహుమతి సాధిం చారని పాఠశాల ప్రధానాచార్యులు పాలారం తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు పాఠశా లల ఆవరణలో ముగ్గురు విద్యార్థులను బహు మతులతో పాటు , శ్రీమద్భాగవద్గీత పుస్తకా లను పాఠశాల ప్రబంధ కారిణి బృందం అంద జేశారు.తదనంతరం వినాయక నవరాత్రులలో భాగంగా పూర్వ ఆచార్యుల బృందం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కార్య దర్శి బబ్బుల రవీందర్ , జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్ , సమితి ఉపాధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి , ప్రధానాచార్యులు పాలారం శ్రీలత, మాతాజీలు పాల్గొన్నారు.

# హాస్టల్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (నినాదం):** జమ్మి కుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు హాస్టల్ లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మంగళ వారం ఆకస్మి కంగా తనిఖీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ, ఎస్సీ హాస్టల్ బాలిక లు, డిగ్రీ, పీజీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. హాస్టల్ లో నిర్వహించే బోజన సదుపాయాలు, వండే ప్రదేశాలను, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం..

# భవిష్యత్తుకు బలమైన పునాది

### ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు సత్యప్రకాష్



**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (నినాదం):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బి. రమేష్ అధ్యక్షతన మంగళవారం వ్యక్తిత్వ వికా సం పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణు లు, గ్రాఫాలజిస్ట్ బొల్లంపల్లి. సత్యప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై 'వ్యక్తిత్వ వికాసం అంటే కేవలం మాట్లాడటం కాదు, మన ఆలోచనలు, ప్రవర్తన మరియు లక్ష్యాలపై స్పష్టత కల్గి ఉండటమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్ర మాలు విద్యార్థుల వ్యక్తిత్వాన్ని మెరుగు పరచడంలో కీలక పాత్ర, పోషిస్తాయని, అదే విధంగా ఉద్యోగ సాధనలో కూడా కీలక పాత్ర వహిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదేలుకుమార్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. రాజేంద్రం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు లోఖండే. రవిందర్, డాక్టర్ ఎంబాడి రవి, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డాక్టర్ మాధవి, ఉమాకిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, మమతా, డాక్టర్ సుష్మ, డాక్టర్ రవిప్రకాష్, సాయి. రమేష్, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికంగా బచ్చుశివన్న పుట్టినరోజు వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (నినాదం) :** జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, శ్రీ రామ సాయి మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఇల్లంతకుంట ప్రధాన కార్యదర్శి బచ్చు శివకుమార్ (శివన్న) జన్మదిన వేడుకలను ఆధ్యాత్మిక పరంగా నిర్వహించుకున్నారు. చారిటబుల్ ట్రస్ట్ లో బాబా శతాబ్ది సందర్భంగా.. మంగళవారం జమ్మికుంట పట్టణంలో 108 ప్రదేశాలలోని ఇండ్లలో, ఇండస్ట్రీలలో.. నర్మదా బాణ శివలింగాన్ని తీసుకువచ్చి ఆ ప్రాంగణాన్ని శివమయం చేసుకుంటూ.. శివనామ స్మరణ చేశారు. కార్యక్రమానికి కరీంనగర్ రైస్ మిల్లర్స్ మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్, వ్యాపారులు బచ్చు వీరంగం, ముక్క శివకుమార్, జడల రామలింగం, చందా విశ్వనాధ్, డాక్టర్ సత్యం, రాజేంద్రప్రసాద్, కమిటీ సభ్యులు ఇతర సత్యసాయి సేవా సమితి భక్తులు, పట్టణ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

# సీఎం డౌన్ డౌన్ నినాదాలతో దద్దరిల్లిన గాంధీ చౌక్

ప్రజల దృష్టి మళ్లించేందుకే
కేసీఆర్‌పై సీబీఐకి కేసు
అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు
బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి రమేష్
జమ్మికుంటలో గులాబీ పార్టీ లీడర్ల భారీ ధర్నా





**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (నినాదం):** బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి రమేష్ ఆధ్వ ర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ.. కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు నివేదికలు చూపెడుతూ.. బీఆర్ఎస్ పార్టీని బదనాం చేస్తున్నారని ఆరోపిస్తూ.. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో సుమారు 200 మంది కార్య కర్తలు, నాయకులు ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాలు చేస్తూ..మీ రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నాయకులు రమేష్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వం రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు యూరి యా కోసం రోడ్ల మీదికి వచ్చి ప్రభుత్వం పై నిరసనలు తెలుపుతుంటే.. దానిని పట్టిం చుకో కుండా ప్రజల దృష్టిని మరల్చడానికి కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డం పెట్టుకొని సిబిఐ ద్వారా కేసులు బనాయించి భయభ్రాం తులకు గురిచేయాలని చూస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాల పురిటి గడ్డ నుండి పుట్టిందని, ఇలాంటి కేసులకు భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. నిజాలు నిలకడ మీద తెలుస్తాయని, నిప్పుకు చెదలు పట్టదని, ప్రపంచ దేశాలు సైతం కాళేశ్వరం ప్రాజెక్టును అభినందిస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం తమ పబ్బం గడపడానికి బీఆర్ఎస్ నాయకుల పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలే కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతమని కితాబు ఇస్తుంటే.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ ల పై తప్పుడు కేసులు నమోదు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. కేంద్రంలో బిజెపితో చీకటి ఒప్పందం చేసుకొని..తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని ఎదిరించే దమ్ము లేక ఇలా వక్రమార్గాన పార్టీ నేతలపై ఆధారాలు లేని కేసులు బనాయిస్తూ.. లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

**బీఆర్ఎస్ నేతలను స్టేషన్‌కు తరలించిన పోలీసులు**

తమ నాయకుడు కేసీఆర్ పై సిబిఐ ఎంక్వయిరీ నిరసిస్తూ.. ఒక వైపు వర్షం పడుతున్నా గులాబీ పార్టీ నేతలు సుమారు గంటసేపు తమ ధర్నాను కొనసాగించారు. అప్పటికే పోలీసులు అక్కడికి చేరుకొని వారిని వారించినప్పటికీ వారు వినకపోవడంతో.. జమ్మి కుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తన సిబ్బందితో వచ్చి బలవంతంగా బీఆర్ఎస్ నేతలను లాక్కొని జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం వారితో సంతకాలు తీసుకొని వదిలిపెట్టారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ కౌన్సిలర్లు గాజుల భాస్కర్, దయ్యాల శ్రీనివాస్, బోగం వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి తోపాటు నాయకులు పర్లపల్లి రమేష్, మంద రాజేష్, మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ, బీఆర్ఎస్వీ నాయకులు కొమ్ము నరేష్, వజ్జపల్లి రాజు, కొండ అర్జున్, పిఎసిఎస్ డైరెక్టర్ తిరుపతిరావు తోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానేరు రివర్ ఫ్రంట్ భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, సెప్టెంబర్ 2(నినాదం):**మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణంలో భాగంగా నదికి ఇరువైపులా ఉన్న ప్రైవేటు వ్యక్తుల నుండి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయా లని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశిం చారు. ప్రైవేట్ భూముల సర్వే నెంబర్లు, భూ సేకరణ విస్తీర్ణం తదితర అంశాలపై ఇరిగేషన్ రెవిన్యూ, అధికా రులతో చర్చించారు. సేకరణ ప్రక్రియ ఏ దశలో ఉందో అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ఈ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, ఆర్డీవో మహేశ్వర్, ఇరిగేషన్ డీఈలు వేణుగోపాల్, సంతోష్ పాల్గొన్నారు.

# అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ



**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (నినాదం):**అపర భద్రాద్రిగా పేరుపొంది ఇల్లంతకుంట మండల కేంద్రంలోని అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సంస్థ నిర్వహకులు మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సరస్వతి పూజ నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సుమారు 300 మందికి మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాసం నాగేష్, గుండా కేదారి, గుండా అన్వేష్, కడెం వేణు, మాడిశెట్టి రాంబాబు, కుంభంపాటి శివశంకర్, తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు వైఎస్ఆర్

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య



**హుస్నాబాద్ సెప్టెంబర్ 2 (నినాదం) :** అక్కన్నపేట మం డల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపర భగీరధుడు వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం ఆయన పరితపించేవారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొని యాడారు. ప్రతి పేదవాడి గుండెల్లో ఉన్నారని, రాష్ట్రంలో మైనారిటీ లకు 4% రిజర్వేషన్ అమలు చేశారని, అపదలో ఫోన్ చేస్తే 108,104 కుయ్ కుయ్ అంటు ప్రతి గ్రామం లో పేదల చెంతన ప్రత్యక్షం అవుతున్నాయంటే అది వైయస్సార్ చలువే అన్నారు.నాయకులు ముత్యాల సంజీవ రెడ్డి, రవి నాయక్, పాండ్రాల దాము, నాయకులు,కార్యకర్తలు , అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 2 (నినాదం):** మహిళలు ఆర్థికంగా అభివృద్దే చెందాలని, రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సుద్దుదేశంతో మహిళలు ఆర్థిక లావాదేవీలను పెంచు కుంటూ, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పెంచడానికి మహిళా సంఘాలు ముందుండి నడుస్తున్నాయని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా పట్టణ సమాఖ్య మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మహ మ్మద్ అయాజ్, ఏడిఏంసి మల్లీశ్వరి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని, పట్టణ జనాభాలో మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, వారు సొంత కాళ్లపై నిలవడానికి, వారు ఆర్థికంగా ఎదగడానికి సొంతంగా తీసుకున్న లోన్ లతో కొత్త వ్యాపారం చేసి, ఆర్థికంగా ఎదుగుతున్నారని, మహిళలు తయారు చేస్తున్న వస్తువులకు ఎలాంటి పబ్లిసిటీ లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని, ఇప్పుడు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులు, వారు వాడే వస్తువులను స్వయంగా అడిగి తెలుసుకున్నామని ఆయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలుగా ఉన్న ప్రతి ఒక్కరు దానిని పబ్లిష్ చేయాలని అయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలు తీసుకున్న లోన్ ను సద్వినియోగం చేసుకొని, కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు 2024-25 ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. ముందుగా జీవితాన గెలుపొందిన ప్రార్థన గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజి రెడ్డి, పట్టణ సమాఖ్య కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీతా, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### నిమజ్జన ప్రాంతాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, సెప్టెంబర్ 2(నినాదం) :** గణేష్ నిమజ్జన ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి గణేష్ నిమజ్జన ప్రాంతాలైన మానకొండూర్ చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5న నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, తగిన సామర్థ్యంతో ఉన్న క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన మరమ్మతులు తక్షణం చేసేందుకు నిపుణులను అందుబాటులో ఉంచాలన్నారు. చెరువులో బోట్లను, ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, గణేష్ నిమర్జనం నేపథ్యంలో నగరంలో, నిమజ్జన ప్రాంతాల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా దారి మళ్లింపు, వన్ వే వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరిగేలా అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్, సిపి నిమజ్జన ప్రాంతాలను, చెరువు పరిసరాలను డ్రోన్ సాయంతో పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి నాయకులు రాధాకృష్ణారెడ్డి, రమేష్ విద్యాసాగర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు

సాగు నీటి ప్రాజెక్టులు, విద్యా,
వైద్య వ్యవస్థలను స్థాపించిన వైఎస్ఆర్
కోమిటీ రెడ్డి నరేందర్ రెడ్డి, నగర కాంగ్రెస్
అధ్యక్షులు, సుడా చైర్మన్‌డిసిసి వర్కింగ్
ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 2(నినాదం):**దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చేసిన సేవలలో భాగంగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్ మానేరు ప్రాజెక్టు, వరద కాలువ, కొండగట్టు జేఎన్టీయూ, మంథని జేఎన్టీయూ, శాతవాహన యూనివర్సిటీ, పాలిటెక్నిక్ కాలేజ్ లను స్థాపించి ఈ విధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్ని రంగాలలో ఈ జిల్లాను అభివృద్ధి చేసి ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారు, ఆనాడు రైతుల ఆత్మహత్యలను గుర్తించి ఒక్క సంతకంతో రైతు రుణ మాఫీ చేయడం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఫీజు రియంబర్స్మెంట్, పేద ప్రజలకోసం ఆరోగ్య శ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఇందిరమ్మ ఇండ్లు ఈ విధంగా వారు ప్రవేశపెట్టిన పథకాలతో పాటు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మరెన్నో ప్రజాప్రయోజన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వైయస్ఆర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకు వెలుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువయ్యేలా సేవ చేస్తున్నారని, ఈ సందర్భంగా వైయస్సార్ ను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి ఆంజనేయులు గౌడ్ శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్, వెన్న రాజ మల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కలువల రామచందర్, మాదాసు శ్రీనివాస్,పెద్దెల్లి ఆంజనేయులు, వెన్నం రజిత రెడ్డి, ముస్తాక్, ఆహమ్మద్ అలీ, బొబ్బిలి విక్టర్,మహమ్మద్ చాంద్, దన్ను సింగ్, కుర్ర పోచయ్య, తోట ఆంజనేయులు, నెల్లి నరేష్, కుంభాల రాజ్ కుమార్, అబ్దుల్ బారి, చింతల కిషన్ పటేల్, మూల జైపాల్,సుంకరి గణపతి, షబానా మహమ్మద్ హనీఫ్, ఆస్తపురం తిరుమల, రాచర్ల పద్మ, వంగల విద్య సాగర్, కర్ర రాజశేఖర్, నూనె గోపాల్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, హస్తపురం రమేష్, బషీరుద్దీన్, మిరాజ్ డాన్, సుకూర్,వసీం,శ్రీనివాస్ రెడ్డి,జొన్నల రమేష్,జీలకర్ర రమేష్, హిజ్రా, శివ,బత్తిని చంద్రయ్య గౌడ్, సిరిపురం నాగప్రసాద్, శ్రీరాముల రమేష్, అక్బర్, నాగుల సతీష్, మామిడి సత్యనారాయణ రెడ్డి, షహేన్షా, కిరణ్ రెడ్డి, శిల్ప, అష్రాఫ్, తదితరులు పాల్గొన్నారు.

### పోకిరిల నుండి మహిళా విద్యార్థినిలకు

# రక్షణ కల్పించాలని ఏసీపీకి ఏబీవీపీ వినతి

### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంసాని రాకేష్



**హుస్నాబాద్ సెప్టెంబర్ 2 (నినాదం) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఏసీపీ సదా నందం కి మహిళా విద్యార్థులకు ఆకతాయిలు పోకిరిల నుండి రక్షణ కల్పించాలని విన్నతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంసాని రాకేష్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల మరియు మాడల్ జూనియర్ కళాశాల విద్యార్థినులను ఆకతాయిల నుండిరక్షించుటకొరకై హుస్నాబాద్ నగరంలోని స్థానిక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు పోకిరీల వలన అభద్రతాగా భావిస్తున్నారని హుస్నాబాద్ నగరానికి నలుమూలల నుంచి వందల సంఖ్యలో విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నటు వంటి పరిస్థితి అందులో ఎక్కువ సంఖ్యలో మహిళా విద్యార్థినులే కావున స్థానిక గ్రామ పంచాయతీ బస్టాండ్ నుండి హుస్నాబాద్ బస్టాం డ్ కు విద్యార్థులు కళాశాలకు వెళ్లే సమయంలో మరియు తిరిగి ఇంటికి వెళ్లే సమయాలలో ఆకతాయిల వేధింపులకు గురవుతున్నం దున మహిళా విద్యార్థినుల రక్షణకై పెట్రోలింగ్ పోలీస్ బృందం వారితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకొని మహిళా విద్యార్థినలను ఆకతాయిల నుండి రక్షించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చరణ్,నగర ఉపాధ్యక్షులు రాజు. రాహుల్,నగర సంయుక్త కార్యదర్శి అంజి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి



**నర్సంపేట, సెప్టెంబర్ 2(నినాదం):** జన హృదయ నేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రిడా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిపలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పాలన రామరాజ్యం తలపించింద న్నారు. పేదల కోసం చివరి శ్వాస వరకు పరితపించిన నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. సంక్షేమమే ప్రధాన ఎజెండాగా,కార్యకర్తలే సైనికులుగా, కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా పని చేసిన గొప్ప నాయకుడు వైఎస్ఆర్ అన్నారు. సంక్షేమ పథకాల రారాజు, అలుపెరుగని పథకాల నిర్మాత ప్రజా సంక్షేమమే శ్వాసగా పాలన సాగించారని పేర్కొన్నారు. ముచ్చటైన పంచెకట్టుతో, నిలువెత్తుతెలుగుద నంతో, ఎన్నటికీ మరుపురాని నాయకుడు ఆ మహానేత వైయస్ఆర్ ప్రజల గుండెల్లో కొలువైనారని, చెదిరిపోని చిరునవ్వు ఆయన సొంతమన్నారు. పరిపాలనలో ఆయనది ఒక నవశకమని,ఒక ప్రయాణం మిగిల్చింది మాకు తీరని శోకమని,ఉమ్మడి రాష్ట్రంలో మేటి నాయకుడు, ప్రజా బాంధవుడు, మరుపురాని మహానేత డా!! వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట పట్టణ మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి,నర్సంపేట మండలం అధ్యక్షులు కత్తి కిరణ్, నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ దక్క శ్రీను,నర్సంపేట పట్టణ కార్యదర్శి చిప్ప నాగ,నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, గజ్జి రాజు, లక్కాసు రమేష్, నాగెల్లి సారంగం, పొన్నం నరసింహారెడ్డి, కొప్పు అశోక్, బాణాల శ్రీను, మెరుగు కిరణ్, మహిళ నాయకురాలు హసీనా, గాజుల రమేష్, గండు గిరి, బిట్ల మనోహర్, పాతార బోయిన చంద్ర మొగిలి, మేడం కుమార్, ఎండి సర్వర్, దేశీ సాయి పటేల్, మహిళా నాయకులు, కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం 250 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం**

**మంత్రి ఉత్తమ్ కుమార్**



**కోదాడ,సెప్టెంబర్ 2(నినాదం):** గ్రామీణ ప్రాంతాలకు చెందిన బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించెందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర నీటీపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి చిలుకూరు మండలం, సీతారామపురం వద్ద 167 జాతీయ రహదారి నుండి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాల వరకు 10 కోట్ల రూపాయలతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిలుకూరు మండలం చరిత్రలో నిలబడే విధంగా 250 కోట్ల రూపాయలతో బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించడం జరుగుతుందని, గతంలో పాఠశాల నిర్మాణానికి ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందని ,కానీ రోడ్డు వసతి సరిగ్గా లేకపోవడంతో నిర్మాణ పనులు ఆలస్యమవుతున్నాయని గమనించి వెంటనే జాతీయ రహదారి 167 నుండి,యంగ్ ఇండియా పాఠశాల వరకు రోడ్ నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సుమయంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం అందించెందుకు జవహర్ నవోదయ పాఠశాలలను ప్రారంభించడం జరిగిందని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో గతంలో చల్వకుర్తి లో ఒక పాఠశాల మంజూరు అయిందని, ఇప్పుడు కోదాడలో కె.ఆర్. ఆర్ డిగ్రీ కాలేజీ వద్ద జవహర్ నవోదయ పాఠశాలను మంజూరు చేయడం జరిగిందని,ఈ విషయమై ఇటీవలే కోదాడ ఎమ్మెల్యే తో రివ్యూ చేయడం జరిగిందని అన్నారు. హుజూర్ నగర్ పట్టణం లో శిథిలావస్థలో ఉన్న జూనియర్, డిగ్రీ కాలేజీ కు 7.5 కోట్ల రూపాయలు జూనియర్ కాలేజీ నూతన భవనం,4.5 కోట్ల రూపాయలతో డిగ్రీ కాలేజీ నూతన భవన నిర్మాణం చేయటం జరుగుతుందని, చింతలపాలెం లో కేజీబీవీ 4 కోట్ల రూపాయలతో నూతన భవనం నిర్మించడం జరిగిందని, కోదాడ హుజూర్నగర్ లో రెండు ఐటిఐ కళాశాలలు,హుజూర్నగర్లో ఏటీసీ సెంటర్ అదేవిధంగా వృత్తి నైపుణ్యాలు పెంపొందించేందుకు మునగాల మండలంలో న్యాక్ సెంటర్ 10 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని ఇలా కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలను విద్యా రంగంలో ముందంజలో ఉంచేందుకు తన వంతు కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ , జిల్లా ఎస్పి కే. నరసింహ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీఓ సూర్యనారాయణ,ఆర్ బి ఈ ఈ సీతారామయ్య,డి ఈ పవన్,తహసీల్దార్ ధ్రువ కుమార్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సముచిత గౌరవం కల్పించాలి

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన రాయపూడి వెంకటనారాయణ**



**కోదాడ,సెప్టెంబర్ 2(నినాదం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు తమ శక్తివంచన లేకుండా కృషి చేశారని, వారికి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని ఉమ్మడి నల్గొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాయపూడి వెంకట్ నారాయణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన కోదాడ అభివృద్ధి పనులకు విచ్చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఉద్యమం కోసం ఎందరో ప్రాణ త్యాగం చేశారు మరి కొందరు తమ కుటుంబ జీవితాన్ని వదులుకున్నారని వారిని ఆదుకుంటామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఉన్నారు. కానీ అది అమలుకు నోచుకోవడం లేదన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

# రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం

**రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం**

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి**



**మల్హర్ సెప్టెంబర్ 02 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్ర కొయ్యూరు లోని పత్రిక విలేకరుల సమావేశంలోని తెలంగాణ ప్రజా ఫ్రంట్ టీపీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి మాట్లాడుతూ రైతులు యూరియా కోసం గంటల తరబడి లైన్లో నిలబడిన పూర్తిస్థాయిలో రైతులకు సరిపడా దొరకడం లేదు ఒక లారీ లోడ్ రావడానికి వారం పట్టింది వచ్చిన లారీ యూరియా రైతులకు ఏమాత్రం సరిపోలేదు ఒకటి రెండు బస్తాల తో సరిపెట్టుకున్న మన్న దొరకని యూరియా రైతులు నిరాశతో వెనుతిరిగి పోతున్నారు మళ్లీ లారీ వస్తదని చిట్టీలు ఇచ్చిన లారీ రావడానికి వారం పడతదో పది రోజులు పడుతదో అని రైతులు నిరాశ చెందుతున్నారు రైతులకు సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి స్థాయిలో యూరియా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం వర్షాకాల సీజన్లో రైతుల పంటలు ఎర్రబడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అయినప్పటికీ సరిపడా యూరియా అందించడంలో విఫలమైంది భూపాలపల్లి జిల్లా ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేసి తక్షణమే ఈ కాటారం డివిజన్ ప్రాంత రైతులకు సకాలంలో లారీ వచ్చే విధంగా చర్యలు తీసుకొని మిగిలిన రైతులకు యూరియా పంపిణీ చేయాలని అన్నారు రైతులందరికీ యూరియా సరఫరా చేయాలని రైతులను ఈ విధంగా ఇబ్బంది చేస్తే రానున్న రోజుల్లో ఉద్యమాలు తప్పవని. హెచ్చరించారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**నర్సంపేట, సెప్టెంబర్ 2(నినాదం):** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నర్సంపేట పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. నియోజకవర్గం ఇంచార్జి శివకోటి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి పంచడం జరిగింది. ఈ సందర్భంగా శివకోటి మాట్లాడుతూ అధిష్టానం సూచనల మేరకు గ్రామీణ స్థాయిలో బలోపేతం చేస్తానన్నారు. క ర్యాలయంలో నియోజకవర్గంలో సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు 5 లక్షలు ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఓర్సురాజేందర్, గంగుల రంజిత్,ఊడుగుల క్రాంతి కుమార్, షేక్ హుస్సేన్, రొడ్డ శ్రీకాంత్, గాండ్ల అరున్,డేవిడ్,కార్తీక్, లహరి, మిలాన్, రమేష్, రిత్విక్రాంబాబు, నాగరాజు, రనదీప్, రవి, భార్గవ్, సతీష్, సందీప్, రాజు, రాకేష్ భరత్,పవన,శివ, బాలాజీ పాల్గొన్నారు.

# చండూరు పట్టణంలో నిరసన, బైక్ ర్యాలీ

**కాళేశ్వరం పట్ల కక్షపూరిత వైఖరిపై కూసుకుంట్ల ఘాటు విమర్శలు**



**మునుగోడు సెప్టెంబర్ 2 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం,చండూరు పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ మునుగోడు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మందుల సత్యం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడింది. వర్షం కురుస్తున్నా, వర్షంలో తడుచుకుంటూ బైకులపై నినాదా లు చేస్తూ గులాబీ జెండాలతో వీధులన్నీ ఊగిపో యాయి. ఈ నిరసన కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గ,మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతులకు జలవరప్రదాయం అని పేర్కొన్నారు. గోదావరి నది జలాలను తెలంగాణ రైతులకు అందించాలన్న గొప్ప సంకల్పంతో కేసీఆర్ నిర్మించిన ఈ మానవ నిర్మిత ప్రాజెక్టు లక్షల ఎకరాలకు సాగునీరు అందించి, లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండేలా చేసిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్లనే తెలంగాణ దేశంలో పంజాబ్ను తలదన్నే స్థాయిలో ధాన్య ఉత్పత్తిలో ముందుకు వచ్చిందని కూసుకుంట్ల గట్టిగా వివరించారు. కాళేశ్వరం కమిషన్ పూర్తిగా రాజకీయ ప్రేరేపితంగా ఏర్పాటు చేయబడిందని ఆయన విమర్శించారు. పీసీ ఘోష్ సమర్పించిన 600 పేజీల నివేదికను కేవలం 60 పేజీలుగా సంక్షిప్తం చేసి, అందులో కేవలం 6.5 కోట్ల అవినీతి జరిగిందని పేర్కొనడం ద్వారా ప్రజా ప్రతినిధులపై ఎటువంటి ఆరోపణలు లేవని స్పష్టమవుతుందన్నారు. అప్పుడు ఆ కేసును సీబీఐకి అప్పగించాల్సిన అవసరం ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. దేశ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా ఉన్నప్పటికీ, అధికారంలో ఉన్న బీజేపీపై ఈడీ, సీబీఐ వంటి సంస్థలు కేంద్ర ప్రభుత్వ జేబులో వేసుకున్నట్లు పనిచేస్తున్నాయని అని ధ్వజమెత్తారు. అలాంటప్పుడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తమ చిత్తశుద్ధి కోసం సీబీఐకి అప్పగిస్తామంటూ మాయమాటలు చెప్పడమేంటని మండిపడ్డారు. "కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధకు డు. ఆయన ధర్మం, న్యాయం ఎక్కడుంటుందో, తెలంగాణ ప్రజలు కూడా అక్కడే ఉంటారు. అందుకే ఈ తప్పుడు కమిషన్లు ఎప్పటికీ నిలబడవు" అని కూసు కుంట్ల ధైర్యంగా పేర్కొన్నారు. చండూరు పట్టణంలో గులాబీ శక్తి తన సత్తా చాటగా, వర్షంలోనూ తగ్గని ఈ నిరసన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహాన్ని బహిర్గతం చేసింది.... హైకోర్టు ఈ కమిషన్పై తాత్కాలిక స్టే ఇచ్చిన విషయం కూడా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. "కాళేశ్వరం మీద కక్ష పూరిత ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా, సత్యం వెలుగులోకి వస్తుందని తెలంగాణ రైతుల జీవనాడి అయిన ఈ ప్రాజెక్టు ఎప్పటికీ నిలిచిపోతుందని, మళ్లీ తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం రావడం ఖాయం" అని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ధైర్యంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 02(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామ విలాస్ బజార్ సునార్ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విఘ్నేశ్వరుని ఎంతో ఘనంగా పూజించుకుంటారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం లాగానే బుధవారం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నారు. కావున భక్తులందరూ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సునార్ సంఘం వారు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాలి బాలాజీ,మాలి ప్రతాప్ సింగ్,మాలి రాంసింగ్,మాలి చరణ్ సింగ్,విజయ్, గణేష్,గోగునాద్ దౌలత్రామ్,మునవర్ నాగేశ్వర్ రావు, తునగర్ సైదుల్,తునగర్ విజయ్,మౌర్య పరమేష్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు




**నల్లబెల్లి సెప్టెంబర్ 2(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలుఈరోజు మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అపర భగీరథుడు రైతు బాంధవుడు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దూరి తిరుపతిరావు నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వై నాల అశోక్ ఇఫ్తార్ శేఖర్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కుటుంబ రఘుపతి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బౌ సింగ్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెంతల కొమరారెడ్డి మండల కార్యదర్శి జిల్లా మునీందర్ జెట్టి రామ్మూర్తి బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు కుచాల రాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్ వెంగళ దాస్ రమేష్ జంగిలి మోహన్ బండారి రమేష్ మధు నాయకులు చిట్యాల ఉపేందర్ రెడ్డి పోగుల కుమారస్వామి రవీందర్ రావు అర్షం యాకయ్య బిక్షపతి ప్రభాకర్ మల్లయ్య ఇమ్మడి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళల సామూహిక కుంకుమ పూజలు



**మల్హర్ సెప్టెంబర్ 02 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో శ్రీ శివ పంచయాతన సహిత భక్త ఆంజనేయ స్వామి ఆలయములో గణపతి నవరాత్రుల సందర్భంగా ఆలయ పూజారి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మహిళలు భక్తి శ్రద్ధ లతొ కుంకుమ పూజలు నిర్వహించారు మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి పాల్గొని తమ పిల్ల పాపల ను చల్లగా చూడాలని సిద్ధి వినాయకుడిని వేడుకున్నారు.

## యూరియా కోసం రైతులు రోడ్డు పై వంటా వార్పు



**నర్సంపేట, సెప్టెంబర్ 2(నినాదం):** గత కొన్ని రోజులుగా ప్రభుత్వం యూరియా సరఫరా చేయకపోవడంతో అసంతృప్తితో ఉన్న రైతులు రోడ్డుపై వంటా, వార్పు ఖానాపురం మండలం బుదరావుపేట గ్రామంలో మంగళవారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు వేకువజామునుంచే క్యూ లైన్ లో నిలబడిన ఒక బస్తా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం డివిజన్ లోని ఆరు మండలాలలో పిఏసిఎస్, రైతు వేదికల వద్ద బారులు తీరిన వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. శాంతియుతంగా యూరియా కోసం రాస్తారోకో, ధర్నాలు చేపట్టిన ఆందోళనలు నెక్కొండ, ఖానాపురం మండలాలలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డయి. ఖానాపురం మండలం బుదరావుపేట గ్రామ రైతు వేదిక వద్ద 365 జాతీయ రహదారి పైన వంటా, వార్పు చేస్తున్న మహిళా రైతులను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీస్ లు సంయమనం పాటించడంతో ఎ లాంటి సంఘటనలు జరుగలేదు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు




**నల్లబెల్లి సెప్టెంబర్2( నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో లెంకలపల్లి గ్రామ అనుములపల్లెకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరికలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు నిలదీయాలి.

**నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్న గెలిచిన ఎమ్మెల్యే**

20 నెలలుగా నల్లబెల్లి మండలంలోని ఒక్క కొత్త రోడ్డు పనులు ప్రారంభం కాలేదు గెలిచిన శాసనసభ్యుడు నేను తెచ్చిన రోడ్లను రద్దు చేస్తున్నాడు రైతులకు సరైన సమయంలో సరిపడా యురియా అందించడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ రైతులకు బాకీ ఉన్న రైతు భరోసాను వెంటనే చెల్లించాలి అసంపూర్తిగా చేసిన రుణమాఫీని తక్షణమే పూర్తి చేయాలి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీలు క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలవరంలో వైఎస్ఆర్ వర్ధంతి



**కోదాడ, సెప్టెంబర్ 2(నినాదం):** మండల పరిధిలోని పాలవరం గ్రామంలో వైయస్ఆర్ అభిమానులు వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. మట్టపల్లి రామకోటయ్య, మట్ట పల్లి ప్రభాకర్,మట్టపల్లి నరేష్, మట్టపల్లి వెంకటాద్రి,అక్కినపల్లి ఉపేందర్,శ్రీనివాస్,వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పైన కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా



**నర్సంపేట, సెప్టెంబర్ 2(నినాదం):** బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశం మేరకు డివిజన్ వ్యాప్తంగా మంగళవారం ధర్నా చేపట్టారు. డివిజన్ లోని చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చంద్రబాబు, బీజేపీ డైరెక్షన్లో కేసీఆర్ పై కుట్ర చేస్తున్నారన్నారు. కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానిం చినట్లేనన్నారు. తెలం గాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరా డిన కేసీఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. కమిషన్ నివేదికపై మాట్లాడేం దుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కి ప్రయత్నం చేస్తుందన్నారు. మాజీ ఎంపీపీ, సొసైటీ చైర్మన్లు, మండల అధికార ప్రతినిది, మండల ఉపాధ్యక్షులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు,సొసైటీ డైరెక్టర్లు, మండల ప్రధాన కార్యదర్శిలు, మండల ప్రచార కార్యదర్శిలు, కార్యద ర్శులు, మండల యూత్ ప్రెసిడెంట్, మండల మాజీ ప్రజా ప్రతి నిధులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటి సీలు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి

**గర్భిణులకు సుఖప్రసవాలు ప్రభుత్వ హాస్పిటల్ లో జరిగేలా చూడాలి**

**వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర్ రావు**



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 02(నినాదం న్యూస్):** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ సమీక్షా సమావేశానికి మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర్ రావు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. డాక్టర్ నాగేశ్వర్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రతి రోజు జరిగే కార్యక్రమాలపై సమీక్షా తీసుకోవడం జరిగింది. డాక్టర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వం దవాఖాన లో మొదటి మూడు నెలలో నమోదు అయ్యే విధంగా,ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని,ప్రతి బుధవారం మరియు శనివారం ల లో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్పకుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు. అదేవిధంగా టీబి జబ్బు ఉన్న వారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. ఆసంక్రమిక వ్యాధులైన బిపి, షుగర్,ఉన్న వారికి మందులు అందజేయాలన్నారు. తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు. అదే విధంగా ప్రతి మంగళవారం,శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లోవైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి,పల్లె దవాఖాన సిబ్బంది డాక్టర్ స్వామి,సిరి, సాయిశ్రీ, ఝాన్సీ,ఉపేంద్ర, సతీష్, సౌజన్య,అఖిల,తరణి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల, మంగమ్మ,సూపర్వైసోర్ కృష్ణ, ఆచార్యులు,సుదర్శన్, లక్ష్మి,మాధవి, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**కోదాడ,సెప్టెంబర్ 2(నినాదం):** కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమపంగు రాధాకృష్ణ, జిల్లా కోశాధికారి గుండు సురేష్ ,మండల అధ్యక్షులు డేగ హనుమంతు లు అన్నారు. ఈ మేరకు సోమవారం అనంతగిరి ఎంపీడీవో హరి సింగ్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ... మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అసెంబ్లీ సమావేశాలలో 51 జీవోను సవరించాలని ఒకటో తారీఖునే గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల జీతాలు చెల్లించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని కార్మికులందరికీ ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి కావాలి

**కలెక్టర్ శ్రీ.హర్ష**

**నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి**

**మొక్కల సంరక్షణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలి**

**ఇందిరమ్మ ఇండ్ల,వన మహోత్సవం కార్యక్రమం పై అధికారులతో సమీక్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 02 (నినాదం):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందు జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల, వన మహోత్సవం కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి క్రింద జిల్లాలో ఇప్పటి వరకు 4031 ఇండ్ల మార్కింగ్, 1892 ఇండ్ల బేస్మెంట్,414 ఇండ్లు స్లాబ్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయిందని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన 1579 ఇందిరమ్మ ఇండ్లు మార్కింగ్ పెండింగ్ లో ఉందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ రావడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100 శాతం మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు.హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు,పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్ధిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని,ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు. వన మహోత్సవం క్రింద నాటిన ప్రతి మొక్కకు సహాయార్థం కర్ర,ట్రీ గార్డ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
మొక్కల మొక్కల సంరక్షణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్గా ఫాగ్గింగ్ చేయాలని అన్నా రు.వర్షాల తర్వాత సీజనల్ వ్యాధుల వ్యాప్తి అధికం అవుతుందని, మండల పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండటా నికి వీలు లేదని అన్నారు.ఈ సమావే శంలో పీడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, జడ్పీ సీఈవో నరేందర్,జిల్లా పంచా యతీ అధికారి వీర బుచ్చయ్య,ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భూ దరఖాస్తుల పరిష్కారం వెంటనే పూర్తి చేయాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 02 (నినాదం):** భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖా స్తుల పరి ష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళ వారం సుల్తానాబాద్ తహసిలార్ కార్యాలయం ఆక స్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన సాధాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధన ల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్ధం చేసి పెట్టుకోవాలని , ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కారానికి చర్య లు తీసుకోవాలని కలె క్టర్ తెలిపారు.భూ భారతి పోర్టల్ కింద భూసమ స్యల పరిష్కారం కోసం వచ్చిన వివిధ రకాల దర ఖాస్తులు త్వరితగతిన పరిష్కారం చేయాలని, అ సైన్మెంట్ భూములకు పట్టాల కోసం వచ్చిన దర ఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బషీరుద్ది న్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**-లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 02(నినాదం):** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని ల యన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు స్పష్టం చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగాసుల్తానాబాద్ మం డల కేంద్రం లోని గణేష్ నగర్ గణేష్ మండపం వ ద్ద నిత్యం అన్నదానం చేస్తున్నారు.మంగళవారం సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి త్రివేణి తిరుమల్రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అ న్న ప్రసాద వితరణ నిర్వహించినారు.ఈ సంద ర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు జూపల్లి దం పతులను ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వలస నీలయ్య, జూలూరి అశోక్, దీకొండ భూమేష్ కుమార్,ఏరవె ల్లి సుధీర్ రావు, తమ్మనవేణి సతీష్, కట్ల సంపత్, కోడూరి వెంకటేశం,పూసల రామకృష్ణ ,పిట్టల వెంక న్న, ఆడెపు పాండురంగ, రాయిల్ల నవీన్, తాటిప ల్లి రాజు, ఉత్సవ సభ్యులు పురం హరికిషన్, బొ ల్లం అశోక్, పుసాల కృష్ణచారి, గుర్రాల శంకరయ్య, కోడూరి సతీష్, పడాల శ్రీరాములు,రెడ్డి సమ్మయ్య, మెరుగు సంపత్,అనంతుల యాదగిరి, మురళి, శ్రీనివాస్,సత్యం, బాపురావు, మెరుగు రవి పాల్గొ న్నారు.

## ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలి

**-పెద్దపల్లి ట్రాఫిక్ సి.ఐ అనిల్ కుమార్**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 2 (నినాదం):** ఆటోడ్రైవర్లు విధిగా యూని ఫాం ధరిం చాలని అలాగే తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పెద్దపల్లి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సూచించారు. కూనా రం కూడలి వద్ద ఆటోస్టాండ్ ఆటోడ్రైవర్లకు మంగళవారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడు తూ,ప్రజలను గమ్యస్థానాలకు చేర్చే సమయంలో మద్యం సేవించారా దని,తప్పని సరిగా ఆటోలకు ఇన్సురెన్స్ కలిగి ఉండాలని అన్నారు.ఆటోలను ఎక్కడ పడితే అక్కడ నిలుపరాదని,ఆటోలను నడి రోడ్డు పై నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోరాదని,విద్యాసంస్థలకు వినియోగించేవారు ఖచ్చితంగా నిబందనలు పాటించాలని స్పష్టం చేశారు. రోడ్డుపై ఆటోలను నిలపరాదని, భద్రతా నియమాలు పాటించని వారికి జరిమానాలు విధిస్తామని అనిల్ కుమార్ హెచ్చరించారు.ఆయన వెంట సిబ్బంది బొబ్బిలి శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు చోటు లేదు



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 02(నినాదం):** వినాయక నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేదని మండప నిర్వాహులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దపల్లి ఏ.సి.పి జి.గజ్జి కృష్ణ యాదవ్ సూచించారు. మంగళవారం స్థానిక ఎం.బి గార్డెన్ లో పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వినాయక మండప నిర్వాహుకులతో సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఏ.సి.పి మాట్లాడుతూ, వినాయక నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మండప నిర్వాహులకు తగు సూచనలు చేశారు. వినాయక నిమజ్జనం ఆనందంతో జరుపుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా చూసుకోవాలని, అలాగే పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏ.సి.పి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీ.ఐ ప్రవీణ్ కుమార్,పెద్దపల్లి టౌన్ ఎస్సైలు లక్ష్మణ్ రావు,నరేష్ లు,గణేష్ మండప నిర్వకులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

**పాఠశాల ప్రిన్సిపల్ వి. కవిత**

**గర్రెపల్లి బడిలో ఎన్నికల నోటిఫికేషన్**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 02(నినాదం):** పాఠశాల నుండి విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రోత్సహించేఅందుకేఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తున్నామని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. కవిత స్పష్ట చేశారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల లో ఎన్నికల నోటిఫికేషన్ ప్రిన్సిపల్ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, అధ్యక్ష, ఉపాధ్యక్ష పోటీ లు చేసే విద్యార్థులు ఏదో ఒక తరగతి కి చెందిన వారై ఉండాలి అని అన్నారు.నామినేషన్ ఫీజు 15 రూపాయలు, క్లాస్ ప్రెసిడెంట్ కు పది రూపాయలు చెల్లించాలనీ, నామి నేషన్ చివరి తేదీ 8, ఉపసంహరణ పదవ తేదీ, గుర్తుల కేటాయింపు 12 తేదీ, శనివారం 20 తారీకు ఎన్నికలు ఉదయం 10 గం టల నుండి 12 గంటల వరకు నిర్వహించబడున ని అన్నారు.అదే రోజున 1:30 నుండి 3 గంటల వ రకు కౌంటింగ్,అనంతరం అభ్యర్థులచేప్రమాణ స్వీ కారం ఉంటుందని పేర్కొన్నారు.రాజ్యాంగం, ప్ర జా స్వామ్యం అనే అంశంపై అవగాహన కల్పించడా నికి ఎన్నికలు ఉపయోగపడుతుందని అన్నారు.

## పలు గ్రామాల్లోని గణపతి మండపాలను సందర్శించిన తాళ్లపల్లి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 02(నినాదం):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవా రం సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల,కాట్నపల్లి కనుకుల, తొగర్రాయి,రామునిపల్లి,పూసాల గ్రామాల్లోని శ్రీ వినాయక మంటపాలను ఆశావహ అభ్యర్థి తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారి వెంట సుద్దాల,గర్రె పల్లి సింగిల్ విం డో చైర్మన్ లు జూపల్లి సందీప్ రా వు, గడ్డం మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ పాల రా మారావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ లు సూర శ్యామ్, మైలారం నారాయణ, గుర్రం సంపత్ గౌడ్, బి ఆర్ఎస్ శ్రేణులు పకీర్ యాదవ్, మొల్గురి అంజయ్య గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు క్యాదసీ చంద్ర మౌళి, కొయ్యా డ అరుణ్ గౌడ్,కల్వల నారాయణ, ఎరుకొండ ర మేష్ గౌడ్, తిరుపతి ,బండి మల్లికార్జున,గుర్రం శ్రీ ను ,రాజు, బిఆర్ఎస్ నాయకులు, యువత పాల్గొన్నారు.

## ఓటర్ల తుది జాబితా ప్రదర్శన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 02(నినాదం):** రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళ వారం కౌటాల ఎంపీడీవో కోట ప్రసాద్ ఆధ్వ ర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో 28 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డుల వారీ ఫోటో ఓటర్ల తుది జాబితా మరియు పోలింగ్ కేంద్రాల తుది జాబితా నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. మండలంలోని 28 గ్రామ పం చాయతీల్లో ఫోటో ఓటర్ల తుది జాబితాను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రదర్శించారని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్ రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ద్వారా ఉచితంగా కూరగాయ విత్తనాల పంపిణీ

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 2 (నినాదం):** గిరిజన రైతులు కూరగాయల సాగు ద్వారా మంచి ఆదాయం పొందాలి అని, వారికి కావలసినటువంటి సాంకేతిక సలహాలు, సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఏ ఉట్నూర్ ఉద్యాన అధికారి గుడిమల్ల సందీప్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గాదిగూడ మండల కేంద్రం లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు శిక్షణా కార్యక్రమం లో పాల్గొని వివిధ రకాల కూరగాయల సాగు గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 500 మంది ఆదిమ గిరిజన రైతులకు (కొలమ రైతులకు) ఐటిడిఏ ద్వారా సీసీడీపీ నిధులతో కూరగాయల మినీ కిట్స్ (చిరు సంచి) ఇవ్వడం జరిగిందని చెప్పారు. 10 రకాల కూరగాయలు కలిగినటువంటి ఈ కూరగాయల సంచి ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి శ్రీమతి ఖుష్బూ గుప్తా గారిలి చొరవతో ఇస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.సద్వినియోగం చేసుకునే రైతులకు మరిన్ని పథకాలను ఉద్యాన శాఖ ద్వారా వారికి అందజేసి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. తదుపరి గాదిగూడ మండలం సీద్వాయి గ్రామం లో ఐటీడీఏ సహకారం తో సాగు చేస్తున్న మామిడి తోట, కూరగాయల సాగు మరియు జంగుబాయి గూడా గ్రామం లో 15 మంది కలిసి సామూహికం గా సాగు చేస్తున్న కూరగాయ పంటల ను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో 20 మంది రైతులకు కూరగాయ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా సీపీఫ్ ఎన్జీఓ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ సత్యనారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్స్ శారుఖ్, దిలీప్, కవిత, సిబ్బంది శ్రీరామ్, సురేష్, న్యాను, అరుణ, అనసూయ, సీమతి, జగ్గారావు, అబ్దుల్, కొలాం రైతులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు నేనున్నా

**బిఆర్ఎస్ శ్రేణులకు భరోసా నిచ్చిన బాల్క సుమన్**

**కేసులకు భయపడొద్దు మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వం అధికారుల పేర్లను రాసి పెట్టుకోండి**



**చెన్నూర్ సెప్టెంబర్ 2(నినాదం):** చెన్నూర్ పట్టణానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నల్ల కండువాళ్ళతో భారీ ర్యాలీలో పాల్గొన్న సుమన్ ఘనంగా స్వాగతం పలికిన బి ఆర్ఎస్ నాయకులు అభిమాన నాయకుడి పోరాటానికి మద్దతుగా భారీగా తరలివచ్చిన బి ఆర్ఎస్ శ్రేణులు, బాల్క సుమన్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం ప్రజల గుండెల్లో స్థానం సుస్థిరం అని అన్నారు బాల్క సుమన్ చెన్నూరు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన చెన్నూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మంత్రి వివేక్ వెంకటస్వామి పై ఘాటు వ్యాఖ్యలు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి వివేక్ వెంకటస్వామి, సీఎం రేవంత్ రెడ్డి లపై ప్రశ్నల వర్షానికి కురిపించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలలో అన్నింటినీ ఇప్పటి వరకు మంజూరు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఎందుకు మంజూరు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు ప్రతి ఏటా చెన్నూరు నియోజకవర్గంలోని గోదావరి నది ముంపు ప్రాంతాల వల్ల పంట నష్ట పోకుండా, కరకట్ట నిర్మిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని ఇప్పటివరకు ఎందుకు నెరవేర్చలేదు చెప్పాలని మండిపడ్డారు గత ప్రభుత్వంలో గోదావరి వరద వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం కింద ఎకరాకి 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసిన వివేక్, ఇప్పుడు రాష్ట్రానికే ఒక మినిస్టర్ గా ఉన్న వివేక్ వెంకటస్వామి పంట నష్టం కింద 20 లక్షలు రూపాయలు రైతుకు ఎందుకు ఇవ్వలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు చెన్నూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే పూర్తి చేసి ప్రారంభించామని కూడా తెలిపారు వాటిలో కొన్ని అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను ఎందుకు నిలిపివేశారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు.గతంలో ఎన్నడూ లేనట్టుగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఎరువుల కష్టాలు ఎక్కువ అయ్యాయని తెలిపారు ఈ ర్యాలీలో భారీగా బి ఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



**చెన్నూర్ సెప్టెంబర్ 2 (నినాదం):** : చెన్నూరు పట్టణంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో యూరియా కోసం రైతులు రోడ్డుపైకి వచ్చారు చెన్నూరు ప్రధాన రహదారి అయిన ఐబీ చౌరస్తా వద్ద పెద్ద సంఖ్యలో రైతులు చేరి, రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయిస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా యూరియా బస్తాలను అందించాలనీ, లేనిపక్షంలో తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు పంటలు సాగు దశలో ఉన్న తరుణంలో యూరియా లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం రాకపోకలకు ఇబ్బంది కలగడంతో సమాచారం అందుకున్న పోలీసులు, సొసైటీ అధికారులు అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి నచ్చజెప్పారు చివరికి రైతులు నిరసనను విరమించుకొని గోదాం వద్దకు వెళ్లి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

### నష్టపోయిన ప్రతి రైతుకు

# నష్టపరిహారం అందిస్తాం : మంత్రి వివేక్

**-బ్యాక్ వాటర్తో దెబ్బతిన్న పంటను పరిశీలించిన మంత్రి వివేక్ వెంకటస్వామి**





**చెన్నూర్, (నినాదం):** చెన్నూర్ నియోజకవర్గంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటించారు ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు హామీ ఇచ్చారు చెన్నూరు మండలంలోని సుందరసాల గ్రామంలో కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు అనంతరం కోటపల్లి మండలం లోని అన్నారం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పంట పొలాలు దెబ్బతిన్న పత్తి చేనులను పరిశీలించారు రైతులను కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వర్యులు డా.వివేక్ వెంకటస్వామి ప్రత్యక్షంగా పరామర్శించారు వర్షానికి సైతం లెక్కచేయకుండా, వర్షంలో తడుస్తూ పొలాల్లోకి వెళ్లి పంట నష్టాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి రైతుల సమస్యలను శ్రద్ధగా విని వారి బాధను పంచుకున్నారు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి నష్ట పోయిన ప్రతి ఎకరా పంటను పరిశీలించారు పంట నష్టాలపై తక్షణ నివేదిక సిద్ధం చేసి, రైతులకు సహాయం అందించాలని కలెక్టర్ను ఆదేశించారు పరిహారం విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. రైతుల జీవనోపాధి కాపాడేందుకు ప్రభు త్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు కష్టకాలంలో అండగా ఉంటాయని గుర్తుచేశారు ప్రభుత్వం రైతుల పక్షాన ఎప్పటికీ నిలుస్తుందని పునరుద్ఘాటించారు అన్నారం రైతుల పంట నష్టంపై తక్షణ చర్యలు తీసుకుంటానని మంత్రి వివేక్ వెంకటస్వామి రైతులకు భరోసా ఇచ్చారు.

## మహిళలు సమస్యలపై నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 02(నినాదం):** జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామ న్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం , భరోసా టీం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలిపా రు. జిల్లా వ్యాప్తంగా ఆగస్ట్ నెలలో షీటీం ద్వారా 25 అవేర్నెస్ ప్రోగ్రా మ్స్, ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. చిన్న పిల్లలు, మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాష్మెంట్ కు గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయ న్నారు. ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564, కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# ఎమ్మెల్యే మెప్పు కోసమే పుట్ట మధు పై విమర్శలు

**మారుమూల పల్లెలు మంత్రికి కన్పించడం లేదా**

**పది మంది ముందు మోకరిల్లిన కొండ శంకర్ నీతి మంతుడా**

**మాజీ ఎంపీపీ పై బీఆర్ఎస్ నాయకుల ఫైర్**



**మంథని సెప్టెంబర్ 2( నినాదం):** మంత్రి శ్రీధర్బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబు మెప్పు కోసమే మాజీ ఎంపీపీ కొండ శంకర్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్పై విమర్శలు చేస్తున్నాడని విలోచవరం గ్రామశాఖ అధ్యక్షుడు కారంగుల సురేష్, యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మంథని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆనాడు రాజకీయాలకు దూరమైన కొండ శంకర్ను గుర్తించి ఎంపీపీ పదవి వచ్చి సమాజంలో గౌరవం లభించేలా చేసిన మా నాయకుడు పుట్ట మధూకర్ను విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు మరణాంతరం హైదరాబాద్లో ఉన్న శ్రీధర్బాబును తీసుకువచ్చి రాజకీయ ఓనమాలు నేర్పించి మా నాయకుడు కాదా అని ప్రశ్నించారు. ప్రతి పక్ష హోదాలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించినా, నీట మునిగిన పంటలను పరిశీలించినా తప్పు పట్టడం మీ అవివేకానికి నిదర్శనమన్నారు. ఒక నాయకుడికి ఉన్న అన్ని లక్షణాలు మా మధన్నకు ఉన్నాయని, ఒక ప్రాంతం వైపు వెళ్తే అ దిశగా ఉన్న ఊర్లను ప్రజలను కలిసి వారి కష్టాలను తెలుసుకోవడం మా మధన్న అలవాటు అని, ఆ దిశగానే తూర్పు మారుమూల ప్రాంతాలైన దమ్మూరు, నీలంపల్లి, ముకునూరు, సర్వాయిపేట స్తంబంపల్లిలాంటి గ్రామాల్లోపర్యటిస్తాడని అన్నారు. కానీ చదువుకున్న గొప్ప వ్యక్తి అని చెప్పుకునే మంథని ఎమ్మెల్యే మాత్రం ఎక్కడ కార్యక్రమం ఉంటే అక్కడికే వచ్చి తిరిగి వెళ్తాడే కానీ ఆ ప్రాంతంలోని గ్రామాల ప్రజలను ఏనాడు కలువలేదన్నారు. ఈ ప్రాంతంలో మా నాయకుడు 19 బ్రిడ్జిలు కట్టించాడని, మరి మీ నాయకుడు ఎందుకు కట్టించలేకపోయాడని ప్రశ్నించారు. మా నాయకుడు కట్టిన బ్రిడ్జిలపై రావడానికి మీ నాయకుడికి ఇష్టం లేదా అని ఎద్దేవా చేశారు. పది మంది ముందు మోకరిల్లిన కొండ శంకర్ తన రాజకీయ జీవితం గురించి గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని, ఎంపీపీ పదవి వచ్చిన తర్వాత ఏం చేశాడో అందరికి తెలుసని అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో అమర్చాల్సిన ఏసీని తన ఇంటికి బిగించుకున్నాడని ఆరోపించారు. అలాగే మాజీ ఎంపీటీసీ పెగడ శ్రీను ప్రశ్నించిన దానికి ఒక ఎంబీ రికార్డు మాత్రమే చూపించాడని, మరి మిగేతా రెండు ఎంబీల మాటేమిటన్నారు. ఆఖరుకు మా నాయకుడితో పెట్రోల్ పోయించుకుని హైదరాబాద్ పోయి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని మా నాయకుడిపైనే అసత్య ఆరోపణలు చేస్తావా అని అన్నారు. ఇక మీదట మా నాయకుడిని విమర్శిస్తే నీ బండారం మొత్తం బయటపెడుతామని, పంచాయతీల పేరిట ఏం చేస్తున్నావో ప్రజలకు వివరిస్తామని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, బడికల సతీష్, ఎరుకల రవి, పెగడ శ్రీనివాస్, పిల్లి సత్తయ్య, అసిఫ్, అడిచర్ల సమ్మయ్య తోపాడు తదితరులు పాల్గొన్నారు.


## పారిశుధ్య నిర్వహణలో భాగంగా డ్రైడే

**-తిర్యాణి మండల పరిషత్ అభివృద్ధి అధికారి**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 2( నినాదం):** ప్రజా సంక్షేమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణలో డ్రై డే నిర్వహించడం జరిగిందని తిర్యాణి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ వారం తిర్యాణి మండ లం పంగిడి మాధర గ్రామపంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణ నిమిత్తం గ్రామపంచాయతీ లోని హాబిటేషన్లలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తల సమన్వయంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, ప్రజలు తమ నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, దోమల వృద్ధిని అరికట్టాలని తెలిపారు. మండలంలోని గిన్నెదరి గ్రామంతో పాటు మిగతా అన్ని గ్రామపంచాయతీలలో డ్రై డే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ, అంగన్వాడి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# తుమ్మేటి.. విధేయతలో మేటి





**గల్లీ టు ఢిల్లీ అంచెలంచెలుగా ఎదిగిన నేత**
**కాంగ్రెస్ రాష్ట్ర, జాతీయ స్థాయి నేతలతో సత్సంబంధాలు**
**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గిరీకి వన్నె.**
**నేడు దివంగత నేత సమ్మిరెడ్డి వర్థంతి**
**నాన్న అడుగుజాడల్లో నడుస్తా..**
**అధిష్ఠానం ఆదేశిస్తే ప్రత్యక్ష రాజకీయాల్లోకి : ప్రవీణ్‌రెడ్డి**



**జమ్మికుంట, సెప్టెంబర్2 (నినాదం) :** ఆయన కుగ్రామం నుంచి వచ్చి స్వశక్తితో అంచెలంచెలుగా ఎదిగి తను పుట్టి పెరిగిన, నివసించిన ప్రాంతానికి పేరు తీసుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయిలోనే కాదు జాతీయ స్థాయిలోనూ అగ్రనేతలతో పరిచయాలే కాదు పలుకుబడి సైతం పెంచుకుని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయనే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేత తుమ్మేటి సమ్మిరెడ్డి. పార్టీ కార్యకలాపాల నిర్వహణలో మేటిగా పేరు సంపాదించి.. పలు ఉన్నత పదవులు అలంకరించి వాటికి వన్నె తెచ్చారు. గుండెపోటుతో సమ్మిరెడ్డి మరణించగా, ఆయన వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న తనయుడు ప్రవీణ్‌రెడ్డి.. అధిష్ఠానం ఆదేశిస్తే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తానని పేర్కొంటున్నారు. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన తుమ్మేటి సమ్మిరెడ్డి..తొలుత అడవీబాటలో నడిచారు. పీపుల్స్ వార్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొని.. అనంతరం వనం వీడి జనంలోకి వచ్చారు. స్వగ్రామం నుంచి జమ్మికుంట పట్టణానికి వచ్చి ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ కార్యకలాపాల్లో క్రియాశీలకలంగా పని చేశారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నుంచి పలు పదవులు ఆయనను వరించి వచ్చాయి. ఖాదీ బోర్డు వైస్ చైర్మన్‌గా, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, మార్కెట్ కమిటీ చైర్మన్ల రాష్ట్రస్థాయి కన్వీనర్‌గానూ ఆయన సేవలందించారు. అవినీతిపరుల అంతు చూడటమే లక్ష్యంగా తుమ్మేటి సమ్మిరెడ్డి కార్యాచరణ గావించి మరి ముందుకెళ్లారు. ప్రజాసేవలో నిఖార్సుగా ఉండేందుకు కర్తవ్యదీక్షతో ముందుకు సాగారు. మారుమూల గ్రామంలోని గల్లీ నుంచి మొదలై ఢిల్లీ వరకు సాగిన ఆయన రాజకీయ ప్రస్థానం అసమాన్యమైనదని చెప్పొచ్చు. రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులే కాకుండా దేశ ప్రథమ పౌరుడు అయిన రాష్ట్రపతిని సైతం తుమ్మేటి సమ్మిరెడ్డి కలవడం విశేషమే.

## నాన్న ఆశయసాధనలో ముందుంటా: ప్రవీణ్‌రెడ్డి



తన తండ్రి సమ్మిరెడ్డి ఆశయాల సాధనకు కృషి చేస్తానని తనయుడు తుమ్మేటి ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం తన తండ్రి సమ్మిరెడ్డికి సంబంధిచిన వ్యాపార బాధ్యతలు చూసుకుంటున్నానని, అధిష్ఠానం ఆదేశిస్తే.. ప్రజల ఆశీస్సులతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేందుకు ఆసక్తి ఉందని ప్రవీణ్‌రెడ్డి వెల్లడించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, శ్రేణులు అందరినీ కలుపుకుని ప్రజాశ్రేయస్సు కోసం తన వంతు బాధ్యతలు నిర్వర్తిస్తానని, ప్రజలతో కలిసి నడుస్తానని ప్రవీణ్ పేర్కొన్నారు. ప్రయోజకుడు, విద్యావంతుడు అయిన ప్రవీణ్‌రెడ్డి తండ్రిబాటలో ముందుకు సాగాలని, ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా పని చేయాలని పలువురు కాంగ్రెస్‌వాదులు, తుమ్మేటి సమ్మిరెడ్డి అనుచరులు ఆకాంక్షిస్తున్నారు.










# పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**కోదాడ,సెప్టెంబర్ 2(నినాదం):** విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాక్షించారు.మంగళవారం కోదాడ మండలం కొమరబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పదవ తరగతి లో జరుగు తున్న ఫిజిక్స్ సబ్జెక్టు నోట్ బుక్ లను పరిశీలించారు. పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని సూచించారు. భవిష్యత్ లో ఏమి అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకొని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకి తెలియజేసి ప్రోత్సా హించారు. తదుపరి కోదాడ బాలుర ఉన్నత పాఠశాల లో జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలను సందర్శించి చదువు తో పాటు ఆటలపై శ్రద్ధ పెట్టాలని విద్యార్థులను ప్రోత్సాహించారు. అనంతరం...కోదాడ పట్టణం లో వంద పడకల హాస్పిటల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు వేగవంతంగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వాజీద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి,ఎం ఈ ఓ సలీం షరీఫ్, హాస్పిటల్ సూపరిటీడెంట్ ప్రవీణ్, ప్రధాన ఉపాధ్యాయులు గోవింద్, మార్కండేయ, ఉపాధ్యాయులు శేషగిరి రావు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ సెప్టెంబర్ (2 నినాదం) :** జడ్చర్ల–కోదాడ హైవె విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి రోడ్డు విస్తరణ కోసం చేసిన గుర్తు లను (మార్క్) పరిశీలించిన ఎమ్మెల్యే పలువురు భవన యజమానులను నష్టపరిహారం సొమ్ము అందిందా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నష్ట పరిహారం సొమ్ము దక్కిన యజమానులు తమ నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనము కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ ఫౌంటైన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 33 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో 6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ డి ఈ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ ఠాకూర్ రామక్రిష్ణ, సర్వేయర్ ఖదిర్, తదితరులు పాల్గొన్నారు.




NINADAM CINEMA

# పవన్‌కు నటి రాశీఖన్నా విషెస్

**ఉస్తాద్ మూవీ స్టిల్‌తో అభినందనలు**



ఓ వైపు యాక్టర్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపా దించుకుని.. మరోవైపు జనసేన పార్టీ చీఫ్‌గా, ఏపీ డిప్యూటీ– సీఎంగా సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణం కొనసాగిస్తున్నారు పవన్ కల్యాణ్. మంగళవారం పుట్టినరోజు జరుపుకుంటున్న పవన్ కల్యాణ్‌కు అభిమానులు, ఫాలోవర్లు, కోస్టార్లు పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. హరీష్ శంకర్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ కల్యాణ్‌తో తొలిసారి పని చేసే అవకాశం కొట్టేసిన రాశీఖన్నా తన కోస్టార్‌కు బర్త్ డే విషెస్ తెలియజేసింది.ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ సందర్భంగా లొకేషన్‌లో డైరెక్టర్ హరీష్ శంకర్, పవన్ కల్యాణ్‌తో సీన్ గురించి డిస్కషన్ చేస్తున్న స్టిల్‌ను షేర్ చేసింది. పవన్ కల్యాణ్ సార్ మీ బలం, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో మీ ప్రయాణం మిలియన్ల మందికి స్ఫూర్తిని అందిస్తూనే ఉంది. ఈ ఏడాది మీరు మరింత ఆయురారోగ్యాలతో ఉండాలని.. మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నానని క్యాప్షన్ పెట్టింది రాశీఖన్నా. ఇప్పుడీ స్టిల్ సినిమాపై క్యూరియాసిటీ– పెంచుతూనే.. మరోవైపు నెటిజన్ల అ–టె–న్షన్‌ను తనవైపునకు తిప్పుకుంటోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నాకీలక పాత్రలో నటిస్తోంది. ఇప్పటికే చాలా క్రితం రిలీజ్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ–. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ ÷–టస్టైల్ ఆఫ్ మ్యానరిజంతో సాగుతున్న డైలాగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. గబ్బర్ సింగ్ కాంబోలో రాబోయే సినిమా ఎలా ఉండబోతుందో మరోసారి గ్లింప్స్‌తో హింట్ ఇచ్చేశాడు హరీష్ శంకర్.

# మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి


**నటి కృతి సనన్ వెల్లడి**



హీరోయిన్ కృతి సనన్ మరో ఘనత సాధించారు. 'ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నన్ని సౌకర్యాలు హీరోయిన్‌లకు ఉండవని ఆమె తెలిపారు. సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్దకార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం –టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలని కృతిసనన్ అభిప్రాయపడ్డారు. ఇక తన తల్లి గురించి కృతి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆమె ఎంతో కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చినట్లు– తెలిపారు. మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు ఆమె ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చిందఅని తెలిపారు. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాలని కృతి అన్నారు.

# గంజాయి స్మగ్లింగ్ ఆధారంగా ఘాటి


**పుష్పతో పోలుస్తూ నెట్టింట కామెంట్స్**




బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్ఐలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని పోస్టులు వెలువెడుతు న్నాయి.ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి శీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగు బాటు చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు. 'పుష్ప'లోనూ ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో అల్లు అర్జున్ కనిపించిన విషయం తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో అనుష్క ఈ క్రాస్ ఓవర్‌పై స్పందించారు. ఇది చాలా మంచి ఐడియా అని.. అదే జరిగితే ఆడియన్స్‌కు థ్రిల్ ఖాయ మన్నారు. క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటించడంపై అనుష్క స్పందిం చారు. వేదం సినిమాలో సరోజ పాత్ర ఇప్పుడు 'ఘాటి'లో శీలావతి.. రెం డింటినీ నేను ఎప్పటికీ మర్చిపోలేను. క్రిష్ నన్ను నమ్మి ఇలాంటి అవకా శం ఇవ్వడం గౌరవంగా ఉంది. 2023లో నాకు 'ఘాటి' గురించి చెప్పా రు. ఆసక్తిగా అనిపించింది. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో ఇదీ ఒకటవుతుందని తెలిపారు. 'పుష్ప', 'ఘాటి'లపై దర్శకుడు క్రిష్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నేను ఏ సినిమా తీసినా సొసైటీ–పై నిబద్ధతతోనే తీస్తాను. 'పుష్ప' సినిమా ఒక వ్యక్తి స్వాగ్‌ను చూపుతూ తీసిన చిత్రం. అల్లు అర్జున్ అందులో అద్భుతంగా నటించారు. సుకు మార్ దాన్ని గొప్పగా చిత్రీకరించారు. వైల్డ్‌ఫైర్ అనే దాన్ని ప్రపంచానికి చూపిం చారు. అది ఒకతరహా.. 'ఘాటి' మరో రకమైన చిత్రం. ప్రస్తుతం సమా జంలో గంజాయి వల్ల ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి. ఈ గంజాయి స్మగ్లింగ్ వెనక చాలా జరుగుతుంది.

# పవన్ బర్త్‌డే సందర్భంగా అభినందనలు

**అన్న చిరుతో సహా సినీ ప్రముఖులు విషెష్**








పవర్‌స్టార్‌గా సినీ రంగంలో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. ఉప ముఖ్యమంత్రిగా ప్రజా సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు పవన్ కల్యాణ్. సామాన్యులే కాదు.. సినీ ప్రముఖులు సైతం పవన్‌కు అభిమానులే. సెప్టెంబర్ 2 ఆయన పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఆయన అప్‌కమింగ్ సినిమా పోస్టర్లు సందడి చేస్తుండగా.. స్టార్స్ ఆయనకు విషెస్ చెబుతున్నారు. 'దీర్ఘాయుష్మాన్ భవ..' అంటూ చిరంజీవి ఓ అరుదైన ఫోటోతో పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చలనచిత్ర రంగంలో అగ్ర నటుడిగా, ప్రజా జీవితంలో జనసేనానిగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న కళ్యాణ్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు. ప్రజా సేవలో నువ్వు చూపుతున్న అంకితభావం చిరస్మరణీయం. ప్రజలందరి ఆశీస్సులతో, అభిమానంతో నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు మార్గదర్శకుడిగా నిలవాలని ఆశీర్వదిస్తున్నాను. దీర్ఘాయుష్మాన్ భవ అని చిరంజీవి తమ్ముడిని ఆశీర్వదించారు. మన పవర్ స్టార్, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ అల్లు అర్జున్ విషెస్ తెలిపారు. నాకు పట్టుదల నేర్పించి.. నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన నా గురువుకు జన్మదిన శుభాకాంక్షలు. హ్యాపీ బర్త్‌డే కల్యాణ్ మామ అంటూ సాయి దుర్గ తేజ్ విషెస్ తెలిపారు. మీరు లక్షల మందికి స్ఫూర్తి. తాను ఒక యోగి, ఒక త్యాగి, నూటికి ఒక్కడు కాదు.. కోటికి ఒక్కడు. అతను అక్కడి అమ్మాయికి ఇక్కడి అబ్బాయి కాదు, ఎక్కడున్నా నేను మీకోసం అంటూ ముందడుగు వేసే వకీల్ సాబ్. తానే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కల్యాణ్. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అని పరుచూరి గోపాలకృష్ణ ప్రకటించారు. చరిత్రలో ఒకే ఒక్కడు. కోట్ల మంది గుండెల్లో ఆశాజ్యోతిగా మారిన మహోన్నత వ్యక్తి పవన్ కల్యాణ్. మీ పుట్టుకే ఒక అద్భుతం. హ్యాపీ బర్త్‌డే మై బాస్. మీరు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా, మహోన్నతంగా ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ బండ్ల గణేశ్ శుభాకాంక్షలు తెలిపారు.

# అనిరుధ్ చేతుల్లోకి ఖైదీ-2 సంగీతం



తమిళ హీరో కార్తీ, తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ ఖైదీ . 2019 లో విడుదలైన ఈ చిత్రం కార్తీ కెరీర్‌లో మంచి విజయాన్ని నమోదు చేసింది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడు రాబోతుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. కూలీ సినిమా విడుదల తర్వాత ఖైదీ 2 ఉండ బోతుందని దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఇప్పటికే ప్రకటిం చాడు. దీంతో త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకి వెళ్ల నుంది. అయితే ఈ సినిమా సంగీత దర్శకుడికి సంబంధించిన ఒక విషయం ప్రస్తుతం హాట్‌టా ప్‌కిగా మారడంతో పాటు– అభిమానులలో అందోళనకి గురిచేస్తుంది. ఇంతకీ ఆ విషయం ఏమిటంటే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. తన తదుపరి సినిమాలన్నింటికీ అనిరుధ్ రవిచందర్‌తోనే కలిసి పనిచేస్తానని సంచలన ప్రకటన చేశాడు. అనిరుధ్ రిటైర్ అయ్యేంతవరకు మరొకరితో పనిచేయబోనని లోకేష్ తెలిపాడు. దీంతో లోకేష్ చేసిన వ్యాఖ్యలు 'ఖైదీ' అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. 'ఖైదీ' మొదటి భాగం బ్లాక్ బస్టర్ హిట్ కావడానికి ముఖ్య కారణం సంగీత దర్శకుడు సామ్ సి.ఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787